సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
మంగళవారం | 18 ఫిబ్రవరి 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 118
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం బ.షష్ఠి తె.4.34, స్వాతి పూర్తి, వర్జ్యం ఉ.11.48 నుంచి 1.34 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.51 నుంచి 9.36 వరకు తిరిగి రా.10.58 నుంచి 11.49 వరకు

## హస్తినలో భూ ప్రకంపనలు

● సోమవారం తెల్లవారుజామున 5.35 గంటలకు ఘటన ● భయంతో వీజదులలో పరుగులు, తీసిన జనం ● ఉత్తర భారత రాష్ట్రాల్లో కూడా భూప్రకంపనల తీవ్రత ● మళ్లీ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందన్న ప్రధాని మోడీ



6లో

దేశ రాజధాని ఢిల్లీలో ఉదయం మరోసారి భూ ప్రకంపనలు సంభవించాయి. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.3గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ తెలిపింది. ఒక్కసారిగా కంపించడంతో ప్రజలకు ఆందోళనకుగురయ్యారు. వివరాల్లోకి వెళ్తే.. దేశ రాజధాని ఢిల్లీలో స్వల్ప భూప్రకంపనలు భయాందోళనకు గురిచేశాయి. సోమవారం తెల్లవారుజామున 5.35 గంటల సమయంలో ఢిల్లీ-ఎన్సిఆర్ ప్రాంతంలో ప్రకంపనలు వచ్చాయి. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.3గా నమోదు అయినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ తెలిపింది. భూప్రకంపనలు రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఒక్కసారి ఇళ్లనుంచి బయటకు పరుగులు తీశారు.

## ఆదాయంలో బీజేపీ 1

● ఏడిఆర్ కీలక నివేదిక వెల్లడి ● 2023-24లో కమలం పార్టీకి రూ.4,340.47 కోట్లు ● కాంగ్రెస్ ఆదాయం రూ.1,225.12 కోట్లు ● ఆర్టీఐ దరఖాస్తుతో బైట పడిన వాస్తవాలు

భారత్లో అత్యధిక ఆదాయాన్ని ఆర్జించిన జాతీయ పార్టీ బీజేపీ నిలిచింది. దేశంలోని జాతీయ పార్టీలు 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన ఆదాయాల వివరాలతో 'అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ ఒక నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం 2023-24లో బీజేపీకి ఏకంగా రూ.4,340.47 కోట్ల ఆదాయం వచ్చింది.

6లో


## లాభాల్లో స్టాక్ మార్కెట్లు



5లో

● ట్రేడింగ్ చివర్లో సూచీలకు కొనుగోళ్ల మద్దతు ● 57 పాయింట్ల లాభంతో ముగిసిన సెన్సెక్స్ ● 30 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

## పశ్చిమాసియాకు జెలెన్స్కీ



● జోరందుకొన్న శాంతిచర్చల సన్నాహాలు ● అమెరికా కీలక అధికారులు సౌదీకి పయనం

వివరాలు-6లో

## గురువారం ఢిల్లీ సీఎం ప్రమాణస్వీకారం?

● విదేశీ పర్యటన ముగించుకుని ప్రధాని భారత్ చేరుకోన్న ప్రధాని ● బుధవారం ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలు సమావేశమై సీఎల్పీ నేతను ఎన్నుకునే అవకాశం



6లో

## మహా కుంభమేళాలో మళ్లీ మంటలు

● 30 రోజుల్లో ఏడోసారి అగ్నిప్రమాదం ● నిమిషాల వ్యవధిలోనే మంటలార్పిన అగ్నిమాపక సిబ్బంది ● అప్పటికే పూర్తిగా కాలి బూడిదైపోయిన అయోధ్య ధామ్లోని లవకుష్ ఆశ్రమం ● భద్రతా సిబ్బంది అవసరమైన వస్తువులు మంటల పాలు



6లో

## బీసీ కుల గణనను ఉపయోగించుకోవాలి

వివరాలు-3లో

సూర్య వెబ్సైట్

సూర్య ఈ - పేపర్

## కొత్త రేషన్ కార్డులు ఇవ్వండి



3లో

● సివిల్ సప్లై అధికారులతో సమీక్ష ● ఎన్నికల లేని జిల్లాల్లో కార్డులు ఇవ్వడం ప్రారంభించండి ● ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత అన్ని జిల్లాల్లో కార్డులు ● ఇతర పథకాలు సైతం అమలు చేయండి ● అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



## జీబిఎస్ వ్యాధిపై ఎలాంటి ఆందోళన వద్దు


● ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది ● రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి

2లో

## దేశాభివృద్ధిలో కీలక పాత్ర టెంపుల్ టూరిజందే


● దేవుడికి సేవచేయడం అన్నింటికన్నా గొప్ప కార్యక్రమం ● దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు ● అభివృద్ధికి ప్రధాన ఆదాయ వనరులని గుర్తించాలి ● మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో దేవాలయాలది ప్రధాన పాత్ర ● ఏపీలోని దేవాలయాల సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నాం ● అంతర్జాతీయ దేవాలయాల సమావేశ ఎక్స్‌లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

టెంపుల్ కనెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో అంత్యోదయ ప్రతిష్టాన్ సహకారంతో 2025 ఫిబ్రవరి 17 నుంచి 19 వరకు తిరుపతిలోని ఆశ కన్వెన్షన్ సెంటర్ నందు అంతర్జాతీయ దేవాలయాల సమావేశ ఎక్స్పో కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మహారాష్ట్ర ముఖ్య మంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ ప్రారంభించారు.



2లో

## అంతా ఇంతే!




మొన్న ఎన్నికలలో మన దెబ్బకి ఆప్-కాంగ్రెస్ ప్రకంపించినట్టున్నాయి సార్

## మన ఆలోచన వేదిక ఆధ్వర్యంలో బీసీ సదస్సులు


● బీసీ కులాలను చైతన్యం చేసేందుకు కంకణం కట్టుకున్న కటకం నర్సింగరావు ● యాదగిరిగుట్టలో రెండు రోజులు మేధో మదనం ● ముఖ్య అతిథిగా బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు ● కులాల వారిగా 20 కులాల వారు హాజరు ● శిక్షణ తరగతులు, సభలు, సమావేశాలు ● భవిష్యత్తులో బీసీ ఉద్యమాన్ని మరింత పటిష్టం చేసేందుకు వ్యూహం ● మన ఆలోచన వేదిక కార్యక్రమాలకు ఆకర్షితులవుతున్న బీసీలు ● రాజ్యాధికారంమే లక్ష్యంగా ముందుకు మన ఆలోచన వేదిక

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న బీసీ ఉద్యమం నేపథ్యంలో మన ఆలోచన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు బీసీలను ఆకర్షితులను చేస్తుంది. ఇప్పటివరకు బీసీలకు జరిగిన అన్యాయంపై వివరిస్తూనే భవిష్యత్తు కార్యాచరణలో అన్ని బీసీ కులాల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్న సదుద్దేశంతో ముందుకు కొనసాగిస్తున్నారు. మన ఆలోచన వేదిక ఆధ్వర్యంలో బిజెపి సీనియర్ నాయకులు కటకం నర్సింగరావు చేస్తున్న ఈ ఆలోచనత్మక పోరాటానికి మన ఆలోచన అనే నామకరణం చేశారు.



6లో

## కుంభమేళాలో మంత్రి లోకేష్ దంపతుల పుణ్యస్నానాలు



2లో

ప్రయాగరాజ్ మహా కుంభమేళాలో రాష్ట్ర విద్య, శాఖ మంత్రి నారా లోకేష్ దంపతులు పుణ్యస్నానాలు చేశారు. త్రివేణి సంగమం షాహి స్నానఘట్టంలో సాంప్రదాయబద్ధంగా స్నానాన్ని ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులు ఇచ్చారు.

## ఉక్రెయిన్‌లో 50 శాతం ఇస్తేనే సాయం

జెలెన్ స్కీకి జలక్ ఇచ్చిన ట్రంప్

ట్రంప్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి తీవ్ర వివాదస్పద నిర్ణయాలతో తరచూ వార్తలల్లో నిలుస్తున్నారు.



6లో

## బండి వ్యాఖ్యలపై సీతక్క ఫైర్

కేంద్రమంత్రి బండిసంజయ్పై మంత్రి సీతక్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీపై బండి వ్యాఖ్యలను తప్పుబట్టారు మంత్రి.



3లో

## మొదలైన ఎండలు

● సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు ఎక్కువగా నమోదు ● వాతావరణ శాఖ తాజాగా అంచనాలు



2లో



# జీబిఎస్ వ్యాధిపై ఎలాంటి ఆందోళన వద్దు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జీబిఎస్ వ్యాధిపట్ల ప్రజలెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర గృాఎహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి పేర్కొన్నారు. ఈ వ్యాధిపై ప్రజల్లో అపోహలు తొలగించాలని వైద్యాధికారులను ఆదేశించారు.ఏలూరు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర మెడిసిన్స్, ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్డియాలజీ, న్యూరాలజీ జనరల్ మెడిసిన్ విభాగాల్లో అత్యవసర మందులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. జీబిఎస్ వ్యాధి గురించి వివిధ జిల్లాల్లో వార్తలు వస్తున్న నేపథ్యంలో దానికి అత్యవసరమైన ఇమ్యూనోగ్లోబ్యులిన్ ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాలన్నారు. జీబిఎస్ రోగులకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందించాలన్నారు. చికిత్స తీసుకోకుండానే చాలావరకు ఈ వ్యాధి తగ్గుతుందన్నారు. జీబిఎస్ వ్యాధి కాళ్లలో ప్రారంభమై పై వరకు వ్యాపిస్తుందన్నారు. పరిశుభ్రత విషయంలో ప్రజలు జాగత్తగా ఉండాలని మంత్రి పార్ధసారధి సూచించారు. తిమ్మిర్లు, నడవలేని స్థితిలో ఉంటే ప్రభుత్వ ఆస్పత్రికి రావాలన్నారు. షుగర్ రోగులకు అవసరమైన ఇన్సులిన్ ఇంజక్షన్, హీమోఫిలియా రోగులకు అవసరమైన ఫ్యాక్టర్ ఇంజక్షన్ కూడా అన్ని ఆసుపత్రుల్లో అందుబాటులో పెట్టుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. గుండె జబ్బులతో ఇబ్బంది పడుతున్న వారికి అవసరమైన టేనెక్ట్ ప్లే ఇంజక్షన్లు విస్తృాఎతంగా స్టాక్ ఉంచుకోవా లన్నారు. మామూలు మార్కెట్లో వీటి ధరలు అందరికీ అందుబాటులో ఉండవని ప్రాణాలు నిలబెట్టే అందుబాటులో ఉంచడానికి అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలన్నారు. జి బి ఎస్ కేసులు ఇతర జిల్లాల్లో నమోదవు తున్నందున దానికి సంబంధించి అవగాహన కూడా కల్పించాలని ఆయన సూచించారు.

## ఏపీలో గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మహాత్మా జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకులాల్లో 2025-26కు ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు మొదలయ్యాయి. మార్చి 15 వరకు అప్లై చేసుకోవచ్చు. బాలురకు 1,340, బాలికలకు 1,340 సీట్లు భర్తీ చేస్తారు. టెన్త్ పాసైన, ఈ ఏడాది పరీక్షలు రాయబోతున్నవారు అర్హులు. 31-8-2025 నాటికి వయసు 17 ఏళ్లకు మించరాదు. కుటుంబ వార్షికాదాయం రూ.లక్షలోపు ఉండాలి. ఏప్రిల్ 20న ప్రవేశ పరీక్ష ఉంటుంది.

## తిరుమల అన్న ప్రసాధం ట్రస్ట్‌కు రూ.11 కోట్ల విరాళం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమ్ల శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు సోమవారం రూ.11 కోట్ల భారీ విరాళం అందింది. ముంబైలోని ప్రసిద్ యునో ఫ్యామిలీ ట్రస్ట్ కు చెందిన తుషార్ కుమార్ ఈ విరాళాన్ని అందించారు. విరాళం డీడీని టీటీడీ అదనపు ఈవో ఛాంబర్ లో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ సందర్భంగా దాతను అదనపు ఈవో అభినందించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కూటమి శ్రేణులు పని చేయాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కూటమి శ్రేణులు కలిసికట్టుగా పని చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు పిలుపునిచ్చారు. శాసనసభ్యులు ధూళిపాల నరేంద్ర గారి నేతృాఎత్వంలో క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుంటూ తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలని కోరారు. సోమవారం పొన్నూరు రూరల్ మండలం దొప్పలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద కూటమి నేతలు, పట్టభద్రులు మరియు ఉపాధ్యాయులతో సమావే సమావేశమయ్యారు. ఈ క్రమంలో మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం కోసం మూడు పార్టీల అభ్యర్థులూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకోవాలని, ఓటర్లను చైతన్యపరచాలన్నారు. ప్రతి నెలా 64 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నామని, 16,347 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామన్నారు. గత ప్రభుత్వం విద్యార్థులకు బకాయిపెట్టిన ఫీజురీయింబర్స్‌మెంట్‌లో రూ.780 కోట్లు చెల్లించామని, ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రతినెలా ఒకటో తేదీనే డబ్బులు చెల్లిస్తున్నామన్నారు. విద్యావంతులైన మహిళలకు వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా ఆదాయ మార్గాల కల్పనకు కూటమి ప్రభుత్వం ఆలోచనలు చేస్తున్నామని, ఇవన్నీ 8 నెలల్లోనే చంద్రబాబు సర్కార్ చేపట్టిందన్నారు. 2024 ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమికి ప్రజలు తీర్పునిచ్చారని, అలాంటి గెలువు కోసం కృాఎషి చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇంకా 10 రోజులు మాత్రమే సమయం ఉందని , శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర గారి సారధ్యంలో మూడు పార్టీల నేతలు నిత్యం సమన్వయంతో ఉండాలన్నారు. నేతలు కూటమి ధర్మాన్ని పాటిస్తూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా విజయం కోసం పని చేయాలన్నారు.

## దేశాభివృద్ధిలో కీలక పాత్ర టెంపుల్ టూరిజందే

- దేవుడికి సేవచేయడం అన్నింటికన్నా గొప్ప కార్యక్రమం
- దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు
- అభివృద్ధికి ప్రధాన ఆదాయ వనరులని గుర్తించాలి
- మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో దేవాలయాలది ప్రధాన పాత్ర
- ఏపీలోని దేవాలయాల సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నాం
- అంతర్జాతీయ దేవాలయాల సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



తిరుపతి, ఫిబ్రవరి17: టెంపుల్ కనెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో అంత్యోదయ ప్రతిష్టాన్ సహకారంతో 2025 ఫిబ్రవరి 17 నుంచి 19 వరకు తిరుపతిలోని ఆశ కన్వెన్షన్ సెంటర్ నందు అంతర్జాతీయ దేవాలయాల సమావేశ ఎక్స్పో కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మహారాష్ట్ర ముఖ్య మంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. అభివృాఎద్ధికి ప్రధాన ఆదాయ వనరులని అన్నారు. ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతికి వచ్చిన అందరికీ స్వాగతం. ఈ ఎక్స్పోలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. కుంభమేళాలో 55 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు చేశారు. దేశాభివృాఎద్ధిలో టెంపుల్ టూరిజం కీలక పాత్ర పోషిస్తోంది. ఇవాళ ప్రతి ఇంట్లో ఒక ఏఐ నిపుణుడు తయారవుతు న్నాడు. టెక్నాలజీ వినియోగంతో మనం మరింత ముందుకెళ్లాలి. ఆధ్యాత్మికవైపు అందరూ అడుగులు వేస్తున్నారు. ఎందరో భక్తులు రూ.కోట్ల విరాళాలు ఇస్తున్నారు. ఆ విరాళాలను పేదల శ్రేయస్సు కోసం ఖర్చు చేస్తున్నాం. కుటుంబ వ్యవస్థ మన దేశానికి అతిపెద్ద బలం. మన సంస్కృాఎతి, వారసత్వ పరిరక్షణలో దేవాలయాలది ప్రధాన పాత్ర దేవుడికి సేవచేయడం అన్నింటికంటే ఎంతో గొప్పది. తిరుమల బాలాజీ అంటే కోట్లాది మంది భక్తుల విశ్వా సం. నమ్మకం. ఏపీ లోని దేవాలయాలకు వచ్చే భక్తులకు అన్ని వసతు లు కల్పి స్తాం. తిరుమల లో 75 శాతం పచ్చ దనం ఉండేలా చూస్తున్నాం. ఏపీలోని దేవాలయాల సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నాం. దేవాలయాల్లో గ్రీన్ ఎనర్జీ వినియోగిస్తాం. దేవుడికి సేవచేయడం అన్నింటికన్నా గొప్ప కార్యక్రమం ఏపీలోని దేవాలయాల్లో అన్నదానం కార్యక్రమాన్ని ఎన్టీఆర్ ప్రారంభించారు నిత్యం లక్షలాది మంది భక్తులు అన్నప్రసాదం తీసుకొంటున్నారు. ప్రపంచ ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని మనం కోరుకుంటాం. దేశ విదేశాల్లో బాలాజీ ఆలయాలు పెరుగుతున్నాయి. దేశానికి సరైన సమయంలో సరైన నేత ప్రధానిగా ఉన్నారు. టెక్నాలజీ అందిపుచ్చుకోవడంలో మనం ముందున్నాం. దేశంలో యువత ఎక్కువగా ఉండటం మనకు మరో అదృాఎష్టం. 2047 నాటికి మనం నం. 1 లేదా 2కు చేరుకోవాలి. పిఎం విధానంలో దేశంలో మౌలికవసతులు మరింత పెరగాలి. అన్నారు. ఏపీలోని దేవాలయాల్లో మౌలిక వసతులు పెంచాం. ఏడు నెలల్లోపే దేవాలయాలకు రూ.134 కోట్లు ఖర్చు చేశాం. అర్చకులకు జీతాలు ఇస్తున్నాం. వేద పాఠశాలలకు నిధులు కేటాయిస్తున్నాం. పెద్ద దేవాలయాలకు కమిటీలు వేసి వాటి ద్వారా నిర్వహిస్తున్నాం. మన దేవాలయాల చరిత్ర ఎంతో పురాతనమైనదని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. దక్షిణ భారత్లో లోని ఆలయాలు చూసి విదేశీయులు ఆశ్చర్యపోతున్నారు. వేల ఏళ్ల క్రితం ఇలాంటి ఆలయాలు ఎలా కట్టారని అడుగుతారు. దేవాలయాల ప్రాంగణాల్లో ఆనాడు విద్యార్థులకు బోధన జరిగేది.

## కుంభమేళాలో మంత్రి లోకేష్ దంపతుల పుణ్యస్నానాలు



ప్రయాగరాజ్ (యుపి): ప్రయాగరాజ్ మహా కుంభమేళాలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దంపతులు పుణ్యస్నానాలు చేశారు. త్రివేణి సంగమం షాహి స్నానఘట్టంలో సాంప్రదాయబద్ధంగా స్నానాన్ని ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులు ఇచ్చారు. పితృాఎదేవతలను స్మరించుకుంటూ బ్రాహ్మణులకు వస్త్రదానం చేశారు. పూర్వీకులకు మోక్షమార్గాన్ని ప్రసాదించాలంటూ గంగాదేవిని ప్రార్థించారు. కుంభమేళా ప్రాంగణంలో ప్రతిధ్వనించే కీర్తనలు, నదీ సంగమం వద్ద పవిత్ర పూజల మధ్య ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో లోకేష్ దంపతులు మమేకమయ్యారు. మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు.. ఇది భారతదేశ సాంస్కృాఎతిక, ఆధ్యాత్మిక వారసత్వం. నమ్మకం, ఆచారాలు, ఆధ్యాత్మిక జ్ఞానంతో ముడిపడి ఉన్న శక్తిమంతమైన వేడుక. మానవత్వం, ఆధ్యాత్మికత మధ్య సంబంధాన్ని, లోతుగా నాటుకుపోయిన భారతజాతి విలువలను ప్రతిబింబిస్తుంది. పవిత్ర నదుల్లో ఆచరించే స్నానం, దానం, హృాఎదయ పూర్వకమైన భక్తి మోక్ష మార్గాన్ని చూపిస్తాయని కోట్లాదిమంది నమ్మకం. కుంభమేళాలో స్నానాలు, పూజాధికాల అనంతరం లోకేష్ దంపతులు కాశీ విశ్వేశ్వరుని ఆలయాన్ని సందర్శించేందుకు వారణాసి బయలుదేరి వెళ్లారు.



## ప్రతిష్ఠాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డు గెలుచుకున్న ఏపీ సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్

- ఢిల్లీ లో స్కోచ్ గోల్డ్ అవార్డు అందుకున్న సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ బ్రిగేడియర్ వి. వెంకట్ రెడ్డి
- మొట్టమొదటి సారిగా అవార్డు
- ఏపీ సైనిక్ వెల్ఫేర్ అధికారులను అభినందించిన కేంద్రీయ సైనిక్ బోర్డ్, రాష్ట్ర హోమ్ మంత్రి




విజయవాడ/అమరావతి, ఫిబ్రవరి 17: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ ప్రతిష్ఠాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డు ను గెలుచుకుంది. ఇండియా లో ఏ రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కు దక్కని గౌరవం మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ స్వంతం చేసుకుంది. స్కోచ్ అవార్డు కమిటీ ఆహ్వానం మేరకు ఏపీ సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి శనివారం నాడు న్యూ ఢిల్లీ ఇండియా హాబిటేట్ సెంటర్ లో స్కోచ్ అవార్డు కమిటీ చైర్మన్ సమీర్ కొచ్చర్ ద్వారా ప్రతిష్ఠాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డును అందుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖలో మాజీ సైనికులు, యుద్ధ వీరుల వీర మాతలు, వీర నారీలు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం, ఉపాధి, పునరావాసం , ఈ-గవర్నెన్స్, పబ్లిక్ గ్రీవెన్స్ ను త్వరిత గతిన పరిష్కరించడం, ఇన్నోవేటివ్ ఇనీషియేటివ్స్ తదితర అంశాల్లో స్కోచ్ గోల్డ్ అవార్డు జ్యూరీ కమిటీ అవార్డు కోసం పోటీ పడిన అన్ని రాష్ట్రాల సైనిక సంక్షేమ శాఖ ల పనితీరును సునిశిత పరిశీలన చేసి ప్రతిష్ఠాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డును మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ కు అందించారు. స్కోచ్ గోల్డ్ అవార్డు ను గెలుచుకున్న ఏపీ సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి, అధికారులను రాష్ట్ర హోమ్ మరియు సైనిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత , కేంద్ర ప్రభుత్వ మాజీ సైనికుల సంక్షేమ శాఖ కార్యదర్శి డా. నితెన్ చంద్ర , కేంద్రీయ సైనిక్ బోర్డ్ సెక్రటరీ బ్రిగేడియర్ డి ఎస్ బసేరా, రాష్ట్ర హోమ్ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజీత్ అభినందించారు. అలాగే, సోమవారం నాడు విజయవాడ మొగల్రాజపురం లో ఉన్న రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది తో కలిసి స్కోచ్ గోల్డ్ అవార్డు గెలువు ఆనందాన్ని డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి పంచుకుంటూ ప్రతిష్ఠాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డు ను గెలుచుకోవడం మన రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ కు ఎంతో గర్వకారణం అని , దేశ రక్షణ సేవ చేసిన మాజీ సైనికులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం , ఉపాధి, పునరావాసం కోసం ప్రత్యేకంగా ఆంధ్ర ప్రదేశ్ మాజీ సైనికుల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి కార్పస్ ఫండ్ గా రూ 10 కోట్లు ప్రకటించిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్, హెచ్ ఆర్ డీ మినిస్టర్ శ్రీ నారా లోకేష్, హోమ్ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత , హోమ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజీత్ ఎంతో కృాఎషి చేస్తున్నారని వారికి సైనిక సంక్షేమ శాఖ , మాజీ సైనికుల తరఫున డైరెక్టర్ బ్రిగేడియర్ వి. వెంకట్ రెడ్డి కృాఎతజ్ఞతలను తెలిపారు. అలాగే అవార్డు కోసం కృాఎషి చేసిన అధికారులను, సిబ్బందిని డైరెక్టర్ అభినందించారు. అదేవిధంగా , అధికారులు , సిబ్బంది డైరెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి, కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టరేట్ కార్యాలయ సహాయ సంచాలకులు కెప్టెన్ డా. సత్యప్రసాద్, అధికారులు బాలాజీ, భక్తవత్సల రెడ్డి, అనంతపురం ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ అధికారి మరియు డిప్యూటీ డైరెక్టర్ పి. తిమ్మప్ప, అధికారులు శిఖామణి, భాను ప్రకాష్ , సిబ్బంది పాల్గొన్నారు.

# పంట కాలువల ప్రైవేటీకరణకు కసరత్తు

- పిఎంజికి అధ్యయన బాధ్యత
- కాలువల గేట్ల వద్దే మీటర్లు
- ఎకరాల వారీగా లెక్కలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పంట కాలువలను ప్రైవేటీకరించే కసరత్తు జోరుగా సాగుతోంది. ఇటీవల జరిగిన సమీక్షా సమావేశంలో పంట కాలువల నిర్వహణను ప్రైవేటుకు అప్పగించే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ఆయన ఆదేశాలు జారీ చేసిన 24 గంటల్లోనే అధికార యంత్రాంగం దీనిపై కసరత్తు చేస్తోంది. మరోవైపు దీనిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి, అమలుకు సంబంధించిన వ్యూహాన్ని రూపొందించే బాధ్యతను అంతర్జాతీయంగా ప్రఖ్యాతి పొందిన క్లీన్‌వెల్డ్ పీట్ మార్విక్ గోర్డెలర్ (కెపిఎంజి) ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు అప్పగించినట్లు తెలిసింది. ప్రపంచంలోనే నాలుగు అతిపెద్ద ఆడిట్ సంస్థల్లో ఒకటిగా గుర్తింపు పొందిన ఈ సంస్థ అకౌంటింగ్ సేవలు అందించడంతోపాటు, తన ఖాతాదారులకు వివిధ అంశాలపై సర్వేలు నిర్వహించడం, ఇతర వృాఎత్తిపరమైన సలహాలు ఇవ్వడం వంటి సేవలను అందిస్తుంది. తాడేపల్లిలోని విజయవాడ క్లబ్ సమీపంలో ఈ సంస్థ ఇప్పటికే కార్యాలయాన్ని ఏర్పాటుచేసుకుంది.

**ప్రైవేటీకరణ ఇలా :** రాష్ట్రంలోని ఇరిగేషన్ కాలువలను, వాటి స్లూయిస్‌ల ఆధారంగా ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించాలని అధికారులు ప్రతిపాదించినట్లు తెలిసింది. ఉదాహరణకు కృాఎష్ణా పశ్చిమ డెల్టా పరిధిలో రికార్డుల ప్రకారం 4.99 లక్షల ఎకరాల సాగుంది. ప్రస్తుతం కొంత తగ్గింది. దీనిలో గుంటూరు, ప్రకాశం జిల్లాలకు నీరందించే కొమ్మమూరు కెనాల్ 91 కిలోమీటర్లు ఉంది. దీని కింద 1.91 లక్షల ఎకరాలు సాగవుతోంది. వీటిల్లో పంట కాలువల్లో పూడికతీత, గుర్రపుడెక్క తొలగింపు, గేట్ల నిర్వహణ, సిబ్బంది జీతాల ఖర్చును పరిగణనలోకి తీసుకుని ఎన్నికోట్లు ఖర్చవుతుందో లెక్కిస్తారు. అంటే ఈ కాలువ పరిధిలోని కాకుమాను మండలంలో 30,822 ఎకరాల పరిధిలో పంట కాలువల నిర్వహణకు రూ.6 కోట్లు ఖర్చవుతుందని లెక్కగడితే ఎకరాకు సుమారుగా రూ.1,946 లెక్క తేలుతుంది. మండల పరిధిలో ఉన్న పంట కాలువల వారీగా విడగొట్టి ఏ కాలువ కింద ఎన్ని ఎకరాలుంటే అన్ని రూ.1946 వసూలు చేస్తారు. నీటివినియోగ లెక్కలు తీసేందుకు కాలువల గేట్ల వద్దే వాటర్‌గేజ్‌లు(నీటిమీటర్లు) ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం.

**లస్కర్ల ద్వారా వసూళ్లు :** ప్రైవేటు ఏజెన్సీలకే నేరుగా వసూళ్ల బాధ్యతలు అప్పగించకుండా తొలిదశలో లస్కర్ల ద్వారా ఆ పని చేయించాలని అధికారులు ప్రతిపాదించినట్లు తెలిసింది. లస్కర్ల వ్యవస్థ ప్రస్తుతం నామమాత్రంగా మారడంతో అవుట్‌సోర్సింగ్ ద్వారా కొత్త వారిని నియమించుకోవాలని అధికారులు ప్రతిపాదించారు. 1996లో విడుదల చేసిన జిఓ నెంబరు 29 ప్రకారం రాష్ట్రంలో కాలువల నిర్వహణ కోసం 7,224 మంది లస్కర్ల అవసరం ఉంది. 2024 జూన్ నాటికి వీరిలో 1,517 మంది మాత్రమే విధుల్లో ఉన్నారు. మిగిలిన వారిని అవుట్‌సోర్సింగ్ పద్దతిలో నియమించుకోవాల ని అధికారులు ప్రతిపాదించారు. వీరి వేతనలకు ఏడాదికి రూ.139 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. నిర్వహణా ఖర్చులు వసూలు మిగతా 7లో చేయడంతో పాటు నీరు దుర్వినియోగం కాకుండా నిర్దేశిత కెపాసి టీని విడుదల చేయడం, అవసరం లేనప్పుడు నీటి విడుదలను తగ్గించడం వంటి పనులు చేయించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిసింది.

**కెపిఎంజి నివేదిక తరువాతే :** అధికారుల ప్రతిపాదనలు ఎలా ఉన్నప్పటికీ కెపిఎంజి నుండి అధ్యయన నివేదిక అందిన తరువాతే వివిధ అంశాలకు సంబంధించి తుది నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకోనుంది. పంట కాలువలను ప్రైవేటుకు అప్పగించే విధివిధానాలతో పాటు, ఆ సంస్థలకు ఏ పద్దతిలో చెల్లింపులు చేయాలి? నిర్వహణా ఖర్చు మొత్తాన్ని రైతుల నుండి వసూలు చేయాలా? కొంత ప్రభుత్వం భరించాలా? అనే అంశాలపై కెపిఎంజి నివేదిక అందిన తరువాతే నిర్ణయం తీసుకోనున్నారు.

## గుంటూరు జిల్లా రోడ్డు ప్రమాద ఘటనపై మంత్రి కందుల దిగ్భ్రాంతి




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వ్యవసాయ కూలీ పనులకు వెళ్తూ దురదృాఎష్టవశాత్తు గుంటూరు జిల్లా నారాకోడూరు-బుడంపాడు గ్రామాల మధ్య రోడ్డు ప్రమాదంలో ముగ్గురు కూలీలు దుర్మరణం చెందిన ఘటన కలచి వేసిందని జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కందుల దుర్గేష్ విచారం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం ప్రమాద వార్త తెలిసిన వెంటనే జిల్లా అధికారులతో మంత్రి దుర్గేష్ ఫోన్లో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. అనంతరం జీజీహెచ్ లో క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. పొట్టకూటి కోసం కూలీ పనులకు వెళుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, మృాఎతుల కుటుంబాలను ప్రభుత్వం తరవున ఆదుకుంటామన్నారు. ఈ సందర్భంగా మృాఎతి చెందిన వ్యవసాయ కూలీల కుటుంబాలకు మంత్రి దుర్గేష్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రాజకీయాల్లోకి రాకుండా సేవ చేస్తా కేశినేని క్లారిటీ!



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బీజేపీలో చేరబోతున్నారని అందుకే అనుచరులతో సమావేశాలు నిర్వహిస్తున్నారని జరుగుతున్న ప్రచారంపై మాజీ ఎంపీ కేశినేని నాని క్లారిటీ ఇచ్చారు. రాజకీయాల నుంచి వైదొలుగుతున్నానని గతంలో చేసిన ప్రకటనలో ఇప్పటికీ మార్పు లేదని.. దానికే కట్టుబడి ఉన్నానని ప్రకటించారు. అదే సమయంలో ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాలే అవసరం లేదని తాను నమ్ము తానన్నారు. విజయవాడ పార్లమెంటరీ నియోజక వర్గంలోని ప్రజలకు తాను అందుబాటులో ఉంటా నని.. వారి కోసం తన ప్రజా సేవ కొనసాగుతుందన్నారు. కుల, మత , రాజకీయాలకు భిన్నంగా విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు తన సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. దీనికి రాజకీయంతో.. రాజకీయ పార్టీలతో సంబంధం ఉండదన్నారు. ప్రస్తుతం మీడియాలో జరుగుతున్న ప్రచారం అంతా బేస్ లెస్ అని వాటిని నమ్మవద్దని కోరారు. తనకు సాధ్యమైనంతగా విజయవాడ అభివృాఎద్ధికి ప్రయత్నం చేయడమే తన భవిష్యత్ కార్యాచరణ అని స్పష్టం చేశారు. ఈ ప్రయాణంలో సహకరిస్తున్న అందరికీ కృాఎతజ్ఞతలు చెప్పారు. తన కమిటీ మెంట్ ను ఇలాగే కొనసాగిస్తానని తెలిపారు. కేశినేని నాని ఇప్పటికైతే ఏ రాజకీయ పార్టీలోనూ చేరడం లేదని చెప్పారు.

## టీటీడీలో ఇద్దరికి లుకౌట్ నోటీసులు?



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల లడ్డూ కేసులో కీలక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. సిట్ అధికారుల విచారణలో విస్తు పోయే విషయాలు బయట పడుతున్నాయి. ఈ వ్యవహారంలో ఇప్పటికే నలుగురిని అరెస్ట్ చేసిన సిట్ అధికారులు.. కీలక స్థానాల్లో నిలిచిన ఇద్దరు మాజీ లపైన ఫోకస్ చేసారు. వీరికి నోటీసు లు ఇచ్చి విచారణకు పిలవాలని నిర్ణయించారు. అదే సమయంలో ఈ ఇద్దరు మాజీ ప్రముఖుల పైన లుకౌట్ నోటీసుల జారీకి రంగం సిద్ధం అయినట్లు తెలుస్తోంది. లడ్డూ కేసులో ఈ ఇద్దరి విచారణ మొత్తం వ్యవహారంలో కీలకంగా మారనుంది. ఇద్దరి పాత్రపై అనుమానాలు తిరుమలలో శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ పైన సిట్ విచారణ కీలక దశకు చేరుకుంది. ఈ కేసును విచారిస్తున్న సిట్ అధికారులకు ముఖ్యమైన ఆధారాలు అందినట్లు సమాచారం. ఈ వ్యవహారం లో గతంలో టీటీడీలో కీలక స్థానంలో పని చేసిన ఒక ముఖ్య అధికారి.. అదే విధంగా ఒక పాలక మండలి సభ్యుడు సూత్రధారులుగా భావిస్తున్నారు. గతంలో టీటీడీలో కీలకంగా వ్యవహరించిన ఈ ఇద్దరి పైన లుకౌట్ నోటీసులు జారీకి రంగం సిద్ధం అయినట్లు సమాచారం. వైసీపీ హయాంలో టీటీడీలో పనిచేసిన ఆ ముఖ్య అధికారి పాత్ర పైన సిట్ ఆరా తీసినట్లు తెలుస్తోంది. లుకౌట్ నోటీసులు అదే విధంగా పాలకమండలిలో కీలకంగా పని చేసిన వ్యక్తి పాత్ర పైన విచారణ లో కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. కల్తీ నెయ్యి సరఫరా ఒప్పందాల్లో ఇప్పటికే సిట్ అధికారులు వీరిద్దరి పాత్రను ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారని చెబుతున్నారు. ఈ కేసులో ఆ ఇద్దరు తప్పిం చుకునే వీలులేకుండా ముందు జాగ్రత్తగా లుకౌట్ నోటీసులు జారీ చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

## అప్పుడే ఎండలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వేసవి తీవ్రత అప్పుడే కనిపిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో ఎండ తీవ్రత పెరిగింది. పొడి గాలుల ప్రభా వంతో ఎండ తీవ్రత పెరుగుతు న్నట్లు వాతావరణ శాఖ వెల్లడిం చింది. మరో నా నాలుగు రోజుల పాటు ఇదే రకంగా ఎండలు తారెత్తించే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో, పలు జిల్లాలకు అలర్ట్ జారీ చేసింది. దేశంలోనే అత్యధికంగా తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అదే సమయంలో ఉదయం వేళ పొగమంచు కొనసాగుతోంది. దీంతో, ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. రికార్డు ఉష్ణోగ్రతలు రాయలసీమలో ఎండ తీవ్రత పెరిగింది. పలు ప్రాంతాల్లో ఎండ తారెత్తించింది. సీమతో పాటుగా కోస్తాలోనూ పలు జిల్లాల్లో ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ తీవ్రతతో వాతా వరణం వేడెక్కింది. పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. దేశంలో అత్యధికంగా కర్నూలులో 38.2 డిగ్రీలు నమోదైంది. కోస్తాలో పలుప్రాంతాల్లో ఉదయంపూట పొగమంచు కురిసింది. శివారు ప్రాంతాలు, ఏజెన్సీలో రాత్రపూట చలి తీవ్రత కొనసాగింది. అల్లూరి సీతారామరాజు జిల్లా కుంతలంలో తొమ్మిది డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ జిల్లాలకు అలర్ట్ మరో నాలుగు రోజుల పాటు సీమతో పాటుగా కోస్తా జిల్లాల్లోనూ ఇదే తరహాలో ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. రానున్న 24 గంటల్లో కోస్తాలో అక్కడక్కడా పొగమంచు కురుస్తుందని, కోస్తా, రాయలసీమలో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు ఎక్కువగా నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది.

## ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రజలను ఆంధ్రుల పేరుతో మభ్యపెడుతుంది ప్రభుత్వం అని మాజీ ఎంపీ బూర నర్సయ్య ఆరోపించారు. సోమవారం బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి పుణ్యమా అంటూ తెలంగాణ రాజకీయాల్లో సబ్జెక్ట్ కంటే సొల్లు రాజకీయాలు ఎక్కువయ్యాయి. మేనిఫెస్టో హామీలను అమలు చేయకుండా ప్రజల దృాఎష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. హైడ్రా, హెచ్ఎండీఏ, ట్రిపుల్ ఆర్, కుల గణన, రాజకీయ గణన వంటి అంశాలతో ప్రజలను మభ్యపెడుతున్నారు. ప్రధాని నరేంద్ర మోదీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కుల అహంకారంతో రేవంత్ రెడ్డి, మోదీ కన్వర్టెడ్ బీసీ అంటూ అసత్య ప్రచారం చేస్తున్నారు. ఇది తీవ్రంగా ఖండించదగిన విషయం అని అన్నారు.మోదీకి రేవంత్ రెడ్డి అడ్డొచ్చినా, రేవంత్ రెడ్డికి మోదీ అడ్డొచ్చినా, నష్టపోయేది రేవంత్ రెడ్డియే. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి హుందాగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, మోదీ ఎప్పుడూ తాను బీసీ అని చెప్పలేదు. ఆయన మోదీ కా పరివార్ అని, దేశమంతా తన కుటుంబమేనని చెబుతారన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తిని ప్రధానమంత్రిగా చేసిన ఘనత బీజేపీదే. కాంగ్రెస్ నాయకుల తీరుతో భవిష్యత్తులో మహాత్మా గాంధీ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ కులాలను ప్రస్తావించే దుర్భాగ్యమైన పరిస్థితి భారతదేశానికి రాకూడదు.ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ మోదీ చదువు, డిగ్రీ గురించి అవహేళనగా మాట్లాడారు. చివరికి తీహార్ జైలుకు వెళ్లారు. ఢిల్లీ ప్రజలు, ఓటర్లు కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవిని ఊడ్చేశారు.



## రాహుల్‌పై బండి సంజయ్ వ్యాఖ్యలు.. సీతక్క ఫైర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్రమంత్రి బండిసంజయ్పై మంత్రి సీతక్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీపై బండి వ్యాఖ్యలను తప్పుబట్టారు మంత్రి. కులగణన అంశాన్ని పక్కదారి పట్టించేందుకు రాహుల్ గాంధీని బీజేపీ నేతలు టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ విజన్ ఉన్న నాయకుడని తెలిపారు. లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యల పట్ల మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు, రిజర్వేషన్లు కల్పించాలన్నదే రాహుల్ గాంధీ అభిమతమని స్పష్టం చేశారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేయాలని రాహుల్ గాంధీ కులగణన కోసం డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా బీసీ కులగణన కోసం పట్టుబడుతున్నారన్నారు. కులగణన అంశాన్ని పక్కదారి పట్టించేందుకు రాహుల్ గాంధీని బీజేపీ నేతలు టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ విజన్ ఉన్న నాయకుడని తెలిపారు. 30 సంవత్సరాలుగా ఎలాంటి మంత్రి పదవుల్లో లేకుండా దేశం కోసం పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. అందుకే గ్రామ స్థాయి నుంచి ప్రధాని వరకు రాహుల్ గాంధీని టార్గెట్ చేస్తూ కించపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. విద్వేష, విధ్వంసమే బీజేపీ విధానమని వ్యాఖ్యలు చేశారు. ప్రేమ, శాంతి, సమానత్వం కోసం రాహుల్ గాంధీ పనిచేస్తున్నారని చెప్పారు. బీజేపీ విద్వేష విధ్వంసాలు కావాలో.. కాంగ్రెస్ శాంతి, సమానత్వం, అభివృద్ధి కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. కుల గణన అంశాన్ని డైవర్ట్ చేయడం కోసమే రాహుల్ మతంపై చర్చ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా దేశం కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం బీజేపీ చేసింది ఏమీ లేదన్నారు. విభజన రాజకీయాలతో పదవులు పొందటం బీజేపీ నేతల నైజమని వ్యాఖ్యలు చేశారు. రాహుల్ పదవుల కోసం పాకులాడే మనిషి కాదన్నారు. త్యాగాల వారసత్వంతో సమాజ అభివృద్ధి కోసం, సమసమాజ లక్ష్యం కోసం రాహుల్ పోరాటం చేస్తున్నారని వెల్లడించారు.

# కొత్త రేషన్ కార్డులు ఇవ్వండి

- సివిల్ సప్లై అధికారులతో సమీక్ష
- ఎన్నికల లేని జిల్లాలో కార్డులు ఇవ్వడం ప్రారంభించండి
- ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత అన్ని జిల్లాల్లో కార్డులు
- ఇతర పథకాలు సైతం అమలు చేయండి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అర్హులందరికీ రేషన్కార్డులు ఇవ్వాల్సిందే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొత్త కార్డులకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో వెంటనే కార్డులు జారీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణలో నూతన రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. అర్హులందరికీ రేషన్కార్డులు ఇవ్వాల్సిందే అని సీఎం స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో వెంటనే కార్డులు జారీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి సివిల్స్ సప్లైస్ శాఖపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సివిల్ సప్లైస్కు సంబంధించిన ఉన్నతాధికారులతో పాటు ఆ శాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో కీలకమైన ఆదేశాలు జారీ చేశారు సీఎం. వెంటనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అందుకు అవసరమైన ఏర్పాట్లను వెంటనే చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో త్వరితగతిన ఈ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. అందులో ప్రధానంగా ఉమ్మడి ఏడు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్నగర్ జిల్లాలో ఎన్నికల కోడ్ లేదు. ఈ మూడు జిల్లాల్లో వెంటనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశించారు. దీంతో అందుకు సంబంధించిన ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమై ఉన్నారు. గత జనవరి 26నే ప్రతిష్టాత్మకమైన నాలుగు పథకాలను ప్రారంభించింది సర్కార్. అందులో రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిర ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు శ్రీకారం చుట్టింది. అందుకోసం గ్రామాల వారీగా ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసి రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు తీసుకున్నారు. జాబితాలను సిద్ధం చేయగా.. ఈలోపే జనవరి 29 ఎన్నికల షెడ్యూల్ వచ్చింది. రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు షెడ్యూల్ వచ్చింది. దీంతో రాష్ట్రంలోని ఏడు ఉమ్మడి జిల్లాలకు ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఈ క్రమంలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియకు బ్రేక్ పడినట్లైంది. అయితే కోడ్ లేని మూడు జిల్లాలో రేషన్ కార్డులను జారీ చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేసింది. దీంతో రేషన్ కార్డులు



ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే గ్రామాల వారీగా జాబితాలు సిద్ధం అయ్యాయి. ఇది నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వం పెద్దలు చెబుతున్నారు. ఎన్నికల కోడ్తో రేషన్ కార్డుల జారీ నిలిచిపోవడంతో ప్రజలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేసుకుంటున్న పరిస్థితి. దీనిపై కూడా ఈరోజు సమీక్షలో మాట్లాడిన సీఎం ప్రజలు మళ్లీ దరఖాస్తులు చేసుకోకుండా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మొత్తానికి కోడ్ అమలులోనే మూడు జిల్లాలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలుకానుంది.

## బీసీ కుల గణనను ఉపయోగించుకోవాలి



కులగణన వివరాల నమోదుకు తెలంగాణ ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చింది. కుల సర్వే లో పాల్గొనని వారు సమాచారం ఇవ్వని వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తెలంగాణ జనాభా లెక్కల్లో భాగస్వామ్యం కావాలి. మా నాయకుడు రాహుల్ గాంధీ గారు చెప్పినట్టు ఎవరెంతో వారికంత న్యాయం జరగాలి. కామారెడ్డి డిక్లరేషన్ అమలు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. 42 శాతం రిజర్వేషన్లకు రాజకీయ విద్య ఉద్యోగ అవకాశాల్లో చట్ట బద్ధత చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. కులగణనలో పాల్గొనని వారు ఈనెల 28 వరకు నమోదు చేసుకోవచ్చు.దీని కోసం టోల్ ఫ్రీ నం. 040-211 11111ను ఏర్పాటు చేయడం జరిగింది. తాము కుల సర్వేలో పాల్గొనలేదని ఫోన్ చేసిన వారి ఇంటికి వెళ్లి ఎన్యుమరేటర్లు వెళ్లి వివరాలు నమోదు చేయనున్నారు. ఎంపీడీవో కార్యాలయం, వార్డు ఆఫీసులకు వెళ్లి కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చు. ఆన్లైన్ లో నమోదు చేసుకునే వారు ద్వారా తమ సమాచారాన్ని ఇవ్వవచ్చు.కులగణన సర్వేలో 3,56,323 కుటుంబాలు పాల్గొనలేదు. వారు తప్పనిసరిగా ఈ సర్వే లో పాల్గొని తెలంగాణ జనాభా లెక్కల్లో భాగస్వామ్యం కావాలి. అందుతున్న పథకాలు అర్హులుగా ఉండాలి. ఎక్కడెక్కడ కుల సర్వే లో పాల్గొనలేదో అక్కడ కుల సంఘాల నేతలు ,మేధావులు ప్రొఫెసర్లు వారికి అవగాహన కల్పించాలి. వారిని భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మోడీ, రాహుల్ ది ఏకులమతమైతే మాకేంది?

### బీసీలకు న్యాయం జరగడమే మాకు ముఖ్యం

- కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి నాటకాలు
- బీసీ అంశం నుంచి దృష్టి మరల్చడానికి కుట్రలు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ కులగణన, రిజర్వేషన్ల పెంపు అంశాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి కుట్ర చేస్తున్నాయని, ఆ రెండు జాతీయ పార్టీలు కలిసి రాజకీయ నాటకానికి తెరతీశాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీవి ఏ కులం, ఏ మతం అంటూ రెండు పార్టీల నాయకులు పరస్పర రాజకీయ విమర్శలు చేసుకోవడం తప్ప బీసీల గురించి కనీసం ఆలోచించడం లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లోని నందినగర్ వీరాంజనేయ స్వామి వారి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. అనంతరం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి గ్రామస్థులు చేపట్టిన యాగంలో పాల్గొన్నారు. ఎర్రవల్లిలో విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ లకు ఎమ్మెల్సీ కవిత గట్టి కౌంటర్ ఇచ్చారు. బీసీ అంశాన్ని దృష్టి మరల్చడానికి కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయని ధ్వజమెత్తారు. కుల సర్వేలో బీసీల తప్పుడు లెక్కల చర్చను పక్కదోవపట్టించడానికి మోదీ బీసీనా కాదా అన్న చర్చకు సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని, దాంతో రాహుల్ గాంధీది ఏ మతమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అంటున్నారని గుర్తు చేశారు. వీళ్లు వాళ్లను, వాళ్లు వీళ్లను తిడుతూ వాళ్లిద్దరు ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. మోదీ బీసీ అయితేంది కాకపోతేంది ? రాహుల్ గాంధీ ఏ మతమైతే మాకేందీ ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల జనాభాను సరిగ్గా లెక్కబెట్టాలన్నదే తమ డిమాండ్ అని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ అసెంబ్లీలో బిల్లు పెట్టాలి... బీజేపీ కేంద్రంలో దాన్ని ఆమోదించాలని, ఇవి చేయకుండా మోదీ, రాహుల్ కులమతాల గురించి ప్రజలకు ఎందుకు ? అని నిలదీశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి ప్రజలను అవమానిస్తున్నాయని, తెలంగాణ చాలా రాజకీయ కుట్రలు చూసింది... ఆ రెండు పార్టీల కుట్రలు ఇక్కడ నడవవని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి వంకర టింకర మాటలు మాట్లాడి ప్రజలను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటి వరకు ఏ ఒక్క అంశానికి, సమస్యకు ఇప్పటి వరకు సీఎం రేవంత్ రెడ్డి పరిష్కారం చూపలేదని,14 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు నరకం చూపించిందని విమర్శించారు. కాగా, తన ప్రాణాన్ని పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్ అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా కేసీఆర్ ను తలవని గుండెలేదని, ప్రతీ ఒక్కరు కేసీఆర్ జన్మదినం సందర్భంగా పూజలు చేస్తున్నారని తెలిపారు. ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారు కాబట్టే కేసీఆర్ ను ప్రజలు ఆరాధిస్తున్నారని చెప్పారు. అందరి ఆశీర్వాదంతో మరింత శక్తియుక్తులతో కేసీఆర్ సమాజాన్ని ముందుకు తీసుకెళ్తారని తేల్చిచెప్పారు.

IIFL FINANCE
CIN: L67100MH1995PLC093797
Regd. Office: IIFL House, Sun Infotech Park, Road No. 16V, Plot No.B-23, Thane Industrial Area, Wagle Estate, Thane - 400604
Tel: (91-22) 41035000 • Fax: (91-22) 25806654
E-mail: reach@iifl.com • Website: www.iifl.com

బంగారు ఆభరణాల ఇ-వేలం యొక్క పబ్లిక్ నోటీసు

మేము, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ (''ఐఐఎఫ్ఎల్'') డిఫాల్ట్ అయిన కస్టమర్ల బంగారు ఆభరణాలను వేలం వేస్తున్నామని, వారి రుణాలను క్రమబద్ధీకరించని లేదా బకాయి ఉన్న మొత్తాన్ని చెల్లించలేదని నిర్దిష్టంగా మరియు సాధారణంగా సంబంధిత రుణగ్రహీతలందరికీ తెలియజేయబడింది. రిజిస్టర్డ్ వేలం నోటీసులు మరియు పదేపదే రిమైండర్ల ద్వారా తెలియజేయబడింది. క్రింది రుణ ఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలం వారి ఆన్లైన్ వేలం ప్లాట్ఫారమ్ https://gold.samil.inలో 22.02.2025న మధ్యాహ్నం 02:00 గంటలనుండి 05:00 గంటల మధ్య శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ ద్వారా ఆన్లైన్లో నిర్వహించబడుతుంది. వేదిక లేదా తేదీలో మార్పు (ఏదైనా ఉంటే) వేలం కేంద్రంలో ప్రదర్శించబడుతుంది. ఏ కారణం చేతనైనా ఇక్కడ పేర్కొన్న తేదీలో ఇ-వేలం నిర్వహించలేకపోతే లేదా అదే రోజున వేలం పూర్తి కాకపోతే, వేలం ప్లాట్ఫారమ్లో ఏదైనా తదుపరి తేదీలో ఈ వేలాన్ని నిర్వహించే లేదా కొనసాగించే హక్కు ఐఐఎఫ్ఎల్ కి ఉంది మరియు/లేదా అదే నిబంధనలు మరియు షరతులతో వేలం కేంద్రానికి ఉంది. వేలం వేయని బంగారు ఆభరణాలు వేలం వేదిక మరియు/లేదా వేలం కేంద్రంలో వివరాలను ప్రదర్శించిన తర్వాత తదుపరి పని దినాలలో వేలం వేయబడతాయి. శాఖ స్థాయిలో వేలం విఫలమైతే, నిర్దేశిత జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయిలో తదుపరి నోటీసు లేకుండా 05.03.2025న తిరిగి వేలం వేయబడుతుంది. ఏ కారణం చేతనైనా, ఇక్కడ పేర్కొన్న తేదీలో జిల్లా స్థాయి వేలం నిర్వహించలేకపోతే లేదా వేలం అదే రోజున పూర్తి కాకపోతే, ఐఐఎఫ్ఎల్ అదే నిబంధనలతో తదుపరి తేదీలో జిల్లా స్థాయి వేలం నిర్వహించడానికి లేదా కొనసాగించడానికి హక్కును కలిగి ఉంటుంది మరియు కస్టమర్ మరణించినట్లయితే, వేలానికి సంబంధించిన అన్ని షరతులు నామినీ/చట్టవరమైన వారసుడికి వర్తిస్తాయి.

జిల్లా కేంద్రం: సిద్దిపేట-పాత బస్ స్టాండ్ - డి.నం. 8-2-17,1 సెయింట్ ఫ్లోర్, ఎదురుగా: పాత బస్టాండ్, సిద్దిపేట.

శాఖ పేరు: గజ్వేల్-మెయిన్ రోడ్ కొత్త జిఎల్, తాలూకా - గజ్వేల్
గోల్డ్ లోన్ A/C. నెం.: GL33747911, GL33804745, GL32996886, GL33021751, GL33892979, GL33868252, GL31748569, GL33257872, GL31757893, GL31732942, GL33723314, GL31726189, GL31710078, GL33939394, GL33925579.

శాఖ పేరు: హుస్నాబాద్-అక్కన్నపేట్ జిఎల్, తాలూకా - హుస్నాబాద్
గోల్డ్ లోన్ A/C. నెం.: GL33907779, GL33731970, GL33156354, GL33763542, GL31639535, GL33972493, GL33835379, GL33365805, GL33814162.

శాఖ పేరు: సిద్దిపేట-పాత బస్ స్టాండ్, తాలూకా - సిద్దిపేట
గోల్డ్ లోన్ A/C. నెం.: GL32876530, GL31720194, GL33622579, GL26024960, GL33812224, GL24079023, GL32950128, GL32940075, GL33509903, GL33500652, GL33805063, GL33527993, GL33720720, GL33740218, GL33898937, GL33913781, GL33750567, GL32417231, GL32441524, GL32680485, GL33997205, GL33657481, GL33839110, GL33978738, GL33993269, GL24849387, GL24148930, GL26093299, GL33925723, GL33939443.

ఇ-వేలం ఎక్కడ ఎలా ఉందో అలాగే, ఏది ఎలా ఉందో అలాగే మరియు ఏది ఉంటే అది ఆధారంగా నిర్వహించబడుతుంది మరియు ఐఐఎఫ్ఎల్ నాణ్యత, స్వచ్ఛత, క్యారెటేజ్, బరువు లేదా వాల్యుయేషన్కు సంబంధించి ఎలాంటి ప్రాతినిధ్యాన్ని లేదా హామీలను ఇవ్వదు. ఇ-వేలం ప్రక్రియ మరియు అటువంటి ఇ-వేలం ప్రకారం అమ్మకం (ఏదైనా ఉంటే) ఐఐఎఫ్ఎల్ తన స్వంత అభీష్టానుసారం విధించడానికి తగినట్లుగా భావించే నిబంధనలు మరియు షరతులకు లోబడి ఉంటుంది. ఐఐఎఫ్ఎల్, దాని స్వంత అభీష్టానుసారం, వేలం జాబితా నుండి ఏవైనా ఖాతాలను వాయిదా వేయవచ్చు లేదా తీసివేయవచ్చు మరియు ముందస్తు నోటీసు లేకుండా మరియు ఎటువంటి కారణాలను కేటాయించకుండా మరియు ఏవైనా లేదా అన్ని బిడ్లు లేదా ఆఫర్లను తిరస్కరించవచ్చు. డిఫాల్ట్ చేసిన రుణగ్రహీతల వివరాలు, తాకట్టు పెట్టిన ఆభరణాలు మరియు ఇతర వివరాలు సంబంధిత శాఖలో ప్రదర్శించబడ్డాయి. డిఫాల్టర్ రుణగ్రహీత(లు) తాజా వడ్డీ మరియు వర్తించే అన్ని ఛార్జీలతో సహా మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి మరియు ఈ నోటీసును ప్రచురించిన తర్వాత కూడా వారి లోన్ ఖాతాను మూసివేయడానికి లేదా క్రమబద్ధీకరించడానికి ఎంపికను కలిగి ఉంటారు, అయితే ఏ సందర్భంలోనైనా, వేలం తేదీ వరకు, విఫలమైతే తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు విక్రయించబడతాయి మరియు మిగులు బకాయిలు (ఏదైనా ఉంటే) వడ్డీ మరియు ఖర్చులతో తిరిగి వసూలు చేయబడుతాయి. అయితే, ఈ పబ్లికేషన్ తర్వాత లేదా తర్వాత మూసివేయబడిన లేదా క్రమబద్ధీకరించబడిన డిఫాల్టర్ లోన్లు అనుపాత పబ్లికేషన్ ఛార్జీని భరించవలసి ఉంటుంది. రుణగ్రహీతలు తమ తాజా బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించి /అప్డేట్ చేయడం ద్వారా వేలం ద్వారా వచ్చిన అదనపు సొమ్మును సకాలంలో వాపసు చేయడం సాధ్యమవుతుంది.

వివరణాత్మక సమాచారం, నిబంధనలు మరియు షరతుల కోసం, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సంబంధిత శాఖ కార్యాలయాన్ని సంప్రదించండి.

తేదీ: 18.02.2025
వేదిక: సిద్దిపేట

సదరు/-
అధీకృత సంతకం
ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్

IIFL FINANCE
CIN: L67100MH1995PLC093797
Regd. Office: IIFL House, Sun Infotech Park, Road No. 16V, Plot No.B-23, Thane Industrial Area, Wagle Estate, Thane - 400604
Tel: (91-22) 41035000 • Fax: (91-22) 25806654
E-mail: reach@iifl.com • Website: www.iifl.com

బంగారు ఆభరణాల ఇ-వేలం యొక్క పబ్లిక్ నోటీసు

మేము, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ (''ఐఐఎఫ్ఎల్'') డిఫాల్ట్ అయిన కస్టమర్ల బంగారు ఆభరణాలను వేలం వేస్తున్నామని, వారి రుణాలను క్రమబద్ధీకరించని లేదా బకాయి ఉన్న మొత్తాన్ని చెల్లించలేదని నిర్దిష్టంగా మరియు సాధారణంగా సంబంధిత రుణగ్రహీతలందరికీ తెలియజేయబడింది. రిజిస్టర్డ్ వేలం నోటీసులు మరియు పదేపదే రిమైండర్ల ద్వారా తెలియజేయబడింది. క్రింది రుణ ఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలం వారి ఆన్లైన్ వేలం ప్లాట్ఫారమ్ https://gold.samil.inలో 22.02.2025న మధ్యాహ్నం 02:00 గంటలనుండి 05:00 గంటల మధ్య శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ ద్వారా ఆన్లైన్లో నిర్వహించబడుతుంది. వేదిక లేదా తేదీలో మార్పు (ఏదైనా ఉంటే) వేలం కేంద్రంలో ప్రదర్శించబడుతుంది. ఏ కారణం చేతనైనా ఇక్కడ పేర్కొన్న తేదీలో ఇ-వేలం నిర్వహించలేకపోతే లేదా అదే రోజున వేలం పూర్తి కాకపోతే, వేలం ప్లాట్ఫారమ్లో ఏదైనా తదుపరి తేదీలో ఈ వేలాన్ని నిర్వహించే లేదా కొనసాగించే హక్కు ఐఐఎఫ్ఎల్ కి ఉంది మరియు/లేదా అదే నిబంధనలు మరియు షరతులతో వేలం కేంద్రానికి ఉంది. వేలం వేయని బంగారు ఆభరణాలు వేలం వేదిక మరియు/లేదా వేలం కేంద్రంలో వివరాలను ప్రదర్శించిన తర్వాత తదుపరి పని దినాలలో వేలం వేయబడతాయి. శాఖ స్థాయిలో వేలం విఫలమైతే, నిర్దేశిత జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయిలో తదుపరి నోటీసు లేకుండా 05.03.2025న తిరిగి వేలం వేయబడుతుంది. ఏ కారణం చేతనైనా, ఇక్కడ పేర్కొన్న తేదీలో జిల్లా స్థాయి వేలం నిర్వహించలేకపోతే లేదా వేలం అదే రోజున పూర్తి కాకపోతే, ఐఐఎఫ్ఎల్ అదే నిబంధనలతో తదుపరి తేదీలో జిల్లా స్థాయి వేలం నిర్వహించడానికి లేదా కొనసాగించడానికి హక్కును కలిగి ఉంటుంది మరియు కస్టమర్ మరణించినట్లయితే, వేలానికి సంబంధించిన అన్ని షరతులు నామినీ/చట్టవరమైన వారసుడికి వర్తిస్తాయి.

జిల్లా కేంద్రం: హైదరాబాద్-రామచంద్రపురం - డి. నం. 25-105, 1వ అంతస్తు, వనిజా భవన్, అశోక్ నగర్, రామచంద్రపురం, హైదరాబాద్ - 502032, (టి ఎస్).

శాఖ పేరు: హైదరాబాద్ ఎస్ ఎం బీరంగూడ జిఎల్, తాలూకా - రామచంద్రపురం
గోల్డ్ లోన్ A/C. నెం.: GL31273457, GL31257741, GL33321694, GL33315543, GL33959230, GL30340477, GL26478468, GL33278744, GL33317143, GL31154060, GL31321890, GL31308089, GL33371152, GL24191898, GL26123776, GL33705002, GL31723797, GL31728182, GL33134481, GL32933526, GL32843882, GL33039076, GL26122091, GL31805351, GL32945139, GL33774261, GL33702057, GL33278220, GL33287709, GL33724332, GL33740967, GL33297720, GL33319876, GL32644508, GL32660717, GL33234096, GL32989926, GL33439389, GL32960488, GL33458009, GL24212488, GL31062369, GL33215998, GL33823292, GL33616965, GL33604246.

శాఖ పేరు: హైదరాబాద్-హైద్-పటాన్చెరు, తాలూకా - పటాన్చెరు
గోల్డ్ లోన్ A/C. నెం.: GL32317785, GL27836983, GL32018611, GL25233504, GL29642378, GL30774226, GL25584340, GL33933089, GL33964675, GL33961786, GL33510102, GL33501063, GL33303249, GL32730955, GL32739684, GL33323559, GL33421038, GL31395355, GL34246822, GL31449916, GL31412570, GL25854633, GL31660431, GL31658099, GL29144096, GL25765064, GL33768050, GL27812250, GL26296683, GL33798291, GL33787466.

శాఖ పేరు: హైదరాబాద్-రామచంద్రపురం, తాలూకా - రామచంద్రపురం
గోల్డ్ లోన్ A/C. నెం.: GL25989497, GL33079746, GL33992174, GL33973813, GL32426543, GL33610360, GL31813875, GL32834326, GL32814028, GL33118310, GL33096419, GL33490779, GL33779433, GL33282143, GL33289056.

శాఖ పేరు: నారాయణఖేడ్-నారాయణఖేడ్ జిఎల్, తాలూకా - నారాయణఖేడ్
గోల్డ్ లోన్ A/C. నెం.: GL33941811, GL33924871, GL33923714, GL33322936, GL33302667, GL33778579, GL33261195, GL33802279, GL33241131.

శాఖ పేరు: సంగారెడ్డి-వీరభద్ర నగర్ జిఎల్, తాలూకా - సంగారెడ్డి
గోల్డ్ లోన్ A/C. నెం.: GL33078554, GL33082158, GL33752747, GL33769694, GL33880205, GL33887517, GL33141021, GL33897991, GL33913607, GL32885926, GL33804012, GL33257784, GL33794169.

శాఖ పేరు: జహీరాబాద్- జిఎల్. తాలూకా - జహీరాబాద్
గోల్డ్ లోన్ A/C. నెం.: GL33678485, GL33657243, GL33667316, GL33933575, GL31680368, GL33983522, GL33990952, GL33388855, GL24666095, GL27986233, GL33031368, GL33053968, GL30735720, GL31454949, GL33759023, GL24159863, GL24082055, GL33611456, GL33269807, GL33487105, GL31152735.

ఇ-వేలం ఎక్కడ ఎలా ఉందో అలాగే, ఏది ఎలా ఉందో అలాగే మరియు ఏది ఉంటే అది ఆధారంగా నిర్వహించబడుతుంది మరియు ఐఐఎఫ్ఎల్ నాణ్యత, స్వచ్ఛత, క్యారెటేజ్, బరువు లేదా వాల్యుయేషన్కు సంబంధించి ఎలాంటి ప్రాతినిధ్యాన్ని లేదా హామీలను ఇవ్వదు. ఇ-వేలం ప్రక్రియ మరియు అటువంటి ఇ-వేలం ప్రకారం అమ్మకం (ఏదైనా ఉంటే) ఐఐఎఫ్ఎల్ తన స్వంత అభీష్టానుసారం విధించడానికి తగినట్లుగా భావించే నిబంధనలు మరియు షరతులకు లోబడి ఉంటుంది. ఐఐఎఫ్ఎల్, దాని స్వంత అభీష్టానుసారం, వేలం జాబితా నుండి ఏవైనా ఖాతాలను వాయిదా వేయవచ్చు లేదా తీసివేయవచ్చు మరియు ముందస్తు నోటీసు లేకుండా మరియు ఎటువంటి కారణాలను కేటాయించకుండా మరియు ఏవైనా లేదా అన్ని బిడ్లు లేదా ఆఫర్లను తిరస్కరించవచ్చు. డిఫాల్ట్ చేసిన రుణగ్రహీతల వివరాలు, తాకట్టు పెట్టిన ఆభరణాలు మరియు ఇతర వివరాలు సంబంధిత శాఖలో ప్రదర్శించబడ్డాయి. డిఫాల్టర్ రుణగ్రహీత(లు) తాజా వడ్డీ మరియు వర్తించే అన్ని ఛార్జీలతో సహా మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి మరియు ఈ నోటీసును ప్రచురించిన తర్వాత కూడా వారి లోన్ ఖాతాను మూసివేయడానికి లేదా క్రమబద్ధీకరించడానికి ఎంపికను కలిగి ఉంటారు, అయితే ఏ సందర్భంలోనైనా, వేలం తేదీ వరకు, విఫలమైతే తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు విక్రయించబడతాయి మరియు మిగులు బకాయిలు (ఏదైనా ఉంటే) వడ్డీ మరియు ఖర్చులతో తిరిగి వసూలు చేయబడుతాయి. అయితే, ఈ పబ్లికేషన్ తర్వాత లేదా తర్వాత మూసివేయబడిన లేదా క్రమబద్ధీకరించబడిన డిఫాల్టర్ లోన్లు అనుపాత పబ్లికేషన్ ఛార్జీని భరించవలసి ఉంటుంది. రుణగ్రహీతలు తమ తాజా బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించి /అప్డేట్ చేయడం ద్వారా వేలం ద్వారా వచ్చిన అదనపు సొమ్మును సకాలంలో వాపసు చేయడం సాధ్యమవుతుంది.

వివరణాత్మక సమాచారం, నిబంధనలు మరియు షరతుల కోసం, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సంబంధిత శాఖ కార్యాలయాన్ని సంప్రదించండి.

తేదీ: 18.02.2025
వేదిక: సంగారెడ్డి

సదరు/-
అధీకృత సంతకం
ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్

IIFL FINANCE
CIN: L67100MH1995PLC093797
Regd. Office: IIFL House, Sun Infotech Park, Road No. 16V, Plot No.B-23, Thane Industrial Area, Wagle Estate, Thane - 400604
Tel: (91-22) 41035000 • Fax: (91-22) 25806654
E-mail: reach@iifl.com • Website: www.iifl.com

బంగారు ఆభరణాల ఇ-వేలం యొక్క పబ్లిక్ నోటీసు

మేము, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ (''ఐఐఎఫ్ఎల్'') డిఫాల్ట్ అయిన కస్టమర్ల బంగారు ఆభరణాలను వేలం వేస్తున్నామని, వారి రుణాలను క్రమబద్ధీకరించని లేదా బకాయి ఉన్న మొత్తాన్ని చెల్లించలేదని నిర్దిష్టంగా మరియు సాధారణంగా సంబంధిత రుణగ్రహీతలందరికీ తెలియజేయబడింది. రిజిస్టర్డ్ వేలం నోటీసులు మరియు పదేపదే రిమైండర్ల ద్వారా తెలియజేయబడింది. క్రింది రుణ ఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలం వారి ఆన్లైన్ వేలం ప్లాట్ఫారమ్ https://gold.samil.inలో 22.02.2025న మధ్యాహ్నం 02:00 గంటలనుండి 05:00 గంటల మధ్య శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ ద్వారా ఆన్లైన్లో నిర్వహించబడుతుంది. వేదిక లేదా తేదీలో మార్పు (ఏదైనా ఉంటే) వేలం కేంద్రంలో ప్రదర్శించబడుతుంది. ఏ కారణం చేతనైనా ఇక్కడ పేర్కొన్న తేదీలో ఇ-వేలం నిర్వహించలేకపోతే లేదా అదే రోజున వేలం పూర్తి కాకపోతే, వేలం ప్లాట్ఫారమ్లో ఏదైనా తదుపరి తేదీలో ఈ వేలాన్ని నిర్వహించే లేదా కొనసాగించే హక్కు ఐఐఎఫ్ఎల్ కి ఉంది మరియు/లేదా అదే నిబంధనలు మరియు షరతులతో వేలం కేంద్రానికి ఉంది. వేలం వేయని బంగారు ఆభరణాలు వేలం వేదిక మరియు/లేదా వేలం కేంద్రంలో వివరాలను ప్రదర్శించిన తర్వాత తదుపరి పని దినాలలో వేలం వేయబడతాయి. శాఖ స్థాయిలో వేలం విఫలమైతే, నిర్దేశిత జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయిలో తదుపరి నోటీసు లేకుండా 05.03.2025న తిరిగి వేలం వేయబడుతుంది. ఏ కారణం చేతనైనా, ఇక్కడ పేర్కొన్న తేదీలో జిల్లా స్థాయి వేలం నిర్వహించలేకపోతే లేదా వేలం అదే రోజున పూర్తి కాకపోతే, ఐఐఎఫ్ఎల్ అదే నిబంధనలతో తదుపరి తేదీలో జిల్లా స్థాయి వేలం నిర్వహించడానికి లేదా కొనసాగించడానికి హక్కును కలిగి ఉంటుంది మరియు కస్టమర్ మరణించినట్లయితే, వేలానికి సంబంధించిన అన్ని షరతులు నామినీ/చట్టవరమైన వారసుడికి వర్తిస్తాయి.

జిల్లా కేంద్రం: హైదరాబాద్-నారాయణగూడ జిఎల్- #3-5-1049, 1సెయింట్ ఫ్లోర్, నారాయణగూడ ''ఎక్స్'' రోడ్, హైదరాబాద్ - 500029, (టి ఎస్).

శాఖ పేరు: హైదరాబాద్ ఎస్ఎం-మైలార్గడ్డ, తాలూకా - సికింద్రాబాద్
గోల్డ్ లోన్ A/C నెం.: GL31772954, GL33112185, GL31249686, GL31243752, GL33046710, GL32490026, GL33859518, GL32710756, GL33832421, GL32771503, GL32768775, GL33244994, GL33262799, GL32619574, GL33218701, GL32935388, GL33486656, GL32900114, GL32919735, GL33804593, GL31416529, GL31406653, GL30895447, GL24131473, GL33714111.

శాఖ పేరు: హైదరాబాద్ ఎస్ ఎం -ప్రశాంత్ నగర్ వనస్థలిపురం, తాలూకా - హయత్నగర్
గోల్డ్ లోన్ A/C నెం.: GL33465296, GL33907286, GL33916937, GL31172023, GL31151181, GL33258085, GL33962067, GL33970259, GL31647493, GL31630304, GL33988002, GL33912078, GL33905617, GL31736141, GL33822529.

శాఖ పేరు: హైదరాబాద్-బాపూజీనగర్ సెంటర్ పాయింట్ జిఎల్, తాలూకా - తిరుమలగిరి
గోల్డ్ లోన్ A/C నెం.: GGL33551689, GL33564726, GL31603743, GL31591780, GL31306474, GL24122649, GL27987743, GL31650695, GL31635770, GL33807831.

శాఖ పేరు: హైదరాబాద్-బజార్ఘాట్ ప్రధాన రహదారి, తాలూకా - ఖైరతాబాద్
గోల్డ్ లోన్ A/C నెం.: GL31663632, GL33241795, GL32357411, GL26689051, GL32372458, GL32405708, GL25920618, GL33928351, GL25923964, GL33928134, GL30874437.

శాఖ పేరు: హైదరాబాద్-చింతల్ శ్రీ సాయి కాలనీ జిఎల్, తాలూకా - బాలానగర్
గోల్డ్ లోన్ A/C నెం.: GL33026425, GL32806354, GL32789893, GL33758438, GL33765071, GL33768383, GL31672629, GL31655750, GL33923922, GL33939055, GL31073056, GL31059193, GL33049045, GL26558125, GL33736593, GL33052729, GL33269163, GL33289828.

శాఖ పేరు: హైదరాబాద్-చింతల్ బస్తీ, తాలూకా - ఖైరతాబాద్
గోల్డ్ లోన్ A/C నెం.: GL32876984, GL33193358, GL32951468, GL32929981, GL31174034, GL31168703, GL33528858, GL33539900.

శాఖ పేరు: హైదరాబాద్-ఇ సి ఐ ఎల్, తాలూకా - సికింద్రాబాద్
గోల్డ్ లోన్ A/C నెం.: GL33181189, GL30970847, GL30985653.

శాఖ పేరు: హైదరాబాద్-గాజులరామారం జిఎల్, తాలూకా - హైదరాబాద్
గోల్డ్ లోన్ A/C నెం.: GL32795389, GL33599917, GL33677075, GL33651006, GL33165738, GL31718553, GL33319119, GL33311346.

శాఖ పేరు: హైదరాబాద్-హైద్ లంగర్ హౌస్ జిఎల్, తాలూకా - రాజేంద్రనగర్
గోల్డ్ లోన్ A/C నెం.: GL33422014, GL25374271, GL33784187, GL25765784, GL33760455, GL33290004, GL33269763, GL33822806, GL33838631, GL33856570, GL33058936, GL33075225, GL33039548, GL31785278, GL27266141, GL31644518, GL31649991, GL33953695, GL33966991, GL33856013, GL33851313.

శాఖ పేరు: హైదరాబాద్-హైదరాబాద్-కూకట్పల్లి న్యూ, తాలూకా - తిరుమలగిరి
గోల్డ్ లోన్ A/C నెం.: GL33791396, GL32738342, GL33297924, GL33992135, GL33973679, GL33480034, GL33898110, GL33715253, GL33739068, GL33621517.

శాఖ పేరు: హైదరాబాద్-ఇడా జీడిమెట్ల, తాలూకా - తిరుమలగిరి
గోల్డ్ లోన్ A/C నెం.: GL33063611, GL33322551, GL33302003, GL25947488, GL33345168, GL33900491, GL26617779.

శాఖ పేరు: హైదరాబాద్-కె పి హెచ్ బి కాలనీ, తాలూకా - తిరుమలగిరి
గోల్డ్ లోన్ A/C నెం.: GL33795046, GL32314692, GL32113352, GL32120880, GL32959973, GL33358666, GL33616008, GL33600316, GL31718398, GL33898526, GL33913710, GL33708371, GL33688350, GL33937089, GL33439319, GL33457988, GL33733558, GL33738228, GL33649110, GL33676350, GL33418708, GL31792463, GL25594386, GL31798012, GL31586648, GL31601227, GL31452399, GL33349998, GL33335487, GL33363879, GL31251553, GL31247628, GL33358149.

శాఖ పేరు: హైదరాబాద్-మూసారాంబాగ్, తాలూకా - అంబర్పేట
గోల్డ్ లోన్ A/C నెం.: GL23923996, GL30561740, GL25874464, GL31814708, GL33852456, GL33856438, GL24065505, GL32788706, GL33415421, GL32425266, GL33909391, GL33663942, GL31747273, GL31768988, GL33585878, GL32581983, GL32578641, GL31783199, GL33989533, GL33859845, GL33846686, GL32878629, GL32928990, GL32781053, GL32803831.

శాఖ పేరు: హైదరాబాద్-మోతీ నగర్, తాలూకా - బాలానగర్
గోల్డ్ లోన్ A/C నెం.: GL33875134, GL33889964, GL31117379, GL32981493, GL32994942, GL33020777, GL31029491, GL31035280, GL33751385, GL33658842, GL33674926, GL33842397, GL26550329, GL33753541, GL24103013, GL29775176, GL33679279, GL33654048, GL32608138, GL32591977, GL33050747, GL24760267, GL26263341, GL30167016, GL30201150, GL30750976, GL31670822, GL31666716, GL32738604, GL32728466, GL33004658, GL32950463, GL32928311, GL31525264, GL31808283, GL33314386.

శాఖ పేరు: హైదరాబాద్-నల్లకుంట న్యూ జిఎల్, తాలూకా - ముషీరాబాద్
గోల్డ్ లోన్ A/C నెం.: GL33162471, GL33806607, GL28200507, GL26671716, GL33989225, GL31737501, GL34022763, GL33910818, GL31664612, GL31678485, GL33640088, GL32769457, GL32771735, GL33001949, GL33023931, GL33716895, GL31289976, GL31661307, GL32883735.

శాఖ పేరు: హైదరాబాద్-నారాయణగూడ జిఎల్, తాలూకా - హిమాయత్నగర్
గోల్డ్ లోన్ A/C నెం.: GL32686574, GL32681278, GL33853618, GL33857161, GL33753051, GL33853530, GL33857082, GL33678577, GL33657205, GL33279536, GL33288097, GL31745439.

శాఖ పేరు: హైదరాబాద్-నెరెడ్మెట్ ఎక్స్ రోడ్ జిఎల్, తాలూకా - హిమాయత్నగర్
గోల్డ్ లోన్ A/C నెం.: GL33339096, GL33813803.

శాఖ పేరు: హైదరాబాద్-ఎన్జీవోస్ కాలనీ వనస్థలిపురం. తాలూకా - హయత్నగర్
గోల్డ్ లోన్ A/C నెం.: GL33788416, GL33816110.

శాఖ పేరు: హైదరాబాద్-పద్మారావునగర్ సిగ్నల్, తాలూకా - సికింద్రాబాద్
గోల్డ్ లోన్ A/C నెం.: GL32068956, GL33484558, GL33311357, GL33268198, GL32900100, GL33394731, GL33466431, GL33485114, GL33857585, GL33854871, GL33965937, GL33948509, GL33260321, GL33179464, GL31552829, GL33307061, GL31553798, GL33256918, GL33832168, GL33859685, GL32796021, GL32802990, GL33074969, GL33096021, GL33118204, GL32760447, GL32778479.

శాఖ పేరు: హైదరాబాద్-సంతోష్నగర్ జిఎల్, తాలూకా - సైదాబాద్
గోల్డ్ లోన్ A/C నెం.: GL33979855.

శాఖ పేరు: హైదరాబాద్-సరోవర్ ప్లాజా జిఠ హెచ్, తాలూకా - ఖైరతాబాద్
గోల్డ్ లోన్ A/C నెం.: GL33737783, GL33694817, GL24149490, GL33701275, GL24167661, GL27353740, GL24171267, GL33934461.

శాఖ పేరు: హైదరాబాద్-శాలిబండ జిఎల్, తాలూకా - చార్మినార్
గోల్డ్ లోన్ A/C నెం.: GL32605546, GL33820363, GL31273602, GL31270947, GL32882961, GL31814424, GL25639617, GL23748602.

శాఖ పేరు: హైదరాబాద్- ఎస్ఆర్ నగర్, తాలూకా - అమీర్పేట
గోల్డ్ లోన్ A/C నెం.: GL33333408, GL33349633, GL33912057, GL33905527, GL33648804, GL31497037, GL24116195, GL33539974, GL33529305, GL33749895, GL33769131, GL33479328, GL25938267, GL33936327, GL25938243, GL33936022, GL29138688, GL23592615, GL33487567, GL31410126, GL33902341, GL26410548, GL33918129, GL31666252, GL33803585, GL33781842.

శాఖ పేరు: హైదరాబాద్-సుచిత్ర మెడికల్ రోడ్, తాలూకా - సుచిత్ర
గోల్డ్ లోన్ A/C నెం.: GL33723355, GL33740793, GL18188435, GL32644684, GL31121002, GL31108753, GL33674238, GL33823235, GL33643683, GL33631491, GL31292139, GL33365982, GL30719802, GL28808126, GL33391213, GL33396323.

శాఖ పేరు: హైదరాబాద్-టెంపుల్ అల్వాల్ జిఎల్, తాలూకా - తిరుమలగిరి
గోల్డ్ లోన్ A/C నెం.: GL33849656, GL33861202, GL33860864, GL33848835, GL33819272, GL33426883, GL33410136, GL31814090, GL26083377, GL33774919, GL33800715, GL25231917, GL29990064.

శాఖ పేరు: హైదరాబాద్-తిలక్ నగర్ ఎక్స్ రోడ్ జిఎల్, తాలూకా - ముషీరాబాద్
గోల్డ్ లోన్ A/C నెం.: GL32950725, GL32928813, GL33243502, GL33262274, GL33813824, GL31387644, GL31223569, GL31220978, GL31796581, GL31785171, GL33911045, GL33895605, GL33851390, GL33856027, GL31806971, GL33757187.

శాఖ పేరు: హైదరాబాద్-తొలిచౌకి జిఎల్, తాలూకా - గోల్కొండ
గోల్డ్ లోన్ A/C నెం.: GL31772007, GL31183163, GL31201543, GL24112840, GL33279955, GL30999032, GL31012310, GL32773675, GL32767217, GL33159308, GL24168562, GL24169178, GL31619513.

శాఖ పేరు: హైదరాబాద్-విజయ నగర్ కాలనీ, తాలూకా - తిరుమలగిరి
గోల్డ్ లోన్ A/C నెం.: GL33987568, GL33753397.

శాఖ పేరు: హైదరాబాద్-వినాయక నగర్ జిఎల్, తాలూకా - తిరుమలగిరి
గోల్డ్ లోన్ A/C నెం.: GL33912010, GL33905342, GL33800647, GL33774823, GL32803381, GL33002905, GL32796850, GL33186251, GL33885028.

శాఖ పేరు: హైదరాబాద్-ఎల్లారెడ్డిగూడ, తాలూకా - ఖైరతాబాద్
గోల్డ్ లోన్ A/C నెం.: GL33728397, GL33965508, GL33946634, GL32672323, GL32688387, GL31529622, GL31593318, GL31604214, GL32418376, GL33797987, GL33783815, GL33398694, GL33385942, GL33883065, GL32754053, GL32774653, GL31949988, GL33736717, GL33153754, GL33149670, GL33456169, GL33447969, GL33130810, GL30934038, GL30948786, GL33398447, GL33384578.

ఇ-వేలం ఎక్కడ ఎలా ఉందో అలాగే, ఏది ఎలా ఉందో అలాగే మరియు ఏది ఉంటే అది ఆధారంగా నిర్వహించబడుతుంది మరియు ఐఐఎఫ్ఎల్ నాణ్యత, స్వచ్ఛత, క్యారెటేజ్, బరువు లేదా వాల్యుయేషన్కు సంబంధించి ఎలాంటి ప్రాతినిధ్యాన్ని లేదా హామీలను ఇవ్వదు. ఇ-వేలం ప్రక్రియ మరియు అటువంటి ఇ-వేలం ప్రకారం అమ్మకం (ఏదైనా ఉంటే) ఐఐఎఫ్ఎల్ తన స్వంత అభీష్టానుసారం విధించడానికి తగినట్లుగా భావించే నిబంధనలు మరియు షరతులకు లోబడి ఉంటుంది. ఐఐఎఫ్ఎల్, దాని స్వంత అభీష్టానుసారం, వేలం జాబితా నుండి ఏవైనా ఖాతాలను వాయిదా వేయవచ్చు లేదా తీసివేయవచ్చు మరియు ముందస్తు నోటీసు లేకుండా మరియు ఎటువంటి కారణాలను కేటాయించకుండా మరియు ఏవైనా లేదా అన్ని బిడ్లు లేదా ఆఫర్లను తిరస్కరించవచ్చు. డిఫాల్ట్ చేసిన రుణగ్రహీతల వివరాలు, తాకట్టు పెట్టిన ఆభరణాలు మరియు ఇతర వివరాలు సంబంధిత శాఖలో ప్రదర్శించబడ్డాయి. డిఫాల్టర్ రుణగ్రహీత(లు) తాజా వడ్డీ మరియు వర్తించే అన్ని ఛార్జీలతో సహా మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి మరియు ఈ నోటీసును ప్రచురించిన తర్వాత కూడా వారి లోన్ ఖాతాను మూసివేయడానికి లేదా క్రమబద్ధీకరించడానికి ఎంపికను కలిగి ఉంటారు, అయితే ఏ సందర్భంలోనైనా, వేలం తేదీ వరకు, విఫలమైతే తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు విక్రయించబడతాయి మరియు మిగులు బకాయిలు (ఏదైనా ఉంటే) వడ్డీ మరియు ఖర్చులతో తిరిగి వసూలు చేయబడుతాయి. అయితే, ఈ పబ్లికేషన్ తర్వాత లేదా తర్వాత మూసివేయబడిన లేదా క్రమబద్ధీకరించబడిన డిఫాల్టర్ లోన్లు అనుపాత పబ్లికేషన్ ఛార్జీని భరించవలసి ఉంటుంది. రుణగ్రహీతలు తమ తాజా బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించి /అప్డేట్ చేయడం ద్వారా వేలం ద్వారా వచ్చిన అదనపు సొమ్మును సకాలంలో వాపసు చేయడం సాధ్యమవుతుంది.

వివరణాత్మక సమాచారం, నిబంధనలు మరియు షరతుల కోసం, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సంబంధిత శాఖ కార్యాలయాన్ని సంప్రదించండి.

తేదీ: 18.02.2025
వేదిక: హైదరాబాద్

సదరు/-
అధీకృత సంతకం
ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్

# సంపాదకీయం

editpage@suryaa.com

## సుస్థిర ఆర్థికాభివృద్ధి పల్లకీని మోయాల్సింది యువభారతమే !

భారతదేశ జనాభా నేడు 145 కోట్లు దాటింది. భారతీయుల సగటు వయస్సు 28.4 ఏండ్లు మాత్రమే ఉండడంతో మన దేశాన్ని "యువ భారత్" అంటూ సగర్వంగా పిలుస్తున్నాం. దేశ జనాభాలో 14 ఏండ్ల లోపు జనాభా 24%, 25 ఏండ్ల లోపు జనాభా 50%, 35 ఏండ్ల లోపు జనాభా 65% నమోదు అవుతున్నది. నేటి ఈ విచిత్ర పరిస్థితుల్లో ప్రపంచ యువత కేంద్రంగా భారత్ నిలుస్తున్నది. భారత్కు మాత్రమే స్వంతమైన యువశక్తిని క్రమ పద్ధతిలో పెంచి పోషిస్తే రేపటి భారత భవిష్యత్తు ఉజ్వలంగా ఉండగలదని అంచనా వేస్తున్నారు. నేటి యువ భారతానికి నాణ్యమైన విద్య, సాంకేతిక నైపుణ్యాలు సమృద్ధిగా ఉన్న యువత తక్షణ అవసరంగా మారింది. మన యువతను సన్మార్గంలో నిలుపగలిగితే దేశ, విదేశాల్లో వారి అవసరం పెరిగి నిరుద్యోగం తగ్గడం, దేశం సమగ్రాభివృద్ధి దిశగా వడివడిగా అడుగులు వేయడం సుసాధ్యం అవుతుందని మరిచి పోరాదు.

కరోనా విపత్తు అనంతరం భారత ఆర్థిక గమనం మందగించడంతో పాటు ధనికుల సంపద పెరగడం, పేదలు నిరుపేదలుగా మారడం జరుగుతూ అసమా నవతలు, ద్రవ్యోల్బణం క్రమంగా పెరుగుతున్న వేళ 2025 సంవత్సరం అయినా మన ఆర్థిక అనారోగ్యాలకు సరైన ఔషధ చికిత్సలు అందించాలని కోరుకుంటున్నాం. ప్రభుత్వాల నగదు బదిలీ సంక్షేమ పంపకాలు క్రమంగా పెరగడంతో పాటు మధ్య తరగతి, సంపన్న వర్గాలపై పన్ను ల పోటు పెరగడం కూడా కొంత కలవరపెడుతున్నది. వేతకాలు తగ్గడం, ఉద్యోగ ఉపాధులు సన్నగిల్లడంతో పేదలు నలిగి పోతున్నారు. రానున్న ఫిబ్రవరి-2025 కేంద్ర బడ్జెట్లోనైనా కొంత ఉపశమనం లభిస్తుందని పేదలు, సంపన్న వర్గాలు ఆశ పడుతున్నాయి. 2025లో తీసుకోవలసిన ఆర్థిక చర్యల్లో కొన్నింటిని గుర్తించి ప్రాధాన్యతాక్రమంలో సంక్షేమ, అభివృద్ధి రంగాలకు సమతుల్యత పాటిస్తూ ఆశావహ అడుగులు వేయాలని నిపుణులు కోరుతున్నారు.

నేటి యువ భారతంలో ఉద్యోగ, ఉపాధుల కొరతతో యువశక్తి నిర్వీర్యం అవుతున్నదని, ప్రైవేటు రంగాలకు అందించే ఆర్థిక వెసులుబాటు లేదా సబ్సిడీలను ఉద్యోగ ఉపాధుల కల్పనకు లింక్ చేయడం ఒక మంచి ప్రయత్నం అవుతుంది. కార్మిక వర్గ వేతనాలు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా పెరగక పోవడం, ధనిక మధ్య తరగతి వర్గాలు 30 శాతం వరకు పన్నులు చెల్లించవలసి రావడం ప్రధాన సమస్యలుగా గుర్తించారు. ఉత్పత్తి ఆధార సబ్సిడీల కల్పన సరైన పద్ధతిలో సాగితే మాన్యుఫాక్చరింగ్ రంగాలు ఊపిరి పీల్చుకుంటాయి. అదే విధంగా ఉద్యోగ కల్పన ఆధార సబ్సిడీలతో కూడా నిరుద్యోగానికి సమాధానాలు దొరుకుతాయని విశ్లేషిస్తున్నారు. దేశంలో పాటు భారతీయుల భవితను దృష్టిలో పెట్టుకొని పెట్టుబడులు పెట్టడం సముచితంగా ఉంటుంది. మహిళా శక్తికి ఊతం ఇవ్వడం ఉద్యోగాల కల్ప న, పన్నుల్లో రాయితీలు మరింత పెరగాలి.

యువశక్తి అపారంగా ఉన్న యువభారతంలో విద్యకు బడ్జెట్ కేటాయింపులు రెట్టింపు కావాలి. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్య బోధనలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్య వికాసానికి సమానం గా, సమతుల్యత పాటిస్తూ అధిక నిధులు కేటాయించాలి. పేదలకు నాణ్య మైన నైపుణ్యాలతో కూడిన విద్య లభిస్తేనే రేపటి యువభారతం అభివృద్ధిలో భాగస్వామి అవుతుందని తెలుసుకోవాలి. సేవా రంగాలు బలపడడం, నాణ్యమైన విద్య అందించడం సమాంతరంగా కొనసాగాలి. పేద వర్గాలకు ప్రైవేటు రంగంలో నాణ్యమైన విద్యను అందించే పాఠశాలలకు రాయితీలు లేదా ప్రోత్సాహకాలు అందించడం మంచి ఫలితాలను ఇవ్వవచ్చు. ఉపాధ్యాయులకు కాలానుగుణంగా శిక్షణలు లేదా రిఫ్రెషర్ కోర్సులు నిర్వ హించడం, ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడడం మరువరాదు. ఢిల్లీలో కేజ్రీవాల్ ప్రభుత్వం పాఠశాల విద్య సదుపాయాల పెంపులో తీసుకున్న చర్యలు మంచి ఫలితాలను ఇవ్వడమే కాకుండా రాజకీయంగా ఆప్ పార్టీకి లబ్ధిని చేకూరడం కూడా చూస్తున్నాం.

విద్యకు సంబంధించిన పట్టాలు ఉండడం మాత్రమే ఉద్యోగ నియామ కాలకు అర్హత కాదు. ఉన్నత విద్యతో పాటు నైపుణ్యాల పెంపుదలకు అధిక పెట్టుబడులు ఇవ్వడం నేటి డిజిటల్ యుగంలో కనీస అవసరం అవు తున్నది. నాణ్యమైన విద్య అందిస్తూనే నైపుణ్య వికాస శిక్షణలు సమాంతరంగా ఏకకాలంలో కొనసాగాలి. నైపుణ్య శిక్షణకు అవసరమైన కేంద్రాలను ప్రభుత్వాలు నెలకొల్పడం, పేద వర్గాల యువతకు నైపుణ్య విద్య అందించడం జరగాలి. ఉద్యోగ కల్పన ఆధార విద్యా సంస్థల స్థాపనకు ఊతం ఇవ్వాలి. మెడికల్ కాలేజీల్లో నర్సింగ్ కాలేజీలు, ఫార్మసిస్టులు/మెడికల్ టెక్నీషియన్లకు శిక్షణ కేంద్రాలు కొనసాగితే దేశ విదేశీ వైద్యరంగాల్లో ఉద్యోగ నియామకాలు పెరుగుతాయి. ప్లంబర్లు, ఎలక్ట్రీఫికేషన్, కార్పెంటరీ లాంటి రంగాల్లో యువతకు తగు శిక్షణ కేంద్రాల ద్వారా అవసర నైపుణ్య విద్యను కల్పించాలి.

నైపుణ్య వికసిక విద్య పూర్తి చేసిన భారతీయ యువతకు దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. ఇలా నిరుద్యోగం తగ్గితే దేశాభివృద్ధిలో యువశక్తి భాగస్వామ్యం పెరిగి అభివృద్ధి చెందిన దేశాల సరసన భారతం నిలుస్తుందని విశ్వసించాలి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# మహాత్మా గాంధీని అవమానించిన రష్యా!

తేజస్వి
హైదరాబాద్

■ అహింస, సత్యపాలన దిక్సూచి పై విపరీతాలు ■ మద్యం బాటిళ్లపై మహాత్ముని బొమ్మ వేసి అమ్మకాలు ■ బీరు బాటిళ్లపై బాపూ ఫోటో ఉంచిన రివోర్ట్స్ కంపెనీ ■ మద్యపానం నిషేదం చేయాలన్న మహాత్ముని పై ఈ తరహా చర్యలా? ■ సత్య వాక్కునికి జరుగుతున్న అవమానంపై భారతీయుల మండిపాటు ■ భారత ప్రభుత్వం నుంచి ఖండన ప్రకటనలేనా? నిలువరించే చర్యలేవన్నదే ప్రశ్న

భారతదేశ స్వాతంత్ర చరిత్రలో నిలిచిపోయి, ఎప్పటికి అహింస, సత్యపాలన గురించి దిక్సూచిగా నిలిచిన శాంతి యోధుడు మహాత్మాగాంధీ. ఇప్పటికి గాంధీ మీద ఎన్నో వివాదాలు నడుస్తూ ఉన్నప్పటికీ కూడా కొన్ని విషయాల్లో ఆయన్నే భారతీయులు ఆదర్శంగా తీసుకోవడం కూడా అంతే గుర్తుంచుకోవాల్సిన అంశం. ముఖ్యంగా ఆయన జయంతి అయిన అక్టోబర్ రెండవ తారీఖున గాంధీ జయంతిని జాతీయ సెలవుగా గుర్తించడంతో పాటు,ఆ రోజు మద్య దుకాణాలు ఏవి కూడా తెరిచి ఉంచకుండా ఉండటం కూడా భారత దేశంలో ఆయనకు మన దేశం ఇచ్చే గౌరవమే. మద్యం, మాంసానికి దూరంగా ఉండాలని ఆయన చేసిన పోరాట స్ఫూర్తికి దక్కిన విలువ ఇది. కానీ ఇప్పుడు అదే మహాత్మా గాంధీని అవమానిస్తూ ఒక బీర్ల కంపెనీ ఏకంగా మహాత్మా గాంధీ ఫోటోను,ఆయన సంతకాన్ని కూడా వేసి విక్రయించడం ఇప్పుడు వివాదాస్పదం అయ్యింది. రష్యాకు చెందిన రివోర్ట్స్ కంపెనీ ఈ పని చేసింది. అంటే పరోక్షంగా ఆ సంస్థ మహాత్మా గాంధీ బీర్లను తాగడం,అమ్మడం ఆమోదించినట్టు చెప్పడమే. తాజాగా ఇది సోషల్ మీడియాలో వివా దంగా మారింది. దీనితో ఆ సంస్థ తీరుపై భారతీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తన జీవితం అంతా మద్యపానానికి దూరంగా ఉండాలని ప్రచారం చేసిన నాయకుడి ఫోటోను, సంతకాన్ని ఎలా మద్యపు బాటిళ్ళ పై ముద్రిస్తారంటూ భారతీయులు మండిపడుతు న్నారు. వెంటనే ఈ ఫోటోలను సోషల్ మీడియా నుండి తీసివేయ్యాల ని, ఇలా చేయడం దేశాన్ని కించపరడమే అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ గమనించాల్సిన ఇంకో విషయం ఏమిటంటే ఈ మద్యం కంపెని ఒక్క మహాత్మా గాంధి ఫోటోతో మాత్రమె కాకుండా మథర్ తెరిసా, నెల్సన్ మండేలా ,మార్టిన్ లూథర్ కింగ్ లాంటి ప్రపంచ స్థాయి నేతల పేర్లతో కూడా బీర్లను ఉత్పత్తి చేసినట్టు తెలుస్తుంది.

భారత దేశ ప్రధాని మోది ఈ సంఘటనపై స్పందించి ఈ చిత్రాలను సామాజిక మాధ్యమాల నుండి తొలగించాలని శ్రీ సుపర్ణో సప్తతి అనే సామాజిక కార్యకర్త ఎక్స్ వేదికగా కోరారు. ఇలా జరగడం ఇది మొదటిసారి ఏమి కాదు. గతంలో 2018 లో ఫిఫా వరల్డ్ కప్ క్వార్టర్ ఫైనల్స్ జరుగుతున్న సమయంలో రష్యాలోని ఓ




బార్ లో కొందరు ఓ స్వాతంత్ర్య సమరయోధుడి చిత్రం ఉన్న బీర్ బాటిల్స్ తాగుతూ కనిపించారు. ఇంతకుముందు కూడా అమెరికాకు చెందిన ఓ సంస్థ కూడా తమ బీర్ క్యాన్ల పైన మహాత్మా గాంధి ఫోటోలు ముద్రించారు. దీనికి స్పందనగా హైదరాబాద్ కోర్టులో ఓ పిటిషన్ దాఖలు అయ్యింది కూడా. అయితే ఈ సంఘటనకు ఆ సంస్థ క్షమాపణ చెప్పింది. 2019 లో ఇజ్రాయిల్ కి చెందిన ఓ కంపెని కూడా మద్యం బాటిళ్ళపై గాంధీ బొమ్మ చిత్రించడం వివాదాస్పదమైంది. ఇజ్రాయెల్ 71 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆ సంస్థ ఆ చర్యకు పాల్పడింది.తమ బీర్లకు పబ్లిసిటీ కల్పిం చేందుకు ప్రముఖ వ్యక్తుల ముఖచిత్రాలను బీర్ బాటిల్స్ పై చిత్రించాయి. ఇందులో భాగంగా టిషర్ట్ వేసుకుని ,కూలింగ్ గ్లాసెస్ పెట్టుకున్న మహాత్మాగాంధి కార్టున్ ని బీర్ బాటిల్స్ పై ముద్రించాయి. ఇజ్రాయిల్ లో పని చేసే ఓ భారతీయుడు మొదట ఆ బీర్ బాటిల్ ను ఆన్లైన్ లో పోస్ట్ చేసి తన ఆవేదన వ్యక్తం చేయడంతో ఈ విషయం బహిరంగం అయ్యింది. తర్వాత ఆ అంశం భారత పార్లమెంటు దృష్టికి వచ్చింది. రాజ్య సభ సభ్యులు తీవ్ర ఆందోళనలు చేసారు. కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి ఇజ్రాయిల్ ప్రభుత్వానికి గట్టిగా ఓ నిరసన లేఖ కూడా పంపించింది. తర్వాత ఆ సదరు సంస్థ భారత ప్రభుత్వానికి క్షమాపణ చెప్పింది.అంతకుముందు 2015లో అమెరికాకు చెందిన ఒక బీర్ సంస్థ గాంధీని అవమానించేలా ఓ వాణిజ్య ప్రకటన తయారు చేసింది. దాని గురించి తీవ్ర విమర్శలు వచ్చాకే ఆ సంస్థ భారత ప్రభుత్వానికి క్షమాపణ చెప్పింది.

ఇప్పుడు ఈ రివోర్ట్ సంస్థ యాజమాన్యంపై దేశంలో పలు చోట్ల పోలిస్ స్టేషన్లో ఫిర్యాదులు నమోదు అయ్యాయి. అలాగే గతంలో దేవతామూర్తుల ఫోటోలను కూడా కొన్ని దేశాలు లోదుస్తులు ,బ్రాలపై ముద్రించిన విషయం తెలిసిందే. ఇక పోతే ఈ రష్యా కంపెని మన దేశంలో కూడా తన మద్యం బ్రాండ్ విక్రయాలు పెంచుకోవడానికి ఇలాంటి వివాదం చేసిందా అనే విషయం తెలియాలంటే వేచి చూడాల్సిందే.

దేశం కోసం పోరాడే నాయకుల ఫోటోలను,స్వాతంత్ర సమర యోధు ల ఫోటోలను వాణిజ్య ప్రయోజనాల కోసం ఆ నాయకుల విలువలకు భిన్నంగా ఉపయోగించడం ఎంతవరకు నైతికంగా సమర్థనీయం? ఈ తప్పుడు సంకేతాన్ని వారి త్యాగాల విలువ తెలియని భవిష్యత్తు తరాలు అనుసరిస్తే అది దేశాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది? పక్కా ఆర్థిక లాభాల కోసం ఫక్తు వ్యాపారవేత్తల్లా ప్రవర్తించే సంస్థలపై కట్టుదిట్టమైన చర్యలు ఇలాంటి సందర్భాల్లో తీసు కుంటే తప్ప ఈ ఘటనల పునరావృతం ఆగదు. గతాన్ని గమనిస్తే 2018 లో జరిగింది తర్వాత 2019 లో జరిగింది, అంతకువ ముందు నుండి కూడా జరుగుతూనే ఉందిబీ మళ్ళి ఇప్పుడు జరిగింది. ప్రజలను ఆకర్షించడానికి, వారిని కండిషన్ చేయడానికి ఇలాంటి ట్రిక్స్ వాడటాన్ని పూర్తీ స్థాయిలో వ్యతిరేకించాలి.

నెగెటివ్ పబ్లిసిటీతో మార్కెట్ ను పెంచుకునే సరికొత్త మార్కెటింగ్ టెక్నిక్ వాడుకలోకి వచ్చాక ఓ వైపు ఎంత వ్యతిరేకత తలెత్తుతున్నా కూడా ఇలాంటి వాటికి ఎక్కువమంది ఆకర్షించబడుతున్నారనేది కూడా కాదనలేని సత్యమే. ఇలాంటి చర్యలను ప్రభుత్వం ఇంకా సీరి య స్ గా తీసుకోవాలి.అలాంటి సంస్థలకు కఠిన శిక్షలు పడాలి. అప్పుడే ఇలాంటి పనికిమాలిన వ్యూహాలతో బిజినెస్ చేసే మనస్తత్వాలు మాయమవుతాయి.

# ఉక్రెయిన్ - రష్యా మారణహోమానికి మూడేళ్లు

■ లక్షల మంది సైనికులను కోల్పోయిన ఇరు దేశాలు ■ మిలియన్ల మందికి గాయాలు , పది మిలియన్లకు పైగా నిరాశ్రయులు ■ . ఆకలి కేకలను మించి వినిపించిన యుద్ధ నినాదాలు ■ ట్రంప్ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత యుద్ధ అంతానికి ప్రయత్నాలు ■ యుద్ధం చరమగీతం పాడడానికి నాలుగు మార్గాలు



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

24 ఫిబ్రవరి 2022న ప్రారంభమైన ఉక్రెయిన్పై రష్యా దాడులు పూర్తి యుద్ధంగా మారి మూడేళ్లు దాటుతున్న వేళ, ఈ యుద్ధ మారణహోమానికి ముగింపే కనిపించడం లేదు. గత 15 మా సాలుగా జరిగిన ఇజ్రాయిల్-పాలస్తీనా యుద్ధం కాల్పుల విరమణ, యుద్ధ ముగింపుకు అంగీకారం కుదరడం హర్షదాయకం. ఉక్రెయిన్ - రష్యా యుద్ధంలో ఇరు పక్షాలకు చెందిన లక్షల మంది సైనికులు, సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోగా, మిలియన్ల కొద్దీ గాయ పడడం, పది మిలియన్లకు పైగా ఉక్రెనియన్లు నిర్వాసితులుగా మార డంతో శరణార్థి శిబిరాల్లో అమానవీయ దుస్థితుల్లో బలవం తంగా ఊపిరి పీల్చుకుంటున్నారు. వివిధ అంచనాల ప్రకారం ఇప్పటి వరకు లక్ష వరకు ఉక్రెనియన్ బలగాలు చనిపోగా, 4 లక్షలకు పైగా గాయ పడ్డారు. అదే విధంగా కనీసం 1.5 లక్షల రష్యా బలగాలు ప్రాణా లను కోల్పోయారని తెలుస్తున్నది. రష్యా ఆక్రమించిన భూభాగాన్ని వెనక్కి తీసుకోవడానికి ఉక్రెయిన్, ఉక్రెయిన్ను ఆక్రమించాలని రష్యా తమ తమ పోరాటాలను ఉధృతంగా చేస్తున్నాయి. నేడు డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత యుద్ధ అంతానికి ప్రయత్నాలు చేస్తామని ప్రకటించడం చూస్తున్నాం.

**ఉక్రెయిన్ గత చరిత్ర - యుద్ధం ప్రారంభం:** 1700ల్లో రష్యా సామ్రాజ్య పాలనలో ఉన్న ఉక్రెయిన్ 1917లో రష్యా ఉద్యమంతోరష్యా సామ్రాజ్య పాలన నుంచి విముక్తమై 1922లో సోవియట్ యూనియన్లో భాగమై పోయింది. 1930ల్లో మిలియన్ల ఉక్తెనియన్లు కరువుకాటకాలతో ప్రాణాలను కూడా కోల్పోవడం జరిగింది. 1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కావడంతో ఉక్రెయిన్ స్వతంత్ర దేశంగా నిలబడింది. రష్యాలోని మెజారిటీ ప్రజలే కాకుండా పుతిన్ లాంటి నాయకులు కూడా ఉక్రెయిన్ తమ దేశంలో భాగమే అని భావించడంతో రెండు దేశాల మధ్య విభేదాలు రోజు రోజుకు పెరగడం, చివరకు 24 ఫిబ్రవరి 2022న రష్యా పూర్తి స్థాయి దాడి చేయడంతో యుద్ధం అనివార్యం అయ్యింది. 2019లో ఉక్రెయిన్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో పాటు అమెరికా, యూరోప్ దేశాల సహకారంతో యుద్ధం మారణహోమంగా మారింది. రష్యా పక్షాన చైనా, ఇరాన్, ఉత్తర కొరియాలు నిలవడంతో నువ్వా నేనా అనే రీతిలో మారణహోమం కొనసాగుతున్నది.


**సమీపంలో కానరాని యుద్ధ విరమణ ఆలోచనలు:**

నేడు ఉక్రెయిన్-రష్యా యుద్ధం కాల్పుల విరమణ లేదా ముగింపుకు రావాలంటే ఇరు పక్షాలను ఒక టేబుల్పై చర్చలకు కూర్చోబెట్టాల్సి ఉంది. ఇది చాలా కష్టసాధ్యమని ప్రస్తుత పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. ఈ యుద్ధానికి చరమగీతం పాడడానికి నాలుగు మార్గా లు కనిపిస్తున్నట్లు విశ్లేషిస్తున్నారు. వీటిలో యుద్ధం దీర్ఘకాలం కొన సాగడం, యుద్ధ తీవ్రత తగ్గడం, యూఎస్ యూరోప్ల సహకారంతో ఉక్రెయిన్ గెలవడం, లేదా రష్యా గెలుపు బాటన నిలవడం లాంటి పరిష్కార మార్గాలు కనిపిస్తున్నాయి. డొనాల్డ్ ట్రంప్ కూడా యుద్ధ ముగింపును కోరుతున్నప్పటికీ రష్యా ఆధిపత్యాన్ని అంగీకరించడం అసాధ్యమే. యూఎస్, యూరోప్ల మిలటరీ, ఆర్థిక సహకారంతో మాత్రమే ఉక్రెయిన్ పై చేయి సాధించగలదు.కాల్పుల విరమణ లేదా యుద్ధ విరమణ చర్చలకు ఉక్రెయిన్ అంగీకరిస్తున్నప్పటికీ ఈ ప్రతిపాదనలను రష్యా వ్యతిరేకిస్తున్నది.

ఎవరు పట్టు వారిది. యుద్ధ భూమిలో పోతున్న ప్రాణాలు ఇరువురివి. ఇరు దేశాలు పౌర సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. దౌత్య పరమైన ప్రతిపాదనలు ఆదిలోనే తుంచబడుతున్నాయి. జెలెన్స్కీ, పుతిన్లు మంకు పట్టు పట్టుకొని మారణహోమం చూస్తున్నారు. మరణాల లెక్కలను సవరించుకుంటున్నారు. ఆకలి కేకలను మించి యుద్ధ మోతలు మోగిస్తున్నారు. రష్యా గెలుపు పశ్చిమ దేశాలకు ఓటమితో సమానం. ఉక్రెయిన్ గెలుపు రష్యా-చైనాలకు తల వంపులు అవుతున్నది. యుద్ధం దీర్ఘకాలం కొనసాగితే మారణహోమ మరుభూమి తప్ప అభివృద్ధి ఆనందాలు కనిపించవు. యుద్ధం కొనసాగితే ఇరు దేశాల ప్రజలే కాకుండా ప్రపంచవ్యాప్త 840 కోట్ల ప్రజలు దాని దుష్ప్రభావ వేడికి ప్రభావితం అయ్యారు, అవుతూనే ఉంటారు. గాజా మారణోమ అంతానికి మార్గం దొరికినట్లు, రష్యా దండయాత్రకు కూడా ఓ పరిష్కారం సత్వరమే దొరకాలని కోరుకుందాం.

# ఉపాధి ఒకడుగు ముందుకు మూడడుగులు వెనక్కి

■ ఉపాధి ఊసే కనిపించని ఉత్పత్తి రంగం ■ సగటు భారతీయుడు ఆదాయం రూ. 11,973 మాత్రమే ■ ప్రభుత్వా పథకాలన్నీ దండగమారిగా మారుతున్న వైనం ■ స్వయం ఉపాధి రంగంలో స్త్రీలు ఆదాయం మరీ తక్కువ ■ బడాబాబుల బకాయిల పై నోరు మెదపని బ్యాంకులు ■ వారి బకాయి మాఫీల భారం సామాన్య జనంపైనే



డా. ముచ్చుకోట. సురేష్ బాబు, ద
9989988912

భారత దేశంలో 50 మంది స్వయం ఉపాధి రంగంలో ఉపాధి పొందుతున్నారు, ఇది ప్రపంచంలోనే అత్యధికమని ఐఎస్ఓ నివేదించింది. ఒకరి మీద ఆధారపడకుండా స్వయం ఉపాధి చూసుకోవాలని మన నేతలు నిత్యం చేసే ప్రచారాన్ని చూసి ఇది మంచిదే అని అనుకోడానికి లేదు. ఎందుకంటే భారతదేశంలో ముఖ్యంగా స్వయం ఉపాధి రంగం దారుణంగా ఉంది. స్వయం ఉపాధి రంగంలో స్థిరపడాలనుకునే వారికి సపోర్ట్ ఉండదు. ఉద్యమిమిత్ర, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, గోపాల మిత్ర, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, ప్రధానమంత్రి సంచాయిని యోజన అన్నీ దండగమారి పథకాలే. 2022 లెక్కల ప్రకారం ఉద్యోగం పొందిన భారతీయుడు సగటున నెలకు 19,000 రూపాయల వేతనం పొందుతుంటే, స్వయం ఉపాధి రంగంలో సగటు భారతీయుడు రూ. 11,973 మాత్రమే ఆదాయం పొందుతున్నారు. క్యాజువల్ కార్మికులు సగటున నెలకు కేవలం రూ. 8,267 మాత్రమే వేతనం పొందుతున్నాడు. ఇందులో కూడా స్త్రీ పురుషుల మధ్య తీవ్రమైన వ్యత్యాసం ఉంటుంది. ముఖ్యంగా స్వయం ఉపాధి రంగంలో స్త్రీలు ఆదాయం మరీ తక్కువగా వస్తుంది. వాస్తవానికి వారి కష్టాన్ని లెక్కించడం లేదు. భారతదేశంలో యువత ఆర్థిక కార్యకలాపాల్లో పాల్గొనే రేటు అంటే శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు (లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేటు) కూడా గణనీయంగా తగ్గిపోతుంది. 2000 సంవత్సరంలో ఈ రేటు 54 శాతం ఉండగా 2022 నాటికి 42 శాతానికి పడిపోయింది. శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు అంటే ఆర్థిక వ్యవస్థలో పనిచేస్తున్న 16-64 సంవత్సరాల వయస్సు గల శ్రామిక జనాభాలో ఉపాధి కోరుకునే వారి జనాభా శాతం. ఇది ఒక కీలకమైన ఆర్థిక సూచిక. గత రెండు దశాబ్దాలుగా ఇది గణనీయంగా పడిపోయింది. జనాభా లో కార్మికుల సంఖ్య కూడా 2000 సంవత్సరంలో 60.2 శాతం నుంచి 2022 నాటికి 52.9 శాతానికి పడిపోయింది. కార్మిక భాగస్వామ్య రేటు కూడా పురుషుల కన్నా మహిళల్లో ఎక్కువ పడిపోయింది. 2000 -2022 మధ్య పురుషుల్లో ఇది 8.1 శాతం పడిపోగా మహిళల్లో 14.4 శాతం పడిపోయింది. 2000 2019 సంవత్సరాల మధ్య మొత్తం ఉద్యోగాల్లో నైపుణ్యాలు గల ఉద్యోగాలు, పెరుగుతూ వచ్చాయి. ఈ కాలంలో మధ్యస్థాయి, ఉన్నత స్థాయి నైపుణ్యం గల ఉద్యోగాలు 5.1 శాతం నుంచి 9.6 శాతానికి పెరగగా తక్కువ నైపుణ్యం గల ఉద్యోగాలు 60.5 శాతం నుంచి 65.1 శాతం పెరిగాయి. నైపుణ్యం లేని ఉద్యోగాలు ఈ కాలంలో 34.4 శాతం నుంచి 25 శాతానికి తగ్గాయి. కానీ 2019-2022 మధ్య ఈ ధోరణి తిరగ బడింది. ఈ కాలంలో తక్కువ నైపుణ్యం గల ఉద్యోగాలు పెరుగుతూ, మధ్య, ఉన్నత స్థాయి నైపుణ్యం గల ఉద్యోగాలు తగ్గుతూ వచ్చాయి.

స్కిల్ ఇండియా పేరుతో యువతలో నైపుణ్యాలను పెంచుతున్నామని, వారిని యువ వ్యాపార వేత్తలుగా మారుస్తున్నారని కేంద్రంలో మోడీ ప్రభుత్వం చేస్తున్న ఊకదంపుడు ఉపన్యాసాల వెనుక డొల్లతనాన్ని క్షేత్రస్థాయిలో వాస్తవాలు ఎండగడుతున్నారు. యువకుల నైపుణ్యాలు పెంచి వారిని పారిశ్రామిక కార్మికులుగా తీర్చిదిద్దేందుకు దేశవ్యాప్తంగా ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (ఐటిఐ)లు నెలకొల్పారు. కానీ ఐటిఐ నుండి వస్తున్న తాము నిరుద్యోగులుగా, బికార్లుగా మారుతున్నా మనీ, ఉద్యోగాలు రావడం లేదని ఇటీవల దేశ వ్యాపితంగా జరిపిన ఒక సర్వేలో ఐటిఐ విద్యార్థులు వాపోయారు. రెండేళ్ల క్రితం ప్రధాని నరేంద్ర మోడీ దాదాపు 40 లక్షల మంది ఐటిఐ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ, నైపుణ్యం, పునః నైపుణ్యం, మరింత నైపుణ్యం అనేదే మీ మంత్రంగా ఉండాలి, గత ఎనిమిది సంవత్సరాల్లో ఐటీఐల్లో లక్షలాది సీట్లు పెంచాం, విద్యార్థులకు కొత్త ఉద్యోగావకాశాలు సృష్టించాం అని చెప్పారు. కానీ వాస్తవం దానికి పూర్తి భిన్నంగా ఉంది.

రెండేళ్లలో యువకులకు వృత్తి విద్య నేర్పిస్తే వారు పరిశ్రమలకు కావలసిన కార్మికులుగా ఉద్యోగాలు పొందుతారనీ, దాని వల్ల ఒకవైపు పరిశ్రమలకు నిపుణులైన కార్మికుల కొరత తీరుతుంది, మరోవైపు బాగా చదువుకున్న యువతలో నిరుద్యోగ సమస్య తీరుతుందనే ఉద్దేశంతో ఐటిఐలు నెలకొల్పారు. ప్రస్తుతం దేశ వ్యాపితంగా ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో దాదాపు 15,000 ఐటిఐలు ఉన్నాయి. పరిశ్రమలు నెలకొల్పినప్పుడు భూములు కోల్పోయిన వారి పిల్లలకు శిక్షణ ఇచ్చి ఆయా పరిశ్రమల్లో నియమించడం కోసం 1950వ దశకంలో వీటిలో అనేక ఐటిఐలను నెలకొల్పారు. కానీ ఈ రోజు ఐటిఐ చదివిన వారికి ఉద్యోగాలు వస్తాయన్న గ్యారెంటీ లేకపోవడంతో వాటిలో చేరడానికి అనేక మంది నిరాకరిస్తున్నారు. ఐటీఐలో ఫిట్టర్, ఎలక్ట్రిషియన్ ట్రేడ్ ప్రధానమైనవి. కానీ దేశవ్యాప్తంగా ఫిట్లర్ సీట్లు 71.5 శాతం, ఎలక్ట్రిషియన్ సీట్లు 64.8 శాతం సీట్లు ఖాళీగా ఉండిపోతున్నాయని నీతి ఆయోగ్ 2023 నివేదికలో తెలిపింది. మరోవైపు చిన్నతరహా పరిశ్రమలకు ప్రోత్సాహం కరువయ్యింది. బ్యాంకుల నుండి అరువు పుట్టాలంటే డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఉండాలి, సిబిల్ రేటింగ్ ఉండాలి, బ్యాంక్ అధికారులతో సత్సంబంధాలు ఉండాలి, లిక్విడ్ షూరిటీ ఉండాలి. దాదాపు ఎనభై శాతం దరఖాస్తులు తిరస్కరించ పడుతున్నాయి. ప్రజాధనంతో లావాదేవీలు జరిపే ఈ బ్యాంకులు బడా పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులతో బంధం ఉన్న వారికి లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేస్తున్నారు. వాటిని వసూళ్లు చేయలేక, కనీసం వారిని ప్రశ్నించడం కూడా చేతకాక ప్రజాధనాన్ని ప్రభుత్వం మాఫీ చేస్తున్నారు. సామాన్యుల విషయంలో బ్యాంకులు ప్రవర్తించే తీరు దారుణంగా ఉంటుంది. రైతులు, కిరాణా వ్యాపారస్తులు, చిన్న పారిశ్రామికవేత్తలు తాము చెల్లించాల్సిన వాయిదా సక్రమంగా లేకపోతే విరుచుకుపడే బ్యాంకులు బడాబాబుల పారు బకాయిల విషయంలో ఎందుకు నోరు మెదపలేదు. ప్రతి రోజూ కనీసం పది నుంచి ఇరవై వరకు చిన్న, మధ్య తరహా పరిశ్రమలను మూసివేస్తున్నట్టు లేదా వేలం వేస్తున్న ప్రకటనలు హిందూ పత్రికలో కనిపిస్తాయి. ఒక్క హిందూ దినపత్రిక దక్షిణ భారత ఎడిషన్లో నెలకు వెయ్యికి పైగా పరిశ్రమలకు ఉరితాడు వేస్తున్నట్టు బ్యాంకుల ప్రకటనలు కనిపిస్తాయి. మొత్తం ఆంగ్ల పత్రికల్లో ప్రకటనలు లెక్కిస్తే ఈ సంఖ్య 2000 కి తక్కువేమీ కాదు. కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం సూక్ష్మ, మధ్య తరగతి పరిశ్రమల తాము అందిస్తున్న సహకారం చాలా ఉందని, బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్, అనుపమ్ ఖేర్ ఫోటోతో పూర్తి పేజీ ప్రకటనలతో అప్పుడప్పుడు దేశంలోని అన్ని భాషలలో గొప్పగా చెబుతుంటుంది. సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు గొప్ప అవకాశం అంబుడ్స్మెన్ ఈ తరహా విధానమని, తక్షణ పరిష్కారానికి వినియోగించుకోవాలని రిజర్వు బ్యాంకు తరపున ప్రకటనలలో సారాంశంగా ఉంటుంది. పై ప్రకటనలలో వాగాడంబరం తప్ప చిన్న పరిశ్రమలు నెలకొల్పే వారికి ప్రోత్సాహకాలు ఏమీ లేవని తేలుతున్నది. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక ఓ లెక్క ప్రకారం 60 లక్షల చిన్న, మధ్య తరహా పరిశ్రమలు మూతకు గురైనట్టు సమాచారం. పెద్ద నోట్ల రద్దు, కోవిడ్ కారణంగా ఈ సంఖ్య తీవ్రంగా పెరిగింది. కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా వీరికి ఒరిగింది ఏమీ లేదు. స్వయంకృషితో పది మందికి ఉపాధి కల్పించేందుకు ముందుకు వచ్చి పరిశ్రమలు స్థాపిస్తున్న వారికి ప్రోత్సాహం కరువవుతున్నది.

## ఉక్రెయిన్లో 50 శాతం ఇస్తేనే సాయం..

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడుగా డోనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి తీవ్ర వివాదస్పద నిర్ణయాలతో తరచూ వార్తలల్లో నిలుస్తున్నారు. దుందుడుకు చర్యలతో పలు దేశాలకు చుక్కలు చూపిస్తున్నారు. గ్రీన్ ల్యాండ్ ను అమెరికాకు అమ్మివేయాలని ప్రతిపాదన తీసుకువచ్చారు. డెన్మార్క్తో గిల్లికజ్జాలు పెట్టుకున్నారు.. ఆ తర్వాత పనామా కాలువను అమెరికాకు ఇచ్చేయాలని ఆ దేశ అధ్యక్షుడుపై తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చారు ట్రంప్. మొన్నటికి మొన్న పాలస్తీనాలోని గాజాను బలవంతంగానైనా ఆక్రమించుకుంటామంటూ బహిరంగంగానే ప్రకటన చేసి సంచలనం సృష్టించారు. తన నిర్ణయాలతో ప్రపంచ దేశాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ట్రంప్.. తాజాగా గత మూడేళ్లుగా రష్యాతో అలుపెరగని పోరాటం చేస్తున్న ఉక్రెయిన్కు బిగ్ షాక్ ఇచ్చారు.


ఖనిజాలపై 50 శాతం హక్కులు: ఉక్రెయిన్కు అమెరికా సహాయం అందించాలంటే తమ డిమాండ్స్ తీర్చాల్సిందే అంటూ ఆదేశ అధ్యక్షుడు జెలెన్స్కీ ముందు ప్రతిపాధనలు పెట్టారు డోనాల్డ్ ట్రంప్. ఇది ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఉక్రెయిన్లోని అరుదైన ఖనిజాలపై అమెరికాకు 50% యాజమాన్యపు హక్కులు కల్పించాలనే విషయాన్ని వాషింగ్టన్ సూచించింది. రష్యాతో శాంతి ఒప్పందం కుదిరితే, ఆ ఖనిజాలను రక్షించేందుకు ఉక్రెయిన్లో అమెరికా సైన్యాన్ని మోహరించేందుకు కూడా సిద్ధంగా ఉందని పేర్కొంది. ఇప్పటి వరకు అందించిన బిలియన్ల డాలర్ల సాయం , ఆయుధ సరఫరాకు ప్రతిఫలంగా ఉక్రెయిన్ తిరిగి చెల్లించాల్సిన రీతిగా ఆమెరికా ఈ అరుదైన ఖనిజాల్లో యాజమాన్య హక్కులను కోరుతున్నట్లు అధికారులు తెలిపారు.

జెలెన్స్కీ అంగీకరించేనా? ఈ నేపథ్యంలోనే ఈ ప్రతిపాదనను అమెరికా ఆర్థిక కార్యదర్శి స్కాట్ బెసెంట్ కీవ్లో ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీకు ఒక ముసాయిదా ఒప్పంద రూపంలో అందజేశారు. అయితే ఈప్రతిపాదన పత్రాలపై జెలెన్స్కీ వెంటనే సంతకాలు చేయలేదు. ఈ ప్రతిపాదనపై సమగ్రంగా సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని, సంబంధిత అధికారులతో సంప్రదించిన తర్వాత నిర్ణయం తీసుకుంటానని ఆయన తెలిపారు. ఉన్న ఈ అరుదైన ఖనిజాల విలువ దాదాపు 500 బిలియన్ డాలర్ల ఉంటుందని అంచనా. అమెరికా ప్రతిపాదనలకు ఉక్రెయిన్ సూత్రపాయంగా అంగీకరించిందని ఇటీవల ట్రంప్ పేర్కొన్నారు. అయితే వీటిపై ఇంకా అధికారికంగా నిర్ణయం తీసుకోకపోయినా, దీనిని సంబంధించిన చర్చలు కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు. రష్యా ఆక్రమిత ప్రాంతాల్లో ఖనిజాలు: ఉక్రెయిన్లో ఉన్న అరుదైన ఖనిజాలు చాలా భాగం ప్రస్తుతం రష్యా సైనికుల అధీనంలో ఉన్న ప్రాంతాల్లోనే ఉన్నాయని అమెరికా పేర్కొంటుంది. అటు తమ ముఖ్యమైన వనరులను అమెరికా మద్దతుకు ప్రతిఫలంగా వినియోగించాలని భావిస్తున్నట్లు ఉక్రెయిన్ వెల్లడించింది.



# ఢిల్లీలో భూ ప్రకంపనలు..

- సోమవారం తెల్లవారుజామున 5.35 గంటల కు ఘటన
- భయంతో వీజదులలో పరుగులు.. తీసిన జనం
- ఉత్తర భారత రాష్ట్రాల్లో కూడా భూప్రకంపనల తీవ్రత
- మళ్లీ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందన్న ప్రధాని మోడీ



ఢిల్లీః దేశరాజధాని ఢిల్లీలో ఉదయం మరోసారి భూప్రకంపనలు సంభవించాయి. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.3గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ తెలిపింది. ఒక్కసారిగా కంపించడంతో ప్రజలకు ఆందోళనకుగురయ్యారు.వివరాల్లోకి వెళ్తే..

దేశ రాజధాని ఢిల్లీలో స్వల్ప భూప్రకం పనలు భయాందోళనకు గురిచేశాయి. సోమవారం తెల్లవారుజామున 5.35 గంటల సమయంలో ఢిల్లీ-ఎన్సిఆర్ ప్రాంతంలో ప్రకంపనలు వచ్చాయి. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.3గా నమోదు అయినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ తెలిపింది. భూప్రకంపనలు రావడంతో స్థానికులు భయాం దోళనకు గురయ్యారు. ఒక్కసారి ఇళ్లనుంచి బయటకు పరుగులు తీశారు.

భూకంపం తీవ్రతకు ఇంట్లోని వస్తువులు కదిలిన దృశ్యాలను ఢిల్లీ వాసులు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రకంపనలు దాటికి ఇంట్లోని వస్తువులు, ఫ్యాన్లు ఊగుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఢిల్లీలో ఎన్సిఆర్ ప్రాంతంలో తరచూ భూప్రకంపనలు చోటుచేసుకుంటాయి. కేవలం ఢిల్లీలో మాత్రమే కాదు.. ఉత్తర భారత రాష్ట్రాల్లో కూడా భూప్రకంపనల తీవ్రత కనపించినట్లు నివేదికలు పేర్కొన్నాయి.ఈ భూకంప కేంద్రం లోతు కేవలం 5 కిలోమీటర్లు మాత్రమేనని.. నేషనల్ సెంటర్ సీస్మోలజీ స్పష్టం చేసింది. రాజధాని ఢిల్లీ ఎన్సిఆర్ ప్రాంతంలోని నోయిడా, గ్రేటర్ నోయిడా, ఘజియాబాద్, గురుగాం ప్రాంతాల్లో భూమి కంపించినట్లు వెల్లడించింది.

కాగా ఢిల్లీలో భూప్రకంపనలపై ప్రధాని మోడీ స్పందించారు. ప్రజలంతా ప్రశాంతంగా ఉండాలని సూచించారు. తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మళ్లీ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అధికారులు పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారని వెల్లడించారు.

# రైల్వే స్టేషన్లలో ఇక 'హోల్డింగ్ జోన్స్'..!

- కీలక సమయాల్లో రద్దీని నియంత్రించేలా ప్రత్యేక జోన్లు ఏర్పాటు
- సిద్ధమైన రైల్వేశాఖ అధికారులు

దిల్లీ: దేశ రాజధానిలోని న్యూదిల్లీ రైల్వేస్టేషన్లో గత శనివారం జరిగిన తొక్కిసలాట ఘటన యావత్ దేశాన్ని తీవ్రంగా కలచివేసింది. కుంభమేళా కోసం ప్రయాగ్రాజ్కు వెళ్లే ప్రయాణికులు పోటెత్తడంతో ఈ ఘటన (%ణవశ్రీష్ట్రఱ ర్ఖుఎజూావసవ%) చోటుచేసుకుంది. రైలు వద్ద, ప్లాట్ఫాంపై గందరగోళంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో రైల్వేశాఖ (%ఘఱశ్రీఱఙఎ వీఱఅ-ఱర్‌తీఎ%) కీలక నిర్ణయం తీసుకుంది. స్టేషన్లలో రద్దీ నియంత్రణ కోసం ప్రత్యేక హోల్డింగ్ జోన్ను ఏర్పాటుచేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి.

దేశవ్యాప్తంగా అత్యధిక ట్రాఫిక్ ఉండే 60 రైల్వేస్టేషన్లలో ప్రయాణికుల రద్దీని (%జతీశీఒం%) నియంత్రించేందుకు శాశ్వత హోల్డింగ్ ప్రాంతాల ను నిర్మించాలని కేంద్రం నిర్ణయించినట్లు సమాచారం. అంతేగాక, రద్దీ నియంత్రణ, విపత్తు నిర్వహణ కోసం కృత్రిమ మేధను వినియోగించనున్నట్లు సదరు కథనాలు వెల్లడించాయి. దీనిపై అవగాహన కల్పించేందుకు స్థానిక అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారట. ఈ హోల్డింగ్ ఏరియాల వద్దకు ప్రయాణికులు వెళ్లేందుకు వీలుగా సెపరేటర్లు, గుర్తులు ఏర్పాటుచేయనున్నట్లు తెలుస్తోంది.

**రైలు, ప్లాట్ఫాంపై గందరగోళంతోనే తొక్కిసలాట**

న్యూదిల్లీ రైల్వేస్టేషన్లో గత శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటనలో 18 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. కుంభమేళాకు వెళ్లే వారితో రైల్వేస్టేషన్లోని 14, 15వ ప్లాట్ఫాంలు కిక్కిరిసిపోయి ఉన్నాయి. 14వ నంబరు ప్లాట్ఫాం పైకి ప్రయాగ్రాజ్ ఎక్స్ప్రెస్ రావాల్సిఉంది. అదే సమయంలో ప్రయాగ్రాజ్ స్పెషల్ రైలు 12వ నంబరు ప్లాట్ఫాంపైకి వస్తోందని రైల్వేస్టేషన్లో ప్రకటన వెలువడిందని, దీంతో ప్రయాగ్రాజ్ ఎక్స్ప్రెస్ అదే అనుకొని జనమంతా 12వ నంబరు ప్లాట్ఫాం పైకి వెళ్లాలని ఒక్కసారిగా తోసుకుంటూ వచ్చారు.



అదే సమయంలో 14వ నంబరు ప్లాట్ఫాం పైకి భారీగా వస్తున్న జనం జారి వారిపై పడటంతో తొక్కిసలాట జరిగిందని రైల్వే బోర్డు సమాచార విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు. ఈ ఘటనపై రైల్వేశాఖ ఉన్నతస్థాయి దర్యాప్తు చేపట్టింది.

# ఆదాయంలో నంబర్ వన్ బీజేపీ

- ఏడిఆర్ కీలక నివేదిక వెల్లడి
- 2023-24లో కమలం పార్టీకి రూ.4,340.47 కోట్లు
- కాంగ్రెస్ ఆదాయం రూ.1,225.12 కోట్లు
- ఆర్టీఐ దరఖాస్తుతో బైట పడిన వాస్తవాలు




న్యూఢిల్లీ : భారత్లో అత్యధిక ఆదాయాన్ని ఆర్జించిన జాతీయ పార్టీ బీజేపీ నిలిచింది. దేశంలోని జాతీయ పార్టీలు 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన ఆదాయాల వివరాలతో 'అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ ఒక నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం 2023-24లో బీజేపీకి ఏకంగా రూ.4,340.47 కోట్ల ఆదాయం వచ్చింది.

భారత్లోని ఆరు జాతీయ పార్టీల మొత్తం ఆదాయంలో 74.57 శాతానికి సమానమైన ఆదాయాన్ని ఒక్క బీజేపీయే సంపాదించింది. కమలదళం తమ ఆదాయంలో కేవలం 50.96 శాతం (రూ.2,211.69 కోట్లు) నిధులనే ఖర్చు చేసింది. ఇదే వ్యవధిలో కాంగ్రెస్ పార్టీకి రూ.1,225.12 కోట్ల ఆదాయం రాగా, 83.69 శాతం (రూ.1,025.25 కోట్లు) నిధులను ఖర్చు చేసింది.

2023-24లో జాతీయ పార్టీలకు వచ్చిన విరాళాల ఆదాయంలో సింహభాగం ఎన్నికల బాండ్ల రూపంలోనే వచ్చింది. ఎన్నికల బాండ్ల ద్వారా బీజేపీకి అత్యధికంగా రూ.1,685.63 కోట్లు, కాంగ్రెస్కు రూ.828.36 కోట్లు, ఆమ్ ఆద్మీ పార్టీకి రూ.10.15 కోట్ల విరాళాలు అందాయి. ఈ మూడు జాతీయ పార్టీలకు ఎన్నికల బాండ్ల ద్వారా రూ.2,524.13 కోట్ల డొనేషన్లు వచ్చాయి. బీజేపీ, కాంగ్రెస్, ఆప్ల మొత్తం ఆదాయంలో 43.36 శాతం ఎన్నికల బాండ్ల రూపంలోనే సమకూరింది. అయితే ఎన్నికల బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలు విరాళాలను సేకరించే పద్ధతి అమలును నిలుపుదల చేస్తూ 2024 సంవత్సరం మే నెలలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది.

**ఏడీఆర్ ఆర్టీఐ దరఖాస్తుతో వెల్లడి**

ఎన్నికల బాండ్ల విరాళాల వివరాలను కోరుతూ ఏడీఆర్ సంస్థ దాఖలు చేసిన సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) దరఖాస్తుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమాధానమిచ్చింది. దీని ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరంలో వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల బాండ్ల ద్వారా వచ్చిన రూ.4,507.56 కోట్ల విరాళాలను నగదుగా మార్చుకున్నాయి.

ఇందులో అత్యధికంగా రూ.2,524.13 కోట్లను(55.99 శాతం) జాతీయ పార్టీలే విత్డ్రా చేసుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా రూ.619.67 కోట్లను పాలనా వ్యవహారాలు, సాధారణ ఖర్చుల కోసం రూ.340.70 కోట్లను వెచ్చించింది. సీపీఎం తమ పార్టీపరమైన పాలనా వ్యవహారాలు, సాధారణ ఖర్చుల కోసం రూ.56.29 కోట్లను వెచ్చించింది. ఉద్యోగుల కోసం రూ.47.57 కోట్లను ఖర్చు చేసింది.

**విరాళాలు, ఆర్థిక సాయాల ద్వారా**

2023-24 ఆర్థిక సంవత్సరంలో విరాళాలు, ఆర్థిక సాయాల ద్వారా దేశంలోని జాతీయ పార్టీలకు రూ.2,669.87 కోట్లు సమకూరాయి. ఇందులో కాంగ్రెస్కు రూ.58.56 కోట్లు, సీపీఎంకు రూ.11.32 కోట్లు వచ్చాయి. సీపీఎం, కాంగ్రెస్, బీజేపీల విరాళాలకు సంబంధించిన ఆడిట్ నివేదికలు సగటున 12 నుంచి 66 రోజులు ఆలస్యంగా కేంద్ర ఎన్నికల సంఘానికి అందాయి. జాతీయ స్థాయి రాజకీయ పార్టీల ఖర్చుల్లో ఎక్కువ భాగం ఎన్నికల వ్యయాలు, పాలనాపరమైన ఖర్చులే ఉండటం గమనార్హం.

## గురువారం ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం



న్యూఢిల్లీః ఢిల్లీ సీఎం ఎంపికపై ఉత్కంఠ ఇంకా కొనసాగుతోంది. ఢిల్లీ తదుపరి సీఎం ఎవరన్నది బీజేపీ ఇంకా ప్రకటించలేదు. ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ఎవరు? మాజీ సీఎం కుమారుడి కుర్చీ లభిస్తుందా? బీజేపీ హైకమాండ్ మహిళలకు ఛాన్స్ ఇస్తుందా? ఇప్పటివరకు రేసులో అరడజను మంది నేతలున్నారా? కమలనాథుల మదిలో ఏముంది? చివరివరకు గోప్యంగా ఉంచుతారా? నేతల్లో టెన్షన్ కంటిన్యూ అవుతుందా? బీజేఎల్పీ సమావేశం వరకు ఈ సస్పెన్స్ కొనసాగుతుందా? అవుననే అంటున్నారు నేతలు.అయితే, గురువారం ఢిల్లీ సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుందని విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. నగరంలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో భారీ స్థాయిలో ఈ కార్యక్రమం నిర్వహించేందుకు బీజేపీ యోచిస్తోందని తెలిసింది. ఈ దిశగా కొత్తగా ఎన్నికైన బీజేపీ నేతలు బుధవారం సమావేశమైన సీఎల్పీ నేతను ఎన్నుకోనున్నారటజాతీయ మీడియా కథనాల ప్రకారం, ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్ అమెరికా పర్యటనలను ముగించుకుని వచ్చే వరకూ ఢిల్లీలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు పార్టీ వాయిదా వేసింది. దాదాపు మూడు దశాబ్దాల తరువాత ఢిల్లీలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఆప్ను మట్టికరిపించి విజయం సాధించింది. ప్రస్తుతం ఢిల్లీ ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఆతిషి కొనసాగుతున్నారు.

ఇక సీఎం ప్రమాణస్వీకారం కోర్డినేటర్లుగా వినోద్ తావ్డే, తరుణ్ చుగ్లను నియమించింది అధిష్ఠానం. ఫిబ్రవరి 20న ముఖ్యమంత్రి,మంత్రివర్గ ప్రమాణ స్వీకారం ఉండవచ్చని పార్టీ వర్గాల మాట. వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించాలని భావిస్తోంది. దాదాపు 12,000 మంది హాజరవుతారని అంచనా వేస్తోంది.

**రేసులో నేతలు వీరే :** ఇక ముఖ్యమంత్రి రేసులో పర్వేష్ వర్మ(న్యూ ఢిల్లీ), రేఖా గుప్తా (షాలిమార్ బాగ్), విజేందర్ గుప్తా (రోహిణి), సతీష్ ఉపాధ్యాయ్ (మాల్వియా నగర్), ఆశిష్ సూద్ (జనక్పురి), పవన్ శర్మ (ఉత్తమ్ నగర్), అజయ్ మహావార్ (ఘోండా)ఉన్నట్లు తెలుస్తోంది.

**యూపీ ఫార్ములానే :** వీరిని కాకుండా యూపీలో అనుసరించిన ఫార్ములాను తెరపైకి తెస్తుందా అనే వార్తలూ లేకపోలేదు. ఎంపీగా ఉన్న యోగిని యూపీ ముఖ్యమంత్రిగా ఎంపిక చేసి అందరికీ షాకిచ్చింది మోదీ టీమ్. ఛత్తీస్గఢ్, ఒడిషాలోని అదే ఫార్ములాను ఫాలో అయ్యిందని గుర్తు చేస్తున్నారు. రేపటి రోజున ఢిల్లీలో అదే పద్ధతిని అనుసరించవచ్చని అంటున్నారు కొందరు బీజేపీ పెద్దలు.

**రంగంలోకి దిగిన ఆప్ :** మరోవైపు ఢిల్లీకి ముఖ్యమంత్రిని నియమించడంలో బీజేపీ డిలే చేయడంపై విమర్శలు ఎక్కుపెట్టింది ఆమ్ ఆద్మీ పార్టీ. బహుశా ఆ పార్టీలో అంతర్గత వర్గ పోరు ఉందని ఆరోపించింది. పాలన కంటే అధికార పోరాటాలకు బీజేపీ అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించారు ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్. ఆ పార్టీ దృష్టి ఎప్పుడూ పాలనపై లేదన్నారు.ల ఇక నరేంద్ర మోదీ భారత్కు తిరిగొచ్చిన అనంతరం అమిత్ షా, పార్టీ చీఫ్ జేపీ నడ్డాతో సమావేశమవుతారు. ఆ తరువాత ఢిల్లీ పార్టీ నాయకత్వంతో కూడా సమావేశమై ముఖ్యమంత్రి ఎంపికపై తుది నిర్ణయం తీసుకుంటారు. ముఖ్యమంత్రి ఎవరైనప్పటికీ ప్రమాణస్వీకార కార్యక్రమం మాత్రం భారీ స్థాయిలో ఉంటుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. పార్టీకి చెందిన సుమారు 200 మంది ప్రస్తుత, మాజీ ఎంపీలు, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రుల, రాష్ట్రాల నేతలు, కార్యకర్తల సమక్షంలో అట్టహాసంగా ఈ కార్యక్రమం జరగనుందని సమాచారం.ఇక ఢిల్లీ కొత్త ప్రభుత్వంలో సభ్యులకు సంబంధించి మొత్తం 15 మంది నేతలతో ఓ జాబితా సిద్ధమైనట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రులు, అసెంబ్లీ స్పీకర్ ఎంపిక ఈ జాబితా నుంచే జరుగుతుందని జాతీయ మీడియా చెబుతోంది. ఫలితంగా ఎనిమిది మంత్రులతో ఢిల్లీ కేబినెట్ కూర్పు ఉంటుందట. ఇక ఎన్నికల్లో ఆప్ అధినేత కేజ్రీవాల్పై గెలిచిన పర్వేశ్ వర్మనే ఢిల్లీ పీఠం వరించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే, పార్టీ ఢిల్లీ యూనిట్ నేత వీరేంద్ర సచ్దేవ, దివంగత సుష్మా స్వరాజ్ కుమార్తె బాసురీ స్వరాజ్, బ్రాహ్మణవర్గానికి చెందిన బీజేపీ నేత సతీశ్ ఉపాధ్యాయ్ కూడా సీఎం రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70 స్థానాలకు గాను బీజేపీ 48 సీట్లల్లో విజయం కేతనం ఎగరవేసిన విషయం తెలిసిందే.

# మన ఆలోచన వేదిక ఆధ్వర్యంలో బీసీ సదస్సులు

- బీసీ కులాలను చైతన్యం చేసేందుకు కంకణం కట్టుకున్న కటకం నర్సింగరావు
- యాదగిరిగుట్టలో రెండు రెండు రోజులు మేధో మదనం
- ముఖ్య అతిథిగా బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు
- కులాల వారిగా 20 కులాల వారు హాజరు
- శిక్షణ తరగతులు, సభలు, సమావేశాలు
- ఇప్పటి వరకు బీసీలకు జరిగిన అన్యాయంపై వాస్తవాల వివరణ
- భవిష్యత్తు కార్యచరణ పై చైతన్య కార్యక్రమాలు
- భవిష్యత్తులో బీసీ ఉద్యమాన్ని మరింత పటిష్టం చేసేందుకు వ్యూహం
- మన ఆలోచన వేదిక కార్యక్రమాలకు ఆకర్షితులవుతున్న బీసీలు
- రాజ్యాధికారంమే లక్ష్యంగా ముందుకు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న బీసీ ఉద్యమం నేపథ్యంలో మన ఆలోచన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు బీసీలను ఆకర్షితులను చేస్తుంది. ఇప్పటివరకు బీసీలకు జరిగిన అన్యాయంపై వివరిస్తూనే భవిష్యత్తు కార్యాచరణలో అన్ని బీసీ కులాల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్న సదుద్దేశంతో ముందుకు కొనసాగిస్తున్నారు. మన ఆలోచన వేదిక ఆధ్వర్యంలో బిజెపి సీనియర్ నాయకులు కటకం నర్సింగరావు చేస్తున్న ఈ ఆలోచనత్మక పోరాటానికి మన ఆలోచన అనే నామకరణం చేశారు. మన ఆలోచన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీ చైతన్య కార్యక్రమాలకు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు తో సహా ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీ ల ప్రొఫెసర్లతో పాటు జర్నలిస్టులు, మేధావులు, ఉద్యమకారులు హాజరై మన ఆలోచన వేదిక కార్యక్రమాలకు సహకరిస్తున్నారు. మన ఆలోచన వేదిక ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట లో 2 రోజుల, శిక్షణ శిబిరం (మేధోమధనం) నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20 బీసీ కులాల నుండి 176 మంది బీసీలలో ఉన్న మేధావులు, విద్యావేత్తలు, బీసీ ఉద్యమ కారులు, రిటైర్డ్ ఉద్యోగులు, పాల్గొనడం జరిగింది దానికి అనుగుణంగా ప్రతిరోజు ఒకటి లేదా రెండు బీసీ కులాల ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 11కులాల నుండి దాదాపు 559బిమంది పాల్గొని విజయవంతం చేశారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహం తో తెలంగాణ లో ఉన్న అన్ని బీసీ కులాలని కలుపుకొని త్వరలోనే ఒక పట్టిష్టమైన వ్యవస్థ నిర్మిణంతో ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. మన ఆలోచన ప్రధాన కార్యాలయ%శీ%లో, మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు అధ్వర్యంలో జరిగిన, సగర (ఉప్పర) కులస్తుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. చిలుక శ్రీకాంత్ సాగర్, సభా అధ్యక్షులు వడ్డేపల్లి దశరథ సాగర్, దొంత ఆనందం, మర్క సతీష్ సాగర్ అధ్యక్షులు (సగర సంఘం రంగారెడ్డి జిల్లా), ఆలేటి యాదగిరి, (అడ్వొకేట్), బాల్గురి అమరేందర్ సాగర్ అధ్యక్షులు ఎల్బీనగర్ సగర సంఘం), నాగరాల నారాయణ సాగర్, విజ్ఞానంద్ సాగర్, వడ్డేపల్లి వెంకటేశ్వర్లు సాగర్, నంగునూరి సురేష్ సాగర్, సగర (ఉప్పర) కుల మేధావులు, విద్యావేత్తలు, బీసీ ఉద్యమ కారులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో, సభా అధ్యక్షులు, రాపర్తి రవీందర్, గడ్డం నరసింహ సార్, దొంత ఆనందం, దేవేందర్ జీ, రాసమళ్ళ బాలకృష్ణ, ఆమంచ అంజయ్య, ఉప్పల బాలరాజు, జంపాలా రాజేశం, అందె పాటి రమేశ్ కుమార్ , బాలరాజు గద్వాల, గడాల మధు, నాయి బ్రాహ్మణ, కుల మేధావులు, విద్యావేత్తలు, బీసీ ఉద్యమకారులు పాల్గొన్నారు. నాయి బ్రాహ్మణ కులస్తుల సమావేశం విజయవంతం చేశారు. మన ఆలోచన ఆధ్వర్యంలో గత కొంత కాలంగా బీసీ కులవృత్తులలలో ఉన్న మేధావులు, విద్యావేత్తలు, బీసీ ఉద్యమ కారులతో, రిటైర్డ్ ఉద్యోగులతో, అనేక సమావేశాలు నిర్వహించారు. ఆదివారం మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యం లో వివిధ కులాల ముఖ్య సభ్యుల తొ జరిగిన ఒరియంటేషన్ క్లాసులో గడ్డం నరసింహ, దొంత ఆనందం, తడక యాదగిరి, గుండ్ల ఆంజనేయులు గౌడ్, పూస నరసింహ గంగపుత్ర, ఎనబోలు శ్రీనివాస్ ముదిరాజ్, బచనబోయిన శ్రీనివాస్ యాదవ్, వడ్డేపల్లి దశరథ్, ఏలే పురెంధర్, బాలరాజు నాయి, దుర్గయ్య గౌడ్, ఐయిలి వెంకన్న గౌడ్, వేముల కొండల్ గౌడ్, కె.వి గౌడ్, చీమల శ్రీనివాస్ యాదవ్, బొంగు వెంకటేశ్ గౌడ్, నరహరి చారి, పెద్దఉర బ్రమయ్య రజక, గంగపుత్ర శంకర్, కైరంకొండ నర్సింగ్ గంగపుత్ర, గోద మల్లికార్జున్ గౌడ్, నాంపల్లి రవి ప్రజాపతి, మహంకాళి సద శివుడు, వివిధ కుల సంఘల ప్రముఖులు, మేధావులు, బీసీ ఉద్యమ కారులు పాల్గొని ప్రసంగించారు. అలాగే బొమ్మగాని ధర్మభిక్షం 103 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిచడం నిర్వహించారు.

# రేపు కేంద్ర కేబినెట్ భేటీ

### కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్



న్యూఢిల్లీః ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం కేంద్ర కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రధాని మోడీ ఇటీవల రెండు దేశాల పర్యటనకు వెళ్లొచ్చారు. ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు వెళ్లి వచ్చారు. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. వాణిజ్య యుద్ధం ప్రకటించారు. దీనిపై ప్రధాని మోడీ చర్చించినా ప్రయోజనం లేకుండా పోయింది. ట్రంప్ నిర్ణయాల వల్ల దేశీయ స్టాక్ మార్కెట్ తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొంటోంది. ఈ అంశాలు కూడా సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# మహా కుంభమేళాలో మళ్లీ మంటలు

- 30 రోజుల్లో ఏడోసారి అగ్నిప్రమాదం..
- నిమిషాల వ్యవధిలోనే మంటలార్పిన అగ్నిమాపక సిబ్బంది
- అప్పటి కే పూర్తిగా కాలి బూడిదైపోయిన అయోధ్య ధామ్లోని లవకుష్ ఆశ్రమం
- భద్రతా సిబ్బంది అవసరమైన వస్తువులు మంటల పాలు

ప్రయాగ్ రాజ్ : ఉత్తరప్రదేశ్లో జరుగుతున్న మహా కుంభమేళా ప్రయాగ్రాజ్లో మరోసారి అగ్నిప్రమాదం భయాందోళనలు సృష్టించింది. మహాకుంభ్ ప్రాంతంలోని పలు చోట్ల మంటలు చెలరేగాయి. సెక్టార్ 18, 19 మధ్య ఉన్న అనేక మండపాలు అకస్మాత్తుగా మంటల్లో చిక్కుకున్నాయి. అగ్నిప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని చెబుతున్నారు. మంటలను పూర్తిగా అదుపు చేశామని పరిపాలన వర్గాలు చెబుతున్నాయి. కల్పవాసీలు ఖాళీ చేసిన కొన్ని పాత గుడారాలలో మంటలు చెలరేగాయి. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలిసింది. పూర్తి వివరాల్లోకి వెళితే..

సమాచారం ప్రకారం, మహా కుంభమేళా సందర్భంగా సెక్టార్ 19లోని మోరి మార్గ్లో మంటలు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలోనే అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో రంగంలోకి దిగారు. ముందుగా అక్కడ్నుంచి జనాలను క్షేమంగా తరలించారు. అయితే అప్పటికి అయోధ్య ధామ్లోని లవకుష్ ఆశ్రమం పూర్తిగా కాలి బూడిదైపోయింది. సాయంత్రం 5.45 గంటలకు షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు



చెలరేగాయని చెబుతున్నారు. ఫైర్ సిబ్బంది వచ్చే లోగా, అప్పటికి రెండు టెంట్లు కాలిపోయాయి. మంటల కారణంగా అక్కడ ముందుగానే ఉంచిన భద్రతా సిబ్బందికి అవసరమైన వస్తువులు కూడా కాలిపోయాయి.ఈ సంఘటన తర్వాత, సెక్టార్ 18లోని హరిశ్చంద్ర మార్గ్లో ఉన్న గణేష్ ధామ్ ఉజ్జయిని ఆశ్రమం బాబా త్రిలోచన్ దాస్ ఖాళీగా ఉన్న టెంట్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. కానీ అప్పటికే రెండు టెంట్లు కాలిపోయాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగానే పోలీస్ క్యాంప్లో అగ్నిప్రమాదం జరిగిందని చీఫ్ ఫైర్ ఆఫీసర్ ప్రమోద్ కుమార్ శర్మ తెలిపారు. సాధువు శిబిరంలో అగ్నిప్రమాదానికి కారణం తెలియరాలేదని చెప్పారు. జరిగిన ప్రమాదంలో ఆస్తినష్టం మినహా ఎలాంటి ప్రాణనష్టం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

**మహా కుంభమేళా30 రోజుల్లో జరిగిన అగ్నిప్రమాదాలు..**

2025 జనవరి 19న మొదటిసారి అగ్నిప్రమాదం జరిగింది. గీతా ప్రెస్ క్యాంప్ అగ్నిప్రమాదానికి గురైంది. జరిగిన అగ్నిప్రమాదంలో 150కు పైగా కుటుంబాలు ప్రభావితమయ్యాయి.


2025 జనవరి 30న ఛత్నాగ్ ఘాట్ వద్ద టెంట్ సిటీలో మంటలు చెలరేగి, దాదాపు పది టెంట్లు దగ్ధమయ్యాయి.

2025 ఫిబ్రవరి 7వ తేదీన శంకరాచార్య మార్గ్ లోని సెక్టార్ 18లో మంటలు చెలరేగాయి.

2025 ఫిబ్రవరి13 తేదీన కూడా మహాకుంభమేళా ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగింది.

2025 ఫిబ్రవరి 15న సెక్టార్ 18లో అగ్నిప్రమాదం జరిగింది. అదృష్టవశాత్తూ ఆయా ప్రమాదాల్లో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు.

2025 ఫిబ్రవరి 17న, సెక్టార్ 8లో రెండు చోట్ల మంటలు చెలరేగాయి. సెక్టార్ 18లోని బజరంగ్దాస్ మార్గ్లో అగ్నిప్రమాదం జరిగింది.




**గులియన్ బారే సిండ్రోమ్ తెలుగు రాష్ట్రాల ప్రజలను వణికిస్తోంది. ఇప్పటికే తెలంగాణలో ఒకరిని బలితీసుకున్న ఈ వ్యాధి.. తాజాగా ఏపీలోనూ ఒకరు చనిపోవడం టెన్షన్ పుట్టిస్తోంది. 13 రోజుల పాటు చికిత్స పొందిన బాధితురాలు.. పరిస్థితి విషమించడంతో ఆదివారం కన్నుమూసింది. అటు శ్రీకాకుళం జిల్లాలోనూ ఈ వ్యాధిబారిన పడి ఆరేళ్ల చిన్నారి మృతి చెందటంతో ఆందోళన సర్వత్రా కనిపిస్తోంది. మరిన్ని వివరాలలోకి వెళితే...**

గులియన్ బారీ సిండ్రోమ్. దేశాన్ని, తెలుగు రాష్ట్రాలను కలవర పెడుతున్న పేరు ఇది. లేదు, రాదు అనుకుంటూ ఉండగానే ఈ అరుదైన వ్యాధి అన్నిచోట్ల చుట్టేస్తుండడమే అందుకు కారణం. ఒక్కొక్కటిగా నమోదవుతున్న మరణాలు కూడా భయాందోళనల్ని మరింత పెంచుతున్నాయి. నిజానికి ఇదేం కొత్తది కాదు. ఎప్పట్నుంచో ఉన్నదే. కానీ అప్పట్లో లక్షలో ఒకరికో ఇద్దరిపైనా దాడిచేసేది ఇప్పుడు భారీగా విస్తరిస్తోంది. పెరుగుతున్న కేసులు వెంటిలేటర్ల వరకు వెళ్తున్న చికిత్సలు ప్రమాద తీవ్రత కళ్లకు కడుతున్నాయి.

ఇది అంటువ్యాధి కాకపోయినా అప్రమత్తంగా ఉండాల్సినదేనని వైద్యులు సూచిస్తున్నారు. ఇది ఒకరకంగా పక్షవాతం లాంటిదే అని చెబుతున్నారు. చాలావరకు ఇతరత్రా ఇన్ఫెక్షన్లు వచ్చినవారికే మొదలవుతుందన్నారు. వ్యాధి తీవ్రమైతే కండరాలు చచ్చుబడతాయని పేర్కొంటున్నారు. వ్యాధి లక్షణాల్ని సకాలంలో గుర్తించి చికిత్స పొందితే ప్రమాదకరం కాకముందే నయం చేయవచ్చని వివరిస్తున్నారు. ముఖ్యంగా కలుషితమైన నీరు, ఆహారం ద్వారా ఇది వ్యాపిస్తుందని తెలియజేస్తున్నారు. పెద్దవారికే వచ్చే ఈ వ్యాధి ఇప్పుడు చిన్నారులకు, శిశువులకూ సోకడం ఆందోళన కలిగిస్తోంది. ఈ వ్యాధి ప్రాణాంతకం కాకపోయినా సకాలంలో గుర్తించి చికిత్స పొందకపోతే ప్రమాదం సంభవిస్తుంది. ఇతర ఇన్ఫెక్షన్లు వచ్చినా, కలుషితమైన నీరు, ఆహారం తీసుకున్నా, పెద్ద ఆపరేషన్లు చేయించుకున్నా ఈ వ్యాధి సోకే అవకాశాలున్నాయి. దీన్ని ముందుగా నిరోధించలేం. కాళ్లు, చేతుల్లో బలహీనత కనిపిస్తే కొద్దివారాల ముందు విరేచనాలు, కడుపునొప్పి ఉన్నాయా అనేది చూడాలి. గులియన్ బారీ సిండ్రోమ్ లక్షణాలున్నాయని అనుమానిస్తే వెంటనే ఆసుపత్రిలో చేర్పించాలి. నర్వ్ కండక్షన్, ఎలక్ట్రోమయోగ్రఫీ, సీఎస్ఎఫ్, ఎంఆర్ఐ వంటి పరీక్షల ద్వారా వ్యాధిని వైద్యులు నిర్ధారిస్తారు.

### తెలుగు రాష్ట్రాల్లో వరుసగా నమోదవుతున్న కేసులు

గులియన్ బారే సిండ్రోమ్ ప్రజలను వణికిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో వరుసగా నమోదవుతున్న కేసులు..అధికారులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇప్పటికే జీబీఎస్ వైరస్ తెలంగాణలో ఒకరిని బలి తీసుకుంది. తాజాగా ఏపీలోనూ తొలి మరణం చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. ప్రకాశం జిల్లా కొమరోలు మండలం అలసందలపల్లికి చెందిన కమలమ్మ అనే వృద్ధురాలు జీబీఎస్తో గుంటూరు



జీజీహెచ్లో చికిత్స పొందుతూ మృతి చెందింది. 13 రోజుల పాటు చికిత్స పొందిన బాధితురాలు.. పరిస్థితి విషమించడంతో ఆదివారం కన్నుమూసింది.

అయితే, కమలమ్మ మృతిపై జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి కీలక ప్రకటన చేశారు. కార్డియాక్ సమస్యతో కమలమ్మ చనిపోయిందని డాక్టర్ రమణ యశస్వి తెలిపారు. మరో బాధితురాలు ఐసీయూలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. అయితే ఈ వ్యాధి వచ్చిన వారిలో మరణాలు 5 శాతం లోపే ఉందని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జిబిఎస్ గురించి ఎవరూ.. ఎలాంటి ఆందోళన చెందొద్దంటూ సూపరింటెండెంట్ రమణ యశస్వి సూచించారు.

ఆంధ్రప్రదేశ్లో ఒక్కసారిగా కేసులు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. బాధితులు ఒక్కొక్కరుగా ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. గుంటూరు ప్రభుత్వాసుపత్రికి ఈ నెల 11న ఒక్కరోజే ఏడు కేసులు రావడం సంచలనంగా మారింది. ఏలూరు, ప్రకాశం, పల్నాడు జిల్లాల నుంచి నలుగురు, గుంటూరు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ముగ్గురు జీబీఎస్ వ్యాధి లక్షణాలతో ఆస్పత్రిలో చేరారు.

కొందరికి వెంటిలేటర్పై చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఏపీలోని ప్రభుత్వాసుపత్రుల్లో జీబీఎస్ వ్యాధితో 17 మంది చికిత్స పొందుతున్నారు. అయితే.. జీబీఎస్ కేసుల పెరుగుదలతో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ రమణ యశస్వి.. సకాలంలో ఆస్పత్రికి వస్తే ఎలాంటి ప్రాణాపాయం ఉండదని చెప్పారు..

### ఇలాంటి లక్షణాలు కనిపిస్తే..

గులియన్ బారే సిండ్రోమ్ బారినపడిన వారికి ఒళ్లంతా తిమ్మిరిగా అనిపించడం, కండరాలు బలహీనంగా మారడం, డయేరియా, పొత్తి కడుపు నొప్పి, జ్వరం, వాంతులు కావడం లాంటి లక్షణాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. కలుషిత ఆహారం, నీటి ద్వారా ఈ బ్యాక్టీరియా సోకుతుంది. ఈ వ్యాధి ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపైనే తీవ్ర ప్రభావం చూపుతుంది. నాడీ వ్యవస్థను ఈ వైరస్ దెబ్బతీస్తుంది. దీంతో రోగి పక్షవాతం బారిన పడతాడు. అయితే సకాలంలో వైద్యం అందితే ముప్పు ఉండదు.

### జీబీఎస్ పై ఆందోళన వద్దు



గులియన్ భారీ సిండ్రోమ్ వ్యాధి పై ఎలాంటి ఆందోళన అవసరం లేదని ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. సచివాలయంలో ఆయన ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. జీబీఎస్ రోగులకు ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు. జీబీఎస్ రోగులకు సరిపడా ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. చికిత్స తీసుకోకుండానే చాలా వరకు వ్యాధి తగ్గిపోతుందని చెప్పారు. రాష్ట్రంలో 43 జీబీఎస్ కేసులు నమోదు కాగా.. ప్రస్తుతం 17 మంది చికిత్స పొందుతున్నారు.

గ⁄ తే⁄
ఏడాది

## సిఎం చంద్రబాబు సమీక్ష




అధికారుల లెక్కల ప్రకారంలో ఏపీలో 17 జీబీఎస్ కేసులు నమోదు అయ్యాయి.. అనధికారంగా ఈ సంఖ్యలో ఎక్కువగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు.. అయితే, ఈ వ్యాధి అంటువ్యాధి కాదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని చెబుతున్నా.. ప్రజల్లో మాత్రం ఆందోళన నెలకొంది.. ఈ నేపథ్యంలో.. అలర్ట్ అయిన ఏపీ ప్రభుత్వం.. ఎప్పటికప్పుడు పరిస్థితిపై ఆరా తీస్తోంది.. మరో వైపు.. ఈ రోజు జీబీఎస్ పై సమీక్ష సమావేశం నిర్వమించారు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు.. జీబీఎస్ కేస్ లు వ్యాధి లక్షణాలపై అధికారులతో చర్చించారు.. ఈ వ్యాధి కట్టడికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.. ఆస్పత్రుల్లో మెరుగైన సౌక ర్యాలు.. వ్యాధి నిర్ధారణ పరీక్షలపై దృష్టి పెట్టాలని సూచించా రు.. ఇంజక్షన్ కూడా అందుబాటులో ఉంచాలని.. వైద్య ఆరోగ్య శాఖ ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఈ సమావేశంలో మంత్రి సత్య కుమార్ యాదవ్, సీనియర్ ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఈ ఏడాది కలిపి మొత్తం రోగుల పూర్వపరాలను పరిశీలించి ఈ వ్యాధి సోకడానికి కారణాలు, దారితీసే పరిస్థితులను గుర్తించాలని వైద్యశాఖ ఉన్నతాధికారులను ఆదేశించాం. ఎప్పటికప్పుడూ పరిస్థితులపై సమీక్షిస్తుదన్నామని తెలిపారు. రాష్ట్రంలో జీబీఎస్ బాధితులకు అందించేందుకు సరిపడా ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు ఉన్నాయి. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ వ్యాధి సోకినా 85 శాతం చికిత్స అవసరం లేకుండా తగ్గిపోతుంది. 15 శాతం మాత్రం ఇంజెక్షన్లు ఇవ్వాల్సిన అవసరం వస్తుందని తెలిపారు.

**విద్య వెంకట్, 93916 18181**

## బీబీఎస్ అంటు వ్యాధి కాదు



ఏపీ హెల్త్ డిపార్టుమెంట్ అప్రమత్తమైంది. జీబీఎస్ వ్యాధిపై హెల్త్ సెక్రటరీ కృష్ణబాబు క్లారిటీ ఇచ్చారు. బీబీఎస్ అంటు వ్యాధి కాదని, అలా అని జెనెటికల్ సైతం కాదని ఆయన చెప్పారు. గులియన్ బారే సింగ్రోమ్ అనేది నరాలకు సంబంధించిన వ్యాధి అని తెలిపారు. వ్యాధి కారకాలు ఇప్పటివరకు నిర్ధారణ కాలేదని తెలిపారు. ఒకరకంగా పక్షవాతం లాంటిదన్నారు. కలుషితమైన నీరు, ఆహారం ద్వారా వ్యాపిస్తుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా బీజీఎస్ ఉందన్నారు. లక్షల్లో ఒకరికి మాత్రమే జీబీఎస్ వ్యాధి సోకే అవకాశం ఉందని చెప్పారు. 5 నుంచి 7 మరణాలు సంభవిస్తున్నట్లు తెలిపారు. అప్పటికప్పుడు కాళ్లు చచ్చుబడినట్లు లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని కృష్ణబాబు సూచించారు.

## రోగనిరోధక వ్యవస్థ నాడీ వ్యవస్థపై దాడి




కాగా, గులియన్-బారే సిండ్రోమ్ అనేది చాలా అరుదైన వ్యాధిగా చెబుతున్నారు వైద్యులు.. ఈ వ్యాధిలో రోగనిరోధక వ్యవస్థ నాడీ వ్యవస్థపై దాడి చేస్తుందని%ొ% బాక్టీరియల్ లేదా వైరల్ ఇన్ఫెక్షన్ లేదా కొన్నిసార్లు టీకా వికటించి ఈ పరిస్థితికి దారితీస్తుందన్నారు.. శరీరంలోని రోగ నిరోధక వ్యవస్థ దాని పరిధిలోని నరాలపై ఎటాక్ చేస్తుంది. ఈ పరిస్థితి బలహీనత, తిమ్మిరి, అవయవాలలో పక్షవాతం వంటి లక్షణాలకు దారితీస్తుందని చెబుతున్నారు.. అయితే, ఇది సాధారణంగా ఫ్లూ లేదా కడుపు నొప్పి వంటి ఇన్ఫెక్షన్ తో మొదలవుతుంది. క్రమంగా తీవ్రమవుతుంది. క్రమంగా రోగి కదిలే సామర్థ్యాన్ని కోల్పోయేలా చేస్తుందని వైద్యులు సూచిస్తున్నారు..

# ధోని రిటైర్ అవ్వబోతున్నాడా?

బిసిసిఐ మహేంద్ర సింగ్ ధోని గురించి ఒక పోస్టు్ను షేర్ చేసింది. ఈ పోస్టుతో ఎంఎస్ ధోనీకి ఇది వీడ్కోలు సీజన్ అవుతుందనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఫిబ్రవరి 16 ఆదివారం నాడు ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ షెడ్యూల్ను బిసిసిఐ ప్రకటించింది. ఐపిఎల్ 2025 మొదటి మ్యాచ్ కోల్కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరుగుతుంది. రెండవ మ్యాచ్ చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ మధ్య జరుగుతుంది. అయితే తాజాగా బీసీసీఐ ఎంఎస్ ధోనీ గురించి ఆసక్తికర పోస్టును షేర్ చేసింది. ఈ పోస్టుతో ధోనికి ఇదే చివరి సీజన్ అవుతుందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బీసీసీఐ తన ఖాతాలో ఎంఎస్ ధోని ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. థాల చెపాక్కు తిరిగి వచ్చారు. ఎంఎస్ ధోని వీడ్కోలు ఐపీఎల్ సీజన్ మార్చి 23న చిరకాల ప్రత్యర్థి ముంబై ఇండియన్స్ తో జరిగే బ్లాక్బస్టర్ మ్యాచ్తో ప్రారంభమవుతుంది. ఐపీఎల్ 2025 లో అధ్యాయం ప్రారంభమవుతుంది. మీరు సిద్ధంగా ఉన్నారా?" అనే క్యాప్షన్లో రాశారు.

ఎంఎస్ ధోని 2020 లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యారు. అప్పటి నుంచి ఐపీఎల్ లో కొనసాగుతున్నారు. 43 ఏళ్ల ధోని గురించి ఇది అతని చివరి సీజన్ కావచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇలాంటి రూమర్స్ రావడం ఇదే మొదటిసారి కాదు. ప్రతి ఏడాది ధోనికి ఇదే చివరి సీజన్ అంటూ వార్తలు వస్తున్నాయి. ఇలాంటి రూమర్స్ వచ్చిన ప్రతిసారి..అవన్నీ ఊహాగానాలే అంటూ ధోని నిరూపించాడు. అయితే ఈ పోస్టు పెట్టింది బీసీసీఐ ఒరిజనల్ అకౌంట్ నుంచి కాదు.. డమ్మీ అకౌంట్ నుంచి.దీంతో ఫ్యాన్స్ గందరగోళానికి గురయ్యారు.






## ఐపీఎల్లో రెండేసి సార్లు తలపడనున్న కీలక జట్లు



ఐపీఎల్ 2025 కు సంబంధించిన షెడ్యూల్ను బీసీసీఐ శనివారం సాయంత్రం అనౌన్స్ చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం ఎప్పటిలాగే మార్చి 22 మ్యాచులు ప్రారంభం కానుండగా మే 25న ఫైనల్ మ్యాచ్ లో ముగుస్తుంది. కాగా మొదటి మ్యాచులో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్కతా (డిఫెండింగ్ ఛాంపియన్ కోల్కతా), ఆర్సీబీ జట్ల మధ్య మ్యాచ్ జరగనుండగా రెండో మ్యాచులో 2024 రన్నరప్ అయిన సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుతో రాజస్థాన్ రాయల్స్ జట్టు తలపడనున్నాయి. అలాగే మూడో మ్యాచులో చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్లు తలపడనున్నట్లు బీసీసీఐ షెడ్యూల్ (బీసీసీఐ షెడ్యూల్) లో ప్రకటించింది. అలాగే లీగ్ మ్యాచులు హైదరాబాద్ కోల్కతాలో నిర్వహిస్తారు. ఇదిలా ఉంటే ఈ సీజన్ లో ఒక అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ప్రతి సీజన్ లో ఏవేని రెండు జట్లు.. రెండేసి సార్లు ఒకే జట్టుతో తలపడటం జరుగుతుంది.

ఇందులో భాగంగా కీలక జట్లు అయిన చెన్నై ఆర్సీబీ జట్లు ఈ సీజన్ లో రెండు సార్లు తలపడనున్నాయి. గతంలో ఈ జట్లు ఒకే సీజన్ లో రెండు సార్లు తల పడకపోవడంతో.. ఈ సీజన్ మరింత ఉత్కంఠను నెలకొల్పుతుంది. ఐపిఎల్ 2025 సీజన్ యొక్క రెండవ రోజు ప్రారంభంలోనే చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ చెన్నై వేదికగా తలపడనున్నాయి. అలాగే రెండో మ్యాచ్ ముంబైలోని వాంఖడే స్టేడియంలో మరోసారి ఇరు జట్లు పోటీ పడతాయి. అలాగే మార్చి 28న ఆర్సీబీ, చెన్నై జట్లు పోటీ పడనుండగా.. ఎన్నడూ లేని విధంగా మరోసారి మే 3న ఆర్సీబీ, చెన్నై జట్లు చిన్నస్వామి స్టేడియం వేదికగా తలపడనున్నాయి.

### ఛాంపియన్స్ ట్రోఫీలో ఇండియా నుంచి

## హయ్యెస్ట్ రన్స్ చేసిన టాప్ 5 తోపులు వీళ్లే

ఛాంపియన్స్ ట్రోఫీ ఈ నెల 19 నుంచి ప్రారంభం కానుంది. టీమిండియా ఛాంపియన్స్లో తొలి మ్యాచ్ ఈ నెల 20న బంగ్లాదేశ్తో ఆడనుంది. 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో టీమిండియా పాకిస్థాన్ చేతిలో 180 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఎనిమిదేళ్ల క్రితం కప్పు చేజార్చుకున్నప్పటికీ టీమిండియా ఇప్పుడు ఫేవరెట్ టీమ్లలో ఒకటిగా ఈ పోటీలో నిలుస్తోంది. టీమిండియాకు ఛాంపియన్స్ ట్రోఫీలో మంచి రికార్డు ఉంది. ఈ ట్రోఫీని మనవాళ్లు రెండుసార్లు గెలిచారు. మన క్రికెటర్లపై ఎన్నో రికార్డులు ఉన్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీలో ఇండియా నుంచి హయ్యెస్ట్ రన్స్ చేసిన టాప్ %-% 5 బ్యాటర్ల గురించి చూద్దామా?

**శిఖర్ ధావన్ :**
ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో టీమిండియా నుంచి అత్యధిక పరుగులు చేసినవారి జాబితాలో శిఖర్ ధావన్ అగ్రస్థానంలో ఉన్నాడు. అతడు 10 ఇన్నింగ్స్ లలో 77.88 సగటు, 102 స్ట్రైక్ రేట్ తో 701 పరుగులు చేశాడు. అందులో మూడు సెంచరీలు ఉన్నాయి.





**సౌరవ్ గంగూలీ :**
భారత మాజీ ఆటగాడు సౌరవ్ గంగూలీకి ఛాంపియన్స్ ట్రోఫీలో గొప్ప చరిత్ర ఉంది. 11 ఇన్నింగ్స్ లలో 73.88 సగటు, 83.22 స్ట్రైక్ రేట్ తో 665 పరుగులు సాధించారు. అందులో మూడు సెంచరీలు ఉన్నాయి. టీమిండియా నుంచి అత్యధిక పరుగులు చేసినవారి జాబితాలో గంగూలీ 2వ స్థానంలో ఉన్నాడు.

**రాహుల్ ద్రవిడ్ :**
ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో రాహుల్ ద్రవిడ్ 15 ఇన్నింగ్స్లలో 48.23 సగటుతో, దాదాపు 75 స్ట్రైక్ రేట్తో 627 పరుగులు చేశాడు. ఆరు హాఫ్ సెంచరీలు కూడా చేశాడు. టోర్నమెంట్ చరిత్రలో టీమిండియా నుంచి అత్యధిక పరుగులు చేసినవారి జాబితాలో ద్రవిడ్ 3 స్థానంలో ఉన్నాడు.





**విరాట్ కోహ్లీ :**
అహ్మదాబాద్లో ఇంగ్లాండ్తో జరిగిన మూడో వన్డేలో హాఫ్ సెంచరీతో విరాట్ కోహ్లీ మళ్లీ ఫామ్లోకి వచ్చాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఇది శుభపరిణామం. ఛాంపియన్స్ టోర్నమెంట్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ఇండియన్ క్రికెటర్లలో కోహ్లీ నాలుగో స్థానంలో ఉన్నాడు. 12 ఇన్నింగ్స్లో 88.16 సగటుతో, 90 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్తో 529 పరుగులు సాధించాడు. అతడి అత్యుత్తమ స్కోరు 96 నాటౌట్.

**రోహిత్ శర్మ :**
ఇటీవల రోహిత్ శర్మ ఫామ్లో లేనట్లు కనపడ్డాడు. అయితే, కటక్లో ఇటీవల ఇంగ్లాండ్తో జరిగిన రెండో వన్డేలో అద్భుతమైన సెంచరీతో మళ్లీ ఫామ్లోకి వచ్చాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో రోహిత్ శర్మ అదే జోరును కొనసాగించాలని చూస్తున్నాడు.




గతంలోనూ ఛాంపియన్స్ ట్రోఫీలో రోహిత్ మంచి ప్రదర్శన కనబర్చాడు. 10 మ్యాచ్లో 53.44 సగటుతో, 82.50 స్ట్రైక్ రేట్తో 481 పరుగులు చేశాడు. అందులో నాలుగు అర్ధ సెంచరీలు, ఒక సెంచరీ ఉన్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో టీమిండియా నుంచి అత్యధిక పరుగులు చేసినవారి జాబితాలో రోహిత్ 5వ స్థానంలో ఉన్నాడు.



# భారత్-పాక్ మ్యాచ్ టిక్కెట్ ధర రూ.4 లక్షలు

వరల్డ్ క్రికెట్ లో భారత్-పాకిస్తాన్ మ్యాచ్ కు ఉన్న క్రేజు గురుంచి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రపంచవ్యాప్తంగా ఈ దాయుదుల పోరు కోసం కోట్లాది మంది ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఎదురుచూస్తుంటారు. ఈ రెండు జట్లు ఎక్కడ తలపడినా స్టేడియం హౌస్ ఫుల్ కావల్సిందే. ఇప్పుడు మరోసారి అభిమానులను అలరించేందుకు చిరకాల ప్రత్యర్థులు సిద్ధమయ్యారు.
ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 లో భాగంగా పాక్-భారత్ జట్లు అమీతుమీ తెల్చుకోనున్నాయి. ఫిబ్రవరి 23 న జరగనున్న ఈ హైవోల్టేజ్ మ్యాచ్కు దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదిక కానుంది. అయితే ఈ మ్యాచ్కు ఉన్న క్రేజును బ్లాక్ మార్కెట్లు క్యాష్ చేసుకుంటున్నాయి. అధికారికరంగా టిక్కెట్లు దొరకని అభిమానులు బ్లాక్ మార్కెట్ను ఆశ్రయిస్తున్నట్లు తెలుస్తోంది. బ్లాక్లో గ్రాండ్ లాంజ్ టిక్కెట్ ధర 4 లక్షల రూపాయల కంటే ఎక్కువగా పలుకుతున్నట్లు తెలుస్తోంది. కాగా ఐసీసీ ఈ టిక్కెట్ ధరను దిర్హామ్ 5,000(రూ.1,18,240.90)గా నిర్ణయించుకుంది. అయితే ఇప్పుడు బ్లాక్ మార్కెట్లో కొన్ని వెబ్సైట్లు అసలు ధరను మూడింతలు చేసి అమ్ముతున్నారు. ఇందుకు సంబంధించిన స్క్రీన్ షాట్లు నెటిజన్లు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు.

**అడుగుపెట్టిన టీమిండియా..** : ఇక ఈ మెగా టోర్నీ కోసం రోహిత్ సారథ్యంలోని భారత జట్టు ఇప్పటికే దుబాయ్లో అడుగుపెట్టింది. ఆదివారం నుంచి తమ ప్రాక్టీస్ను కూడా భారత్ మొదలు పెట్టింది. టీమిండియా తమ తొలి మ్యాచ్లో ఫిబ్రవరి 20న దుబాయ్ వేదికగా బంగ్లాదేశ్తో తలపడనుంది. బంగ్లా జట్టు కూడా దుబాయ్కు చేరుకుంది.ఈ మ్యాచ్లో గెలిచి టోర్నీలో శుభారంభం చేయాలని భారత్ భావిస్తోంది. అయితే ఈ మ్యాచ్కు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా గాయం కారణంగా దూరమయ్యాడు. అతడి స్థానంలో పేసర్ హర్షిత్ రాణాను జట్టులోకి తీసుకున్నారు. అదేవిధంగా




జైశ్వాల్ను జట్టు నుంచి రిలీజ్ చేసి మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి అవకాశమిచ్చారు.
**చాంపియన్స్ ట్రోఫీ-2025లో పాల్గొనే భారత జట్టు :** రోహిత్ శర్మ(కెప్టెన్), శుబ్మన్ గిల్(వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్(వికెట్ కీపర్), రిషభ్ పంత్(వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ షమీ, అర్ష్దీప్ సింగ్, రవీంద్ర జడేజా, వరుణ్ చక్రవర్తి.

# ఛాంపియన్స్ ట్రోఫీ భారత్దే

## టాప్ స్కోరర్ గా రోహిత్ - మాజీ ప్లేయర్ క్లార్క్ జోస్యం

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నమెంట్కు టీమ్ఇండియా సిద్ధం అవుతోంది. టోర్నీలో పాల్గొనేందుకు భారత్ క్రికెట్ జట్టు ఇప్పటికే దుబాయ్ చేరుకుంది. ఇప్పటికే ఆటగాళ్లంతా నెట్స్లో ప్రాక్టీస్ మొదలు పెట్టేశారు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైకెల్ క్లార్క్ టీమ్ఇండియాపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. ఈసారి భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలుస్తుందని జోస్యం చెప్పాడు. అలాగే టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ టోర్నీలో టాప్ స్కోరర్గా నిలుస్తాడని క్లార్క్ వ్యాఖ్యానించాడు. రోహిత్ ఒక్కసారి క్రీజులో కుదురుకుంటే అతడిని ఆపడం ఎవరి వల్లా కాదని అన్నాడు. రీసెంట్గా ఇంగ్లాండ్తో సిరీస్లో ఫామ్ అందుకోవడం టీమ్ఇండియాకు కలిసొచ్చే అంశమని స్పష్టం చేశాడు. 'ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ను భారతే గెలుచుకుంటుందని చెబుతున్నా. కెప్టెన్ రోహిత్ శర్మ మళ్లీ ఫామ్లోకి రావడం బాగుంది. అందుకే టీమ్ఇండియా టైటిల్ దక్కించుకోగలదని భావిస్తున్నా. టోర్నీలో అత్యధిక పరుగులు సాధించే బ్యాటర్గానూ నిలుస్తాడు. ఇక జోఫ్రా ఆర్చర్ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ అవుతాడనుకుంటున్నా. జట్టు పరంగా ఇంగ్లాండ్కు టైటిల్ అవకాశాలు తక్కువే. కానీ, ఆ జట్టులో జోఫ్రానే సూపర్ స్టార్. ట్రావిస్ హెడ్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలుస్తాడని అనుకుంటున్నా. హెడ్ ఐపీఎల్ ఫామ్ కొనసాగిస్తాడని ఆశిస్తున్నా. గత వన్డే వరల్డ్కప్లోనూ అతడు కీలక ఇన్నింగ్స్ను ఆడాడు' అని క్లార్క్ పేర్కొన్నాడు.

**గేల్ రికార్డ్పై విరాట్ కన్ను! :** ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగుతున్న విరాట్ కోహ్లీ ముంగిట ఓ రికార్డు ఉంది. విరాట్ మరో 263 పరుగులు చేస్తే, ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్గా నిలుస్తాడు. ప్రస్తుతం ఈ రికార్డు వెస్టిండీస్ మాజీ ప్లేయర్, యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ పేరిట ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీలో గేల్ 791 పరుగులు చేసి టాప్లో ఉన్నాడు. విరాట్ 13 మ్యాచ్లో 529 పరుగులు చేశాడు. జాబితాలో శిఖర్ ధావన్ (701 పరుగులు) మూడో స్థానంలో ఉన్నాడు.



### ఛాంపియన్స్ ట్రోఫీ హిస్టరీలో

## అత్యధిక వికెట్లు తీసిన టాప్ 5 భారత బౌలర్లు

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 బుధవారం నుంచి ప్రారంభం కాబోతోంది. ఇప్పటికే అన్ని టీమ్స్ కూడా ప్రాక్టీస్లో మునిగిపోయాయి. బ్యాటర్ల బౌలర్ల మధ్య జరిగే ఈ సమరంలో కొన్ని సార్లు బ్యాటర్లు, మరికొన్ని సార్లు బౌలర్లు పైచేయి సాధించారు. అయితే గతంలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీల్లో అత్యధిక వికెట్లు తీసుకున్న టాప్ 5 భారత బౌలర్లు ఎవరో ఇప్పుడు మనం తెలుసుకుందాం. ఇందులో ఓ షాకింగ్ ట్విస్ట్ ఏంటంటే.. దిగ్గజ బ్యాటర్గా పేరొందిన సచిన్ టెండూల్కర్ టాప్ 3లో ఉన్నారు. మరి ఆయన ఎన్ని వికెట్లు తీశారు. టాప్ 5లో మిగతా నలుగురు ఎవరో ఇప్పుడు చూద్దాం..



**రవీంద్ర జడేజా ఫస్ట్ :** ఛాంపియన్స్ ట్రోఫీల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్ల జాబితాలో స్టార్ ఆల్రౌండర్ రవీంద్ర జడేజా ఫస్ట్ ప్లేస్లో ఉన్నాడు. 2013 నుంచి 2017 మధ్య కాలంలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీల్లో ఆడిన జడేజా 10 మ్యాచ్లు ఆడి 16 వికెట్లు సాధించాడు. అతని ఎకానమీ 4.85గా ఉంది. ఓ మ్యాచ్లో ఐదు వికెట్ల హాల్ కూడా సాధించాడు. బెస్ట్ బౌలింగ్ స్టాట్స్ వచ్చేసి 36 పరుగులు ఇచ్చి 5 వికెట్లు సాధించాడు.

**రెండో స్థానంలో జహీర్ ఖాన్ :** . ఇక రెండో స్థానంలో టీమిండియా దిగ్గజ మాజీ ఫాస్ట్ బౌలర్ జహీర్ ఖాన్ ఉన్నాడు. జహీర్ 2000 నుంచి 2002 మధ్య జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీల్లో పాల్గొని 9 మ్యాచ్లు ఆడాడు. అందులో 24.53 యావరేజ్తో 15 వికెట్లు సాధించాడు. ఎకానమీ 4.60గా ఉంది. ఒక సారి 4 వికెట్ల హాల్ సాధించాడు. బెస్ట్ బౌలింగ్ స్టాట్స్ వచ్చేసి 45 పరుగులు ఇచ్చి 4 వికెట్లు సాధించాడు.



**మూడో స్థానంలో సచిన్ రమేష్ టెండూల్కర్ :** మూడో స్థానంలో ఉండే పేరు చూసి కచ్చితంగా చాలా మంది షాక్ అవుతారు. ఎందుకంటే.. టాప్ 5 బౌలర్లలో టాప్ 3లో ఓ దిగ్గజ బ్యాటర్ ఉన్నారు. ఆయనే ది లెజెండ్ సచిన్ రమేష్ టెండూల్కర్. సచిన్ బ్యాటింగ్తో పాటు పార్ట్టైమ్ బౌలర్గా కూడా ఎన్నో వికెట్లు సాధించారు. వన్డేల్లో ఆయనకు వందకు పైగా వికెట్లు ఉన్నాయి. అయితే 1998 నుంచి 2009 మధ్య జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీల్లో భాగంగా 16 మ్యాచ్లు ఆడిన సచిన్ ఏకంగా 14 వికెట్లు సాధించారు. ఎకానమీ 4.73గా ఉంది. ఓసారి 4 వికెట్ల హాల్ కూడా సాధించారు. బెస్ట్ బౌలింగ్ స్టాట్స్ చూసుకుంటే 38 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీసుకున్నారు.






**నాలుగో స్థానంలో హర్భజన్ సింగ్ :** నాలుగో స్థానంలో స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఉన్నాడు. 2002 నుంచి 2009 వరకు జగిరిన ఛాంపియన్స్ ట్రోఫీల్లో 13 మ్యాచ్లు ఆడిన భజ్జీ 35.42 యావరేజ్తో 14 వికెట్లు తీసుకున్నాడు. ఎకానమీ 3.96గా ఉంది. బెస్ట్ బౌలింగ్ స్టాట్స్ చూస్తే 27 పరుగులు ఇచ్చి 3 వికెట్లు సాధించాడు

**ఐదో స్థానంలో ఇషాంత్ శర్మ :** ఛాంపియన్స్ ట్రోఫీల్లో అత్యధిక వికెట్లు తీసుకున్న భారత బౌలర్ల జాబితాలో ఐదో స్థానంలో ఇషాంత్ శర్మ ఉన్నాడు. ఇషాంత్ 2009 నుంచి 2013 మధ్య జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీల్లో ఆడాడు. మొత్తం 7 మ్యాచ్లు ఆడి 23.84 యావరేజ్తో 13 వికెట్లు సాధించాడు. ఎకానమీ 5.79గా ఉంది. బెస్ట్ బౌలింగ్ స్టాట్స్ వచ్చిసి 33 పరుగులు ఇచ్చి 3 వికెట్లు సాధించాడు.



# శివకార్తికేయన్, ఎ.ఆర్. మురుగదాస్ 'మదరాసి'

శివకార్తికేయన్, ఎ.ఆర్. మురుగదాస్ కాంబినేషన్‌లో వస్తున్న హై-ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మదరాసి'. శివకార్తికేయన్ 'అమరన్'తో తన కెరీర్‌లో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌ను అందించారు. కెరీర్‌లో అత్యున్నత స్థాయిలో ఉన్న దర్శకుడు మురుగదాస్ ఈ సంవత్సరం రెండు మేజర్ ఫిలిమ్స్ అందించబోతున్నారు. శ్రీ లక్ష్మీ మూవీస్ నిర్మిస్తున్న ఈ చిత్రం విజువల్ వండర్‌గా అద్భుత స్థాయిలో రూపొందుతోంది.



శివకార్తికేయన్ పుట్టినరోజు సందర్భంగా, ఈ ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్టైనర్ నుండి యాక్షన్-ప్యాక్డ్ గ్లింప్స్ తో ఈ చిత్రం టైటిల్ 'మదరాసి'ని రివిల్ చేశారు మేకర్స్. శివకార్తికేయన్ పూర్తిగా పవర్-ప్యాక్డ్ అవతార్‌లో కనిపించారు. ఈ గ్లింప్స్ సినిమాలోని ఇతర కీలక పాత్రలను కూడ పరిచయం చేస్తుంది. టైటిల్ గ్లింప్స్‌లో సినిమాటోగ్రాఫర్ సుదీప్ ఎలామోన్ హై-క్లాస్ విజువల్స్ ఆకట్టుకున్నాయి, రాక్‌స్టార్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్ తన ఎలక్ట్రిఫైయింగ్ స్కోర్‌తో విజువల్స్‌ను ఎలివేట్ చేశాడు. హీరోయిన్ రుక్మిణి వసంత్‌కు ఇది మొదటి బిగ్గెస్ట్ ప్రాజెక్ట్, విద్యుత్ జామ్వాల్, బిజు మీనన్, షబీర్, విక్రాంత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## ముగ్గురు సూపర్ స్టార్స్‌తో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్స్

రశ్మిక మందన్న పాన్ ఇండియా స్థాయిలో సాధిస్తున్న విజయాలు సర్‌ప్రైజ్ చేస్తున్నాయి. ఈ విజయాలతో బాలీవుడ్ హీరోయిన్స్‌ను మించిన క్రేజ్ సొంతం చేసుకుంటోంది రశ్మిక. ఇండియన్ బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్స్ అందుకుంటూ హీరోయిన్‌గా నెంబర్ వన్ పొజిషన్‌కు వెళ్లింది. ఆమె రీసెంట్‌గా మూడు బిగ్గెస్ట్ హిట్స్ దక్కించుకుంది. రణ్‌బీర్ కపూర్ సరసన నటించిన యానిమల్, అల్లు అర్జున్‌కు జోడీగా చేసిన పుష్ప 2, వికీ కౌశల్‌తో కలిసి నటించిన ఛావా



ఘన విజయాలు సాధించాయి. ఈ మూడు చిత్రాలతో హ్యాట్రిక్ హిట్స్ అందుకుంది రశ్మిక మందన్న. ముగ్గురు స్టార్ హీరోలతో మూడు బ్లాక్ బస్టర్స్ ఇచ్చిన రశ్మికకు సోషల్ మీడియాలో అప్రిషియేషన్స్ దక్కుతున్నాయి. ఈ సక్సెస్ లు కొనసాగిస్తూ ప్రస్తుతం తన క్రేజీ లైనప్ కంటిన్యూ చేస్తోంది రశ్మిక. సల్మాన్ ఖాన్ సరసన సికిందర్, నాగార్జున, ధనుష్ హీరోలుగా దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందిస్తున్న కుబేర సినిమాలతో తో పాటు ది గర్ల్ ఫ్రెండ్ మూవీలో నటిస్తోంది.

## సెన్సార్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైన W/O అనిర్వేష్



గజేంద్ర ప్రొడక్షన్స్ పతాకంపై మహేంద్ర గజేంద్ర సమర్పణలో గంగ సప్తశిఖర దర్శకత్వంలో వెంకటేశ్వర్లు మెరుగు, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలుగా జబర్దస్త్ రాంప్రసాద్, జెమినీ సురేష్, కిరీటి, సాయి ప్రసన్న ,సాయి కిరణ్, నజియా ఖాన్, అద్వైత చౌదరి తదితరులు నటించిన W/O అనిర్వేష్ చిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని రిలీజ్‌కు రెడీ అయింది. చిత్రం చూసిన సెన్సార్ సభ్యులు దర్శకుడు ప్రతిభను ప్రశంసించారు. దర్శకుడు గంగ సప్తశిఖర కొత్త తరహా స్క్రీన్‌ప్లేతో అలరించబోతున్న ఈ సినిమాకి స్క్రీన్ ప్లే అందించారు సీనియర్ రైటర్ బాబీ కెఎస్ఆర్. విభిన్న పాత్రలలో ప్రేక్షకులకు దగ్గరవుతున్న జబర్దస్త్ రాంప్రసాద్ హీరోగా ఒక కొత్త రకమైన క్రైమ్ థ్రిల్లర్ స్టోరీని ఎంగేజింగా ప్రేక్షకులకు చూపించబోతున్నటువంటి ఈ చిత్రం కచ్చితంగా విజయం సాధిస్తుందని చిత్ర బృందం ఆశిస్తుంది. సంగీత దర్శకుడు షణ్ముఖ మ్యూజిక్ ఈ సినిమాకి ప్రాణం పోసింది. వి ఆర్ కె నాయుడు కెమెరామెన్‌గా తన ప్రతిభను చూపించారు. అతి త్వరలో రిలీజ్ కానున్న ఈ చిత్రాన్ని ఎస్. కె. ఎం. ఎల్. మోషన్ పిక్చర్స్ ద్వారా ఆంధ్ర తెలంగాణలో త్వరలో రిలీజ్ చేయబోతున్నారు.

# వేట మొదలైంది

యంగ్ టైగర్ ఎన్టీఆర్ -ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ పట్టాలెక్కడానికి ముహూర్తం కుదిరిందా? అంటే అవుననే తెలుస్తోంది. ఇప్పటికే సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలవ్వాలి కానీ తారక్ బాలీవుడ్ సినిమా వార్ 2కొలిక్కి రాకపోవడంతో వాయిదా పడుతోంది. అయితే తాజాగా తారక్ పోర్షన్ ఈ నెలఖరుతో పూర్తవు తుంది. ఈనేపథ్యంలో ప్రశాంత్ నీల్ రెగ్యులర్ షూటింగ్ ముహూర్తం పెట్టేసారు. వచ్చే వారం నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుంది. తొలి షెడ్యూల్ లో తారక్ లేని సన్నివేశాలు చిత్రీకరిస్తారు. ఇందులో తారక్ తప్ప మిగతా ప్రధాన నటులంతా భాగమవుతారు. మార్చి నుంచి తారక్ టీమ్ తో జాయిన్ అవుతారు. ఫిబ్రవరి ఎండింగ్ కల్లా వార్ 2 నుంచి తారక్ రిలీవ్ అయిపోతాడు. అటుపై ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ కే పూర్తిగా డేట్లు కేటాయించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రామోజీ ఫిలింసిటీలో ఓల్డ్ కోల్ కత్తా బ్యాక్ డ్రాప్ లో ఓ సెట్ నిర్మిస్తున్నారు. అచ్చంగా అప్పటి కలకత్తానే దించేస్తున్నారట. ఇందులో రెండవ షెడ్యూల్ మొదలవుతుందట. ఇందులో తారక్ సహా ప్రధాన తారగణంపై కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. ఇందులో తారక్ కి జోడీగా రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా ఎంపికైంది. సినిమాలో ఆమె పాత్ర కూడా బలంగా ఉంటుందని సమాచారం. దేవరతర్వాత తారక్ రెండవ సోలో పాన్ ఇండియా చిత్రమిది. సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. కేజీఎఫ్, సలార్ లాంటి బ్లాక్ బస్టర్లు ప్రశాంత్ నీల్ అందించిన నేపథ్యంలో తారక్ ని మరింత బలమైన కథలో చూపించబోతున్నాడని అభిమానులు ఆశిస్తున్నారు.






హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్ ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "దిల్ రూబా" సెకండ్ సింగిల్ 'హే జింగిలి..' రిలీజ్ అనౌన్స్ మెంట్ చేశారు మేకర్స్. ఈ నెల 18న సాయంత్రం 5.01 నిమిషాలకు 'హే జింగిలి..' లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజ్ చేసిన 'అగ్గిపుల్లె..' పాటకు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది.

## 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' పెద్ద హిట్ కాబోతోంది


దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ వరుసగా హిట్ చిత్రాలను నిర్మిస్తోంది. AGS ఎంటర్‌టైన్‌మెంట్, ప్రదీప్ రంగనాథన్ కాంబోలో బ్లాక్ బస్టర్ 'లవ్ టుడే' చిత్రం వచ్చింది. ఇప్పుడు మళ్లీ ఈ కాంబోలో 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ సినిమాలో అనుపమ పరమేశ్వ




రన్, కయాదు లోహర్ హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రాన్ని కల్పాతి ఎస్. అఘోరం, కల్పాతి ఎస్. గణేష్, కల్పాతి ఎస్. సురేష్ నిర్మించారు. ఓరి దేవుడా సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహించారు. ఈ మూవీ ఫిబ్రవరి 21న రాబోతోంది. ఈ క్రమంలో ఆదివారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు డైరెక్టర్ హరీష్ శంకర్, సాయి రాజేష్, కిషోర్ తిరుమల వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో.. డైరెక్టర్ హరీష్ శంకర్ మాట్లాడుతూ.. 'తెలుగులో ప్రదీప్ రంగనాథన్ అద్భుతంగా మాట్లాడారు. ఒకసారి హీరోని మనం సొంతం చేసుకుంటే.. ఆ హీరో ఏం చేసినా మనకు చాలా నచ్చేస్తుంది. ఇప్పుడు ప్రదీప్ అలాంటి ఇమేజ్‌ను ఇక్కడ సొంతం చేసుకున్నారు. ఇక ప్రదీప్‌ని సినిమా సినిమాకి గ్యాప్ ఇవ్వొద్దని కోరుకుంటున్నాను. అశ్వత్ మారిముత్తు అద్భుతమైన దర్శకుడు. ట్రైలర్ కట్ చూస్తేనే ఈ సినిమా పెద్ద హిట్ అవుతుందనిపిస్తోంది. తెలుగులో మైత్రి మూవీ మేకర్స్ ఓ బ్రాండ్. టాలెంట్ హంట్‌లో మైత్రి రవి చాలా ముందుంటారు. తెలుగులో మైత్రి ఎలానో.. తమిళంలో ఏజీఎస్ అలా ఉంటుంది. ఎప్పుడూ కొత్త కంటెంట్, కొత్త వాళ్లని ఎంకరేజ్ చేస్తుంటారు. ఎస్ కే ఎన్ మాట్లాడిన తరువాత మనం మాట్లాడటానికి ఏం ఉండదు. ఈ సినిమాకు తెలుగు డైలాగ్స్ బాగా రాశారు. ఫిబ్రవరి 21న ఈ చిత్రాన్ని నేను ఫస్ట్ డే ఫస్ట్ షో చూస్తాను. ఈ మూవీని అందరూ సపోర్ట్ చేయండి' అని అన్నారు. చిత్ర దర్శకుడు అశ్వత్ మారిముత్తు మాట్లాడుతూ.. 'తెలుగు ఆడియెన్స్ నిన్ను ఎక్కువగా ప్రేమిస్తారు.. నువ్వు తెలుగులో మాట్లాడేందుకు ప్రయత్నించు అని ప్రదీప్‌కు చెప్పాను. ఆయన ఈవెంట్‌లో అద్భుతంగా మాట్లాడారు. అలాంటి డెడికేషన్ ఉంది కాబట్టే ప్రదీప్ ఈ స్థాయికి వచ్చాడు. ఏజీఎస్ అనేది నాకు హోం బ్యానర్. నెక్ట్స్ చిత్రాన్ని వాళ్ల బ్యానర్‌లోనే చేస్తున్నాను. నాకు వెన్నంటే ఉండి నన్ను నడిపించింది ఏజీఎస్ బ్యానర్. బేబీ ఫస్ట్ హాఫ్ చూసే సాయి రాజష్‌కు ఫోన్ చేశాను. హరీష్ శంకర్ చేసిన సినిమాలన్నీ నాకు ఇష్టం. ఎస్ కే ఎన్ సినిమాల్ని అద్భుతంగా పబ్లిసిటీ చేస్తారు. మైత్రి బ్యానర్లో పని చేయాలని ప్రతీ ఒక్క టెక్నీషియన్ కోరుకుంటారు. కయాదు చక్కగా నటించారు. అనుపమ అద్భుతమైన నటి. ఆమె తమిళ్, తెలుగులో డబ్బింగ్ చెప్పారు.

## గామ అవార్డ్స్ 2025

GAMA (Gulf Academy Movie Awards) అవార్డ్స్ 2025, 5వ ఎడిషన్ గ్రాండ్ రివీల్ ఈవెంట్ అజ్మాన్, దుబాయ్‌లోని మైత్రి ఫార్మ్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ ప్రత్యేకమైన వేడుకకు దుబాయ్‌లోని 500 మందికి పైగా తెలుగువారు హాజరయ్యారు. వీరితో పాటు



తెలుగు కళా, సంగీత ప్రపంచానికి చెందిన పలువురు ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొని, గామ ప్రాముఖ్యతను ఉద్ఘాటించారు. మొట్టమొదటి సరిగా, సరికొత్తగా, వినూత్నంగా ఈ గ్రాండ్ రివీల్ ఈవెంట్ నిర్వహించబడింది. ప్రత్యేక హైలైట్స్... ఈ వేడుకలో GAMA Organizing commitee, ప్రముఖ గాయకుడు శ్రీ రఘు కుంచె సమక్షంలో ఈవెంట్ Date & Venue మరియు జ్యూరీ కమిటీని అధికారికంగా ప్రకటించారు.

## 'మజాకా' రావులమ్మ సాంగ్ షూటింగ్

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్ , సాంగ్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ క్రియేటివ్ ప్రమోషన్స్‌తో ఆడియన్స్‌ని అలరించారు. షూటింగ్ ని లైవ్ ద్వారా ప్రేక్షకులకు చూపించారు. షూటింగ్ ని లైవ్‌లో ఇవ్వడం ఇదే తొలిసారి. లైవ్ షూటింగ్ ద్వారా సినీ ప్రేక్షకులు సరికొత్త అనుభూతిని అందించారు మజాకా మేకర్స్. ఈ సంద ర్భంగా హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఇంతదూరం వచ్చిన మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు. మేము క్రియేటివ్ గా ప్రమోషన్స్ చేయాలని భావించాం. కానీ ఇంత ఎండలో చాలా దూరం ప్రయాణం చేసి ఇక్కడకి వచ్చి మాకు సపోర్ట్ చేసినందుకు చాలా థాంక్ యూ. ఇది ఫస్ట్ ఎవర్ లైవ్ షూట్ ప్రెస్ మీట్ అని చెబుతుంటే నాకు చాలా సర్ ప్రైజ్ గా అనిపించింది. చాలా కొత్త ఎక్స్ పీరియన్స్ ఇది. వన్ మంత్‌గా డే అండ్ నైట్ షూటింగ్ చేస్తున్నాం. ఫెబ్రవరి 26న పెద్ద హిట్ కొడుతున్నామనే నమ్మకం వుంది. మీ అందరి సపోర్ట్ కావాలి'అన్నారు.




సిమ్రాన్

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.